సాక్షి 24|7

తూర్పుగోదావరి

గురువారం 24-8-2017





గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సుప్రీం తీర్పును అమలుచేయాలి

మంత్రి, కమిషనర్లకు అర్చక సమాఖ్య వినతి

రాజమహేంద్రవరం కల్చరల్ :

దేవాదాయ శాఖ నూతన చట్టం 30/87లోని వివిధ అంశాలపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వెంటనే అమలు చేయాలని రాష్ట్ర అర్చక సమాఖ్య కోరింది. దేవాదాయ శాఖ మంత్రి పైడి కొండల మాణిక్యాలరావు, కమిషనర్ అనూరాధలకు బుధవారం రాష్ట్ర అర్చక సమాఖ్య కార్యనిర్వాహక కార్యదర్శి కేవీఎస్ఆర్ఎన్ ఆచార్యులు ఈ మేరకు వినతిపత్రాన్ని సమర్పించారు. రూ.2 లక్షల లోపు వార్షిక ఆదాయం ఉన్న ఆలయాలను అర్చకులకు అప్పగించలేదని, రూ.5 లక్షల పైబడిన ఆదాయం ఉన్న ఆలయాలలో కూడా సవరించిన చట్టం అమలు చేయడం లేదని వివరించారు. బయోమెట్రిక్ విధానం నుంచి అర్చకులను మినహాయించాలని, సెలవులు లేకుండా పనిచేస్తున్న అర్చకులు పర్వదినాలలో రోజుకు 18 గంటలు పని చేయాల్సి వస్తుందని వినతిపత్రంలో పేర్కొన్నారు. అనారోగ్యం, సూతకం తదితర అడ్డంకులు వచ్చినప్పుడు అర్చకులు మరొకరిని విధుల్లోకి పంపుతున్నట్టు చెప్పారు. వంశపారంపర్య హక్కులకు సంబంధించి జీఓ 26కు ఫైనల్ నోటిఫికేషన్ నేటికీ జారీ చేయలేదన్నారు. ఈ వినతిపత్రంపై రాష్ట్ర సమాఖ్య ఉపాధ్యక్షుడు కళ్ళేపల్లి ఫణికుమార్ తదితరులు సంతకాలు చేశారు.



మంత్రి, కమిషనర్‌కు వినతిపత్రాన్ని సమర్పిస్తున్న ఆచార్యులు

కోర్టు బహిష్కరణను జయప్రదం చేయండి

ముప్పాళ్ల సుబ్బారావు పిలుపు



తాడితోట (రాజమహేంద్రవరం సిటీ) : క్షేత్ర స్థాయి సమస్యలను గుర్తించకుండా సత్వర కేసుల పరిష్కారం పేరుతో దిగువ స్థాయి న్యాయమూర్తులను, న్యాయవాదులను, కక్షిదారులను ఇబ్బందులకు గురి చేసే విధంగా హైకోర్టు విడుదల చేసిన సర్క్యులర్‌ను పునఃపరిశీలించాలని న్యాయవాదుల జాయింట్ యాక్షన్ కమిటీ నేత, రాజమహేంద్రవరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు ముప్పాళ్ల సుబ్బారావు కోరారు. ఈమేరకు గురువారం రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు తలపెట్టిన కోర్టు విధుల బహిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బుధవారం ఒక ప్రకటనలో కోరారు. లా కమిషన్, పార్లమెంట్ కమిటీల నివేదికల ప్రకారం ఏటా 10 లక్షల మంది వివాదాల పరిష్కారానికి 50 మంది న్యాయమూర్తులు ఉండాలని పేర్కొందని, ఈ నిష్పత్తిలో ప్రస్తుతం దేశంలో 17 మంది న్యాయమూర్తులే ఉన్నారని తెలిపారు. దిగువ స్థాయి న్యాయస్థానాలలో సుమారు ఐదు వేల న్యాయమూర్తుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, మొత్తం న్యాయమూర్తుల పోస్టులలో 23 శాతం ఖాళీగా ఉన్నాయని చెప్పారు. దేశంలోని అన్ని హైకోర్టులలో సుమారు 470 న్యాయమూర్తుల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. సుప్రీంకోర్టులో కూడా సుమారు 19 శాతం న్యాయమూర్తుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని వివరించారు. దేశ వ్యాప్తంగా దిగువ స్థాయి న్యాయస్థానాలలో 2,53,54,325 కేసులు పెండింగ్‌లో ఉన్నట్టు తెలిపారు. హైకోర్టులలో 40,54,000 కేసులు, సుప్రీంకోర్టులో సుమారు 60 వేల కేసులు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. ఈ పోస్టులను భర్తీ చేయకుండా సత్వర న్యాయం పేరుతో ఏమి చేసినా నిరుపయోగమేనని స్పష్టం చేశారు.

ఫాస్ట్ ట్రాక్ కోర్టులలో..

సత్వర పరిష్కారం కోసం ప్రవేశపెట్టిన ఫాస్ట్ ట్రాక్ కోర్టులలో, జిల్లా కోర్టు ఫాస్ట్ ట్రాక్ సబ్ కోర్టులు కలిపి మొత్తం 72 పోస్టులు ఐదేళ్ల నుంచి ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో భర్తీ చేయడం లేదని ఆయన తెలిపారు. న్యాయమూర్తులు, న్యాయవాదుల మీద తీవ్ర మానసిక వత్తిడికి గురి చేసే ఈ అశాస్త్రీయ సర్క్యులర్‌ను పరిశీలించాలని కోరారు.

బ్రాహ్మణ కార్పొరేషన్ పథకాలు సద్వినియోగం

చైర్మన్ ఆనంద సూర్యశర్మ

కరప (కాకినాడ రూరల్) : బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొషన్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆ కార్పొరేషన్ చైర్మన్ వేమూరి ఆనందసూర్య శర్మ కోరారు. కరపలో బుధవారం బ్రాహ్మణ భనన నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీ విద్యా పథకం ద్వారా ఒకటి నుంచి ఉన్నత విద్య చదివే వారికి స్కాలర్‌షిప్‌లు, కాశ్యప పథకంలో 60 ఏళ్లు నిండిన వృద్ధ బ్రాహ్మణులకు పింఛన్లు ఇస్తున్నామన్నారు. యువతకు ఉపాధి కల్పించేందుకు చాణక్య పథకం అమలు చేస్తున్నామన్నారు. కార్పొరేషన్‌కు నిధులు లేవని కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారని, ఇప్పటి వరకు ఇచ్చిన నిధులే కాకుండా మరో రూ.150 కోట్లు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కార్పొరేషన్ గురించి చెడుగా మాట్లాడం మాజీ చైర్మన్ ఐవైఆర్ కృష్ణారావుకు సరికాదని, రెండున్నర ఏళ్లల్లో ఆయన పనితీరుపై పూర్తి స్థాయి విచారణ చేస్తే, ఆయన నిర్వాకం బయటపడుతుందన్నారు. కరపలో బ్రాహ్మణ భవనం నిర్మాణానికి తన వంతు సహకరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. కార్పొరేషన్ కాకినాడ రూరల్ కో-ఆర్డినేటర్ డీహెచ్‌వీ సాంబశివరావు, డైరెక్టర్ దువ్వూరి సురేష్‌శర్మ, జిల్లా కో-ఆర్డినేటర్ రాణి శ్రీనివాసశర్మ, ఎంపీపీ గుల్లిపల్లి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యుడు బుంగా సింహాద్రి, సర్పంచి పోలిశెట్టి తాతీలు, వైఎస్సార్ సీపీ ఎంపీటీసీ సభ్యుడు పెంకే సత్తిబాబు, ఇన్‌ఛార్జి ఎంపీడీఓ గుత్తుల భీమశంకరరావు, బ్రాహ్మణ సంఘ నాయకులు పాల్గొన్నారు.



బ్రాహ్మణ భవనానికి భూమిపూజ చేస్తున్న చైర్మన్ ఆనంద సూర్యశర్మ

సాక్షి 24|7
తూర్పుగోదావరి
గురువారం
24-8-2017


కాకినాడ పోర్ట్ వైపు వెళ్లే రోడ్లలో ఎటు వెళ్లినా ఇలా గుంటలు, గొయ్యిలు దర్శనం ఇస్తాయి

ఎంపిక చేసిన నగరాలను సుందరంగా తీర్చిదిద్దడానికి ప్రవేశపెట్టిన స్మార్ట్‌సిటీ పథకాన్ని మిగిలిన కార్పొరేషన్లు సద్వినియోగం చేసుకుంటుంటే, కాకినాడకు మాత్రం రాజకీయ గ్రహణం పట్టింది. 'మన నగరం చక్కదనానికి చిరునామా కావడం కాదు ముఖ్యం.. ఇందులో మనకు చేతికి దక్కేదెంత అన్నదే అసలు లెక్క' అనుకుంటున్న అధికార పార్టీ వారి స్వార్థం పనులకు అవరోధంగా మారింది. రాష్ట్రంలో తిరుపతి, విశాఖపట్నంలతో పాటు స్మార్ట్‌సిటీ జాబితాకెక్కాక కాకినాడలో ఏడాదిన్నరలో జరిగిన అభివృద్ధి అంతంత మాత్రమే.

- 'పచ్చ'నేతల స్వార్థం కాకినాడకు శాపం
- స్మార్ట్‌సిటీ ప్రాజెక్టు వ్యయం రూ.1,993 కోట్లు
- తొలివిడత విడుదల రూ.393 కోట్లు
- ఏడాదిన్నరలో వ్యయం చేసింది కేవలం రూ.5.23 కోట్లే
- అస్మదీయ సంస్థకే పనులివ్వాలని అధికార పార్టీ నేతల ఒత్తిడి
- కోర్టు వివాదంతో పనులకు అవరోధం

చక్కదనం కాదు.. సొంత లెక్కే ముఖ్యం..

స్మార్ట్‌సిటీలో చేపట్టే పనుల్లో ముఖ్యమైనవి

పనుల వివరాలు		అంచనా వ్యయం రూ.కోట్లలో
డ్రైనేజీ వ్యవస్థ	-	307 కోట్లు
సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్	-	264 కోట్లు
స్మార్ట్ రహదారులు	-	90 కోట్లు
స్మార్ట్ వాటర్ సరఫరా	-	90 కోట్లు
స్మార్ట్ బస్ టెర్మినల్స్	-	50 కోట్లు
మాల్స్, మల్టీప్లెక్స్	-	40 కోట్లు
భవనాలపై సోలార్ వ్యవస్థ	-	40 కోట్లు
బోట్ బిల్డింగ్	-	34 కోట్లు
గోదావరి కళాక్షేత్రం	-	30.46 కోట్లు
పాఠశాలల్లో మౌలిక వసతులు	-	10 కోట్లు
ఇతర పనులు	-	35 కోట్లు

కాకినాడ :

కాకినాడను 2016 జనవరిలో స్మార్ట్‌సిటీగా కేంద్రం ఎంపిక చేసింది. 2020 నాటికి పనులను పూర్తి చేయాలన్నది లక్ష్యం. కాకినాడ కార్పొరేషన్‌కు రూ.1,993 కోట్లు మంజూరు చేశారు. ఇందులో 50 శాతం కేంద్రం, 50 శాతం రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చుతున్నాయి. 2016కు సంబంధించి రూ.393 కోట్లు విడుదల చేశారు. ఇందులో కేవలం రూ.5.23 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. పనుల నిర్వహణ, బిల్లుల చెల్లింపులు, నాణ్యత పరిశీలనకు ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ కన్సల్‌టెన్సీ(పీఎంసీ)ని ఏర్పాటు చేశారు. ఒకేసారి రూ.కోట్లలో వచ్చిన నిధులపై అధికార పార్టీకి చెందిన నేతల చూపు పడింది. తాము సూచించిన - మిగతా 10లో▸



- వైఎస్సార్‌సీపీలో పని చేస్తున్న యువకులపై అక్రమ కేసు
- క్రికెట్ బెట్టింగ్ ఆరోపణతో అదుపులోకి తీసుకున్న పోలీసులు
- కాకినాడలో నాలుగోసారి శృంగభంగం తప్పదనే అడ్డదారులు

ఓటమి భీతితో కుట్రలబాట


సాక్షి ప్రతినిధి, కాకినాడ : ఎన్నికల వేళ అధికార పార్టీ కుట్రకు శ్రీకారం చుట్టింది. వెన్నుపోటు రాజకీయాలకు మారుపేరైన టీడీపీ.. కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా అదే బాటలో పయనిస్తోంది. ఆ విద్యలో ఆరితేరిన తమ అధినేత చంద్రబాబు అడుగుజాడల్లోనే ఇక్కడి టీడీపీ నేతలు కూడా ముందుకు వెళ్తున్నారు. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో ఓటమి తప్పదన్న భయంతో వైఎస్సార్‌సీపీ నేతలపై ఏదో ఒక కేసు పెట్టించి ప్రజలను ఏమార్చే కుటిలయత్నాలకు - మిగతా 10లో▸

26న జగన్ రోడ్ షో

కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ నెల 26వ తేదీన కాకినాడలో రోడ్ షో నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు నగరంలోని పలు డివిజన్లలో ఏర్పాటు చేసిన రోడ్ షోలో పర్యటిస్తూ కొన్ని ప్రాంతాల్లో ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. ఈ మేరకు పార్టీ అధ్యక్షుడు జగన్ పర్యటన ఖరారైందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు చెప్పారు. రోడ్‌షోకు సంబంధించిన పూర్తి వివరాలు గురువారం ప్రకటిస్తామన్నారు. ఎన్నికల సందర్భంగా కనీసం రెండు, మూడు రోజులపాటు పార్టీ అధ్యక్షుడు పర్యటించేలా ఏర్పాట్లు చేసుకున్నప్పటికీ వినాయక చవితి పండుగ కారణంగా ప్రజలకు ఇబ్బంది కలగరాదన్న ఉద్దేశంతో ఒక్క రోజుకే పరిమితం చేశామని చెప్పారు.

- కాకినాడ





'పచ్చ'నేతల కక్ష రాజకీయం



- ఓటేయరనుకున్న వారిపై అధికారుల ద్వారా జులుం
- నాగరాజుపేటలో పశువుల పాకలు తొలగించే యత్నం

9లో

రామాయణం మనందరి కథే



- భాగవత విరించి డాక్టర్ టి.వి. నారాయణరావు
- ఘనంగా సుందరకాండ గ్రంథావిష్కరణ

16లో

భవిష్యం

మేషం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. సన్నిహితుల నుంచి సహాయం. వాహనయోగం. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.

వృషభం: రుణయత్నాలు. ఆకస్మిక ప్రయాణాలు. బంధువులతో స్వల్ప వివాదాలు. వ్యాపార, ఉద్యోగాలలో చికాకులు. ఆరోగ్యభంగం.



మిథునం: దూర ప్రయాణాలు. ఆర్థిక పరిస్థితి మందగిస్తుంది. వ్యాపారాలు నిదానంగా సాగుతాయి. ఉద్యోగులకు గందరగోళం. దైవదర్శనాలు

కర్కాటకం: పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు. ఆర్థిక ప్రగతి. చేపట్టిన కార్యక్రమాలు సాఫీగా పూర్తి. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు పదోన్నతులు.

సింహం: ప్రయాణాలు. రుణయత్నాలు. పనులలో జాప్యం. బంధువులు, మిత్రులతో స్వల్ప వివాదాలు. ఆరోగ్యభంగం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

కన్య: పనులు సకాలంలో పూర్తి. సంఘంలో గౌరవం. ఇంటర్వ్యూలు అందుతాయి. ఉద్యోగులకు పదోన్నతులు. వ్యాపారాలు లాభిస్తాయి.

తుల: ప్రయాణాలు వాయిదా. శ్రమాధిక్యం. పనులు మందగిస్తాయి. బంధువుల నుంచి ఒత్తిడులు. వ్యాపారాలు సామాన్యమే. ఉద్యోగులకు ఆకస్మిక మార్పులు.

వృశ్చికం: ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు. వ్యాపారాలు పుంజుకుంటాయి. బంధువుల కలయిక. విందు వినోదాలు. ఆకస్మిక ధన, వస్తులాభాలు.

ధనుస్సు: పాతమిత్రుల కలయిక. ఇంటర్వ్యూలు అందుతాయి. ఆసక్తికరమైన సమాచారం. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహంగా సాగుతాయి.

మకరం: కుటుంబంలో చికాకులు. బంధువుల నుంచి ఒత్తిడులు. అనుకోని ప్రయాణాలు. ఖర్చులు. ఉద్యోగ, వ్యాపారాలలో మార్పులు ఉండవచ్చు.

కుంభం: వ్యవహారాలు నిరాశ కలిగిస్తాయి. దూరప్రయాణాలు. అనుకోని ధనవ్యయం. ఉద్యోగులకు పనిభారం. వ్యాపారాలు మందగిస్తాయి. సోదరుల కలయిక.

మీనం: పనులలో విజయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. ఒక సమాచారం సంతోషం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాలు మరింత ఉత్సాహంగా సాగుతాయి.

– సింహంభట్ల సుబ్బారావు

రైతు రథం... ప్రగతి పథం

బిక్కవోలు (అనపర్తి) : మారుతున్న కాలం నేపథ్యంలో వ్యవసాయంలో కొత్త కొత్త పరికరాలు వస్తున్నాయి. సులభంగా పని చేసుకునే విధంగా అవి ఉపయోగపడుతున్నాయి. రైతులు యాంత్రీకరణ పనిముట్లు ఉపయోగించి తక్కువ వ్యయంతో లాభసాటి సేద్యం చేయాలని అధికార యంత్రాంగం ప్రచారం చేస్తోంది. భూసార పరీక్షలు, నాణ్యమైన విత్తనాలు అవసరమైన ఎరువుల పంపిణీతో పాటు వివిధ పథకాల అమలుకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా సూక్ష్మ పోషకాలపై అవగాహన కల్పించి, పెట్టుబడిని తగ్గించి దిగుబడిని పెంచేందుకు చర్యలు తీసుకుంటోంది. వ్యవసాయ యాంత్రీకరణ సంకల్పంతో రైతులకు ట్రాక్టర్లు, ఇతర పరికరాలు అందించేందుకు ప్రభుత్వం నూతనంగా రైతు రథం పథకం ప్రవేశపెట్టింది. రెండెకరాల పొలం ఉన్న, చిన్నకారు రైతుల కోసం నాలుగు చక్రాల ట్రాక్టర్‌ను రూ.2.5లక్షల రాయితీ పై అందించనున్నారు. ఇదే పథకం కింద రోటోవేటరు, రటోప్లడ్డర్లు, రివర్స్ బుల్ హైడ్రాలిక్ ప్లౌ వంటి యాంత్రీకరణ పనిముట్లు మంజూరు చేయనున్నారు. ఇందులో రోటోవేటరు తీసుకుంటే రూ.2.5లక్షల రాయితీ వర్తిస్తుంది. రోటోవేటరు తీసుకోని రైతులకు రూ.1.50లక్షలు మాత్రమే రాయితీ అందిస్తారు. అనపర్తి నియోజకవర్గంలో అనపర్తి, బిక్కవోలు, పెదపూడి, రంగంపేట మండలాల్లో 5 0వేలకు పైగా ఎకారాలలో వరి సాగు జరుగుతోంది. వ్యవసాయానికి ముఖ్యంగా దమ్ము దగ్గర నుంచి ట్రాక్టర్ ఎంతో అవసరం.

పొందాలంటే...

కనీసం రెండు ఎకరాల పొలం ఉండి.. గతంలో ఎన్నడూ ట్రాక్టర్ తీసుకోని వారు ఈ పథకానికి అర్హులు. పాస్ పుస్తకం కలిగి ఉండి పొలం వివరాలు నెట్‌లో నమోదై ఉండాలి. రైతులు మీ సేవ కేంద్రంలో పూర్తి వివరాలతో దరఖాస్తు చేసుకుంటే ఆ మండల వ్యవసాయ అధికారి ప్రాథమికంగా పరిశీలిస్తారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆమోదంతో రాయితీ సొమ్ము మినహా మిగిలిన సొమ్ము రైతు చెల్లించాలి.

రైతు రథానికి దరఖాస్తుల ఆహ్వానం

- గ్రామీణ ప్రాంతానికి చెందిన రైతుల దరఖాస్తులకు అధిక ప్రాధాన్యం ఇస్తారు. రైతులకు నేరుగా మీ సేవా కేంద్రాల్లో అన్ని వివరాలతో దరఖాస్తు చేసుకోవాలి.

అర్హులను ఎంపిక చేస్తాం



రైతు రథం పథకం ద్వారా లబ్ధి పొందాలనుకునే రైతులు మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తుతో పాటుగా ఆ రైతులు రూ.1000లు డీడీ తీయాలి. పారదర్శకంగా దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి ట్రాక్టర్లు అందించేలా చర్యలు తీసుకుంటాం. ఇది మొదటి దశ మాత్రమే. ఈ విధంగా రెండు, మూడు దశలలో కూడా రైతులకు రాయితీ పై ట్రాక్టర్లు ఇస్తారు.

– శివశ్రీనివాస్, వ్యవసాయశాఖఏవో, బిక్కవోలు,



టాక్టర్

- ప్రతి దరఖాస్తుతో పాటు రూ.1000 డీడీ తీయాల్సి ఉంటుంది. మీ సేవా కేంద్రం నుంచి వచ్చిన దరఖాస్తు పత్రాలను వ్యవసాయ అధికారులకు ఇవ్వాలి.
- ఒక వేళ దరఖాస్తు తిరస్కరణకు గురైతే రైతు కట్టిన సొమ్ము తిరిగి రైతు కాతాకు జమ చేస్తారు.

నియోజకవర్గానికి రైతు రథం పథకం కింత 40 ట్రాక్టర్లు మంజూరైనట్లు అధికారులు తెలిపారు. ఈ పథకం లబ్ధి పొందాలంటే అధికారులు అనుమతితో పాటు రాజకీయ పలుకుబడి అవసరమయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. కారణం ప్రభుత్వం నుంచి ప్రొఫార్మా విడుదలైంది. దీనిపై అధికారులతో పాటు స్థానిక ఎమ్మెల్యే, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సంతకం పెట్టాల్సిన అవసరం ఉంది. కేవలం నియోజకవర్గానికి ట్రాక్టర్లు మంజూరు కావడం, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి అధికార పార్టీకే చెందినవారు ఉంటారో వారికే చెందిన వారు ఉంటారోవారికే లబ్ధిచేకూరుతుంది. దీంతో రైతుల మధ్య పోటీ తప్పనిసరి పరిస్థితి కనిపిస్తోంది.

అంబాజీపేట కొబ్బరి మార్కెట్



కొబ్బరి రకం	ధర (రూ.లలో)
కొత్త కొబ్బరి (క్వింటాల్)	9,000 – 9,400
కొత్త కొబ్బరి (రెండో రకం)	8,000
కురిడీ కొబ్బరి (పాతవి)	
గండేరా (వెయ్యి)	10,000
గటగట (వెయ్యి)	6,000
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	9,000
గటగట (వెయ్యి)	5,500
నీటికాయ	
పాత (ముక్కుడు) కాయ (వెయ్యి)	7,800 – 8,000
కొత్త (పచ్చి) కాయ (వెయ్యి)	8,000 – 8,300
కొబ్బరి నూనె (15 కిలోలు)	2,180
ఒక కిలో	160

తిరుమల సమాచారం



తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 12 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం

గదుల వివరాలు: ఉచిత గదులు 3, రూ.50 గదులు 7, రూ.100 గదులు 15, రూ.500 గదులు 5 ఖాళీ ఉన్నాయి.

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ 250 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం 150 ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం 200 ఖాళీ ఉన్నాయి

గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ

ఓం నమో వేంకటేశాయ

ఆక్వా మార్కెట్


వెనామీ ప్రాన్ (కిలో ఒక్కింటికి రూ.ల్లో)

20	కౌంట్	620	46–47 ”	370
25	”	520	50 ”	360
30	”	450	51–60 ”	330
32	”	430	63–70 ”	310
40	”	410	73–80 ”	290
42	”	390	83–90 ”	270
43–45	”	380	93–100 ”	250

రావులపాలెం అరటి మార్కెట్

రకం (గెల రూ.ల్లో)	కనిష్ట	గరిష్ట
కర్పూర	150	450
చక్కెరకేళీ (తెలుపు)	150	400
బుషావళి	100	300
బొంత (కూర అరటి)	200	300
అమృతపాణి	200	430
చక్కెరకేళీ (ఎరుపు)	300	600

అన్నవరం సమాచారం



సత్యదేవుని ఆలయానికి గురువారం విచ్చేసే భక్తులకు స్వామివారి దర్శనానికి గంట, ప్రత్యేక దర్శనానికి అరగంట సమయం పడుతుంది. ప్రకాష్‌సదన్ సత్రంలో 50, ఇతర సత్రాలలో 100 గదులు ఖాళీగా ఉన్నాయి. స్వామివారిని బుధవారం ఎనిమిది వేల మంది భక్తులు దర్శించుకున్నారు. స్వామివారి వ్రతాలు 875 జరిగాయి. తొమ్మిది మంది భక్తులు స్వామి వారి నిత్య కల్యాణంలో పాల్గొన్నారు. సత్యదేవుని నిత్యాన్నదాన పథకానికి రూ.1,33,000 విరాళాలు వచ్చాయి. అన్ని విభాగాల ద్వారా దేవస్థానానికి రూ.పది లక్షలు ఆదాయం సమకూరింది.

మే హెల్ప్‌యూ ఫోన్ నెంబర్: 08868–239999
రిసప్షన్ ఫోన్ నెంబర్: 08868–238163

బుల్లితెర

www.sakshi.com

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 మనసులో మాట
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 బొమ్మ బాట బంగారు బాట
ఉ.09.30 మౌనరాగం
మ.12.00 పెళ్ళాంతో పనేంటి
మ.03.00 మా అన్నయ్య బంగారం
రా.09.00 నిన్నే ప్రేమిస్తా




మూవీస్ నౌ
ఉ.07.15 ఇమ్మోర్టల్స్
ఉ.08.55 స్పిసిస్
ఉ.10.45 చైల్డ్స్ ప్లే 2
మ.02.30 టుమారో నెవర్ డైస్
రా.10.50 సూపర్‌మ్యాన్ 3




హెచ్‌బీవో
ఉ.10.49 ఎక్స్‌ఎక్స్‌ఎక్స్
మ.12.55 ద డార్క్ నైట్
మ.03.26 ఘోస్ట్ షిప్
సా.04.56 ద హ్యాంగోవర్-2
రా.11.26 ద రింగ్



స్టార్ గోల్డ్
ఉ.07.05 ఇన్‌సైడియస్
మ.12.45 గోల్‌మాల్ 3
మ.03.50 తక్దీర్‌వాలా
సా.06.55 జాలీ ఎల్.ఎల్.బి.2
రా.10.00 దబాంగ్ 2



మా మూవీస్
ఉ.07.00 హ్యాపీ హ్యాపీగా
ఉ.09.00 రామదండు
మ.12.00 కరెంట్
మ.03.00 చారులత
సా.05.00 దేశముదురు



జీ సినిమా
ఉ.08.24 మాణిక్య
ఉ.11.27 మర్ద్
మ.02.57 అపరిచిత్: ద స్ట్రేంజర్
రా.09.00 రివాల్వర్ రాజా
రా.11.55 క్షత్రియ ద ఫైటర్

తూర్పుగోదావరి వాతావరణం

గరిష్టం : 34.8° / కనిష్టం : 26.3°

నేడు : తేలికపాటి గాలులతో ఓ మోస్తరు వాన కురవొచ్చు. ఉదయం వేడిగా ఉంటుంది. ఆకాశం మేఘావృతమౌతుంది. గరిష్టం : 32డి. కనిష్టం:26 డి.

రేపు : తేలికపాటి గాలులతో ఓ మోస్తరు వాన కురవొచ్చు. ఆకాశం మేఘావృత మౌతుంది. వాతావరణం సౌకర్యంగా ఉంటుంది. గరిష్టం : 31 డి. కనిష్టం : 25 డి.

శనివారం : పలుమార్లు వాన పడొచ్చు. ఆకాశం మేఘావృమౌతుంది. తేలికపాటి గాలులు వీస్తాయి. గరిష్టం : 31 డి. కనిష్టం : 25 డి.

మధురపూడి విమానాశ్రయ సమాచారం



జెట్ ఎయిర్‌వేస్ మొదటి సర్వీసు : హైదరాబాద్ నుంచి ఉదయం 9-20 గంటలకు బయలుదేరి, 10-55కు మధురపూడి వస్తుంది. తిరిగి 11-20 గంటలకు హైదరాబాద్‌కు బయులుదేరుతుంది.

2వ సర్వీసు : హైదరాబాద్ నుంచి మధ్యాహ్నం 1-10 గంటలకు బయలు దేరి, 2-20 గంటలకు మధురపూడి చేరుతుంది. తిరిగి హైదరాబాద్‌కు 2-40గంటలకు బయలుదేరుతుంది.

విచారణ కౌంటర్ 0883, 2487009

స్పైస్ జెట్ : మొదటిసర్వీసు హైదరాబాద్ నుంచి 10-10 గంటలకు బయలుదేరి, 11-05 గంటలకు మధురపూడి వస్తుంది. తిరిగి హైదరాబాద్‌కు 11-35 గంటలకు పయనమవుతోంది.

2వ సర్వీసు : చెన్నై నుంచి మధ్యాహ్నం 1-10 గంటలకు బయలుదేరి, 2-30 గంటలకు మధురపూడి చేరుతుంది. ఇక్కడి నుంచి 3 గంటలకు బయలుదేరి, 4-15 గంటలకు చెన్నై చేరుతుంది.

విచారణ కౌంటర్ : 0883-2004002



రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : సాక్షి రాజమహేంద్రవరం - కోటి రెడ్డి : 9010840011, రాజమహేంద్రవరం సిటీ - శేఖర్ రెడ్డి : 94915 17813, కంబాలచెరువు - గంగాధర్ : 80999 95559, దేవీచౌక్/కల్చరల్ - సుబ్రహ్మణ్యం : 95055 04768, తాడితోట/క్రైం - సోమరాజు : 92908 70253, ఆల్కాట్‌తోట - విశ్వనాథం : 90107 46673, కోటగుమ్మం - వెంకటరావు : 99890 32426, దానవాయిపేట - దానవాయిబాబు : 93912 05745

టంగుటూరి పోరాటం స్ఫూర్తిదాయకం



కోటగుమ్మం సెంటర్‌లో మాట్లాడుతున్న మేయర్ రజనీ శేషసాయి

- ఘనంగా జయంత్యుత్సవం
- ప్రముఖుల నివాళి

రాజమహేంద్రవరం కల్చరల్ :

ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం దేశభక్తి, పోరాట పటిమ నేటి తరానికి స్ఫూర్తిదాయకమని మేయర్ పంతం రజనీశేషసాయి అన్నారు. నగర పాలకసంస్థ ఆధ్వర్యంలో కోటగుమ్మం సెంటర్‌లో బుధవారం జరిగిన టంగుటూరి 146వ జయంత్యుత్సవంలో ఆమె పాల్గొన్నారు. టంగుటూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిటీ ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి, అర్బన్ రేంజ్ డీఐ దిలీప్‌కుమార్, కమిషనర్ విజయరామ రాజు మాట్లాడారు. పాఠశాలల సూపర్‌వైజర్ దుర్గాప్రసాద్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. అలాగే సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన టంగుటూరి జయంత్యుత్సవంలో సబ్ కలెక్టర్ విజయరామ రాజు.. టంగుటూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

మార్కెట్ కమిటీ కార్యాలయంలో..

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం సిటీ) : రాజమహేంద్రవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి నిర్వహించారు. రాష్ట్ర వ్యవసాయమార్కెటింగ్‌శాఖ డైరెక్టర్ ఇస్రార్ అహ్మద్.. టంగుటూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ జాయింట్ డైరెక్టర్లు రాజశేఖర్, రామాంజనేయులు, శ్రీనివాసరావు, డిప్యూటీ డైరెక్టర్లు దాస్, సుధాకర్, అసిస్టెంట్ డైరెక్టర్ కిషోర్‌కుమార్, మార్కెట్ కమిటీ కార్యదర్శి ఎన్ఆర్‌జీ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రకేసరి కళాశాలలో..

రాజమహేంద్రవరం కల్చరల్ : ఆంధ్రకేసరి డిగ్రీ కళాశాలలోని టంగుటూరి విగ్రహానికి ప్రిన్సిపాల్ చింతా జోగినాయుడు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రకాశం నగర్ రౌండు పార్కులోని టంగుటూరి విగ్రహానికి పూలమాలలు వేశారు. కళాశాల కరస్పాండెంట్ అసదుల్లా అహమ్మద్, ఆంధ్రకేసరి యువజన సమితి అధ్యక్షురాలు కోసూరి చండీప్రియ, ఫణి నాగేశ్వరరావు తదితరులు కోటగుమ్మం సెంటర్ వద్దగల టంగుటూరి ప్రకాశం విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు.

త్యాగశీలి టంగుటూరి

అసమాన త్యాగశీలి టంగుటూరి ప్రకాశమని విశ్రాంత పేపర్ మిల్లు అధికారి ఎస్‌బీ చౌదరి అన్నారు. లోక్‌సత్తా ఆధ్వర్యంలో బుధవారం ప్రకాశం నగర్ రౌండు పార్కులోని టంగుటూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. లోక్‌సత్తా కన్వీనర్ ఎంవీ రాజగోపాల్, విశ్రాంత ప్రిన్సిపాల్ పసల భీమన్న, విశ్రాంత వాణిజ్యపన్నుల అధికారి కె.ద్వారకా సింగ్ తదితరులు పాల్గొన్నారు.

నిస్వార్థ ప్రజాసేవకుడు

నిస్వార్థ ప్రజాసేవకుడు టంగుటూరి ప్రకాశమని ఆదిత్య డిగ్రీ కళాశాల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి అన్నారు. ఆదిత్య ఎన్ఎస్ఎస్ వలంటీర్ల ఆధ్వర్యంలో ప్రకాశం నగర్ రౌండు పార్కులోని టంగుటూరి విగ్రహానికి పూలమాలలు వేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వీఎస్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాలలో

కంబాలచెరువు : ఆర్ట్స్ కళాశాలలోని టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహానికి ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.డేవిడ్ కుమార్‌స్వామి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రిగా పనిచేసిన టంగుటూరి ప్రకాశం పంతులు.. ఆర్ట్స్ కళాశాల విద్యార్థి కావడం గర్వకారణమన్నారు. ఎస్‌కేవీటీ కళాశాల చరిత్ర అధ్యాపకులు డాక్టర్ పీఏ.రాజబాబు, ఎం.పుష్పాంజలి, కె.హరిశ్చంద్రప్రసాద్, ఆర్‌వీకే.శర్మ, కె.రత్నమాణిక్యం, బి.గీతాదేవి, శ్రీవల్లి, ఆర్.రమేష్‌కుమార్ పాల్గొన్నారు.

చున్నీలాల్‌జాజులో..

చున్నీలాల్‌జాజు మున్సిపల్ హైస్కూలులో టంగుటూరి జయంతి నిర్వహించారు. విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. హెచ్ఎం ఆర్ఎస్ఎస్.మహాలక్ష్మి, పి.బుచ్చిబాబు, వంగల శేఖర్, అప్పయ్యశాస్త్రి పాల్గొన్నారు.



ఆంధ్రకేసరి డిగ్రీ కళాశాలలో..



ఆర్ట్స్ కళాశాలలో టంగుటూరికి నివాళి



వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో..



కాపు ఉద్యమనేత ముద్రగడకు పద్మనాభానికి మద్దతుగా జక్కంపూడి గణేష్ తదితరులు బుధవారం కిర్లంపూడి వెళ్లారు. ముద్రగడను నిర్బంధించడాన్ని నిరసిస్తూ ఆందోళన చేశారు. – రాజమహేంద్రవరం సిటీ

అండమాన్‌లో అల్లూరి విగ్రహం ఏర్పాటుకు కృషి



హేమసుందరరావుకు జ్ఞాపికను బహూకరిస్తున్న పడాల వీరభద్రరావు

రాజమహేంద్రవరం కల్చరల్ : అండమాన్‌లోని పోర్ట్‌బ్లెయిర్ వద్ద అల్లూరి విగ్రహం ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని అండమాన్ ఆంధ్ర అసోసియేషన్ సహకార్యదర్శి వి.హేమసుందరరావు, రాష్ట్ర అల్లూరి సీతారామరాజు యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పడాల వీరభద్రరావు నిర్ణయించారు. బుధవారం అండమాన్ ఆంధ్ర అసోసియేషన్ బృందం హేమసుందరరావు ఆధ్వర్యంలో గోరక్షణపేటలోని పడాల కార్యాలయంలో సమావేశమయ్యారు. గోదావరి గట్టున అల్లూరి విగ్రహం ఏర్పాటుకు పడాల కృషిని హేమసుందరరావు అభినందించారు. పడాల అల్లూరి చిత్రపటాన్ని, జ్ఞాపికను బృందానికి బహూకరించారు. కార్యక్రమంలో రాష్ట్ర అల్లూరి యువజన సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు పి.సుబ్రహ్మణ్యం, కార్యదర్శి మాదేటి రవిప్రకాష్, కోశాధికారి బళ్లా శ్రీనివాస్ పాల్గొన్నారు.

30న రాజమహేంద్రవరంలో పెన్షనర్ల ధర్నా

కంబాలచెరువు : రాజమహేంద్రవరంలో ఈ నెల 30వ తేదీన జరిగే పెన్షనర్ల ధర్నాను విజయవంతం చేయాలని యూటీఎఫ్ డివిజన్ అధ్యక్షుడు సీహెచ్ మోహనరావు బుధవారం తెలిపారు. ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ అసోసియేషన్ పిలుపు మేరకు దానవాయిపేటలోని ఈపీఎఫ్ కార్యాలయం వద్ద ధర్నా జరుగుతుందన్నారు. కనీస పింఛన్ రూ.6500 ఇవ్వాలని, కరువుభత్యం ఆరు నెలలకొకసారి పెంచాలన్నారు. 1995 నాటి చట్టాన్ని రివైజ్ చేయాలని, 2008లో ఉపసంహరించిన సౌకర్యాలను తిరిగి కల్పించాలన్నారు. కార్యక్రమంలో జేవీవీ రావు, ఎస్ఎస్ మూర్తి, పి.పుల్లయ్య, పి.వెంకటేశ్వరరావు, సోమేశ్వరరావు, ఎం.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

చవితి పందిళ్లకు అనుమతి తప్పనిసరి

కంబాలచెరువు : వినాయక చవితి పందిళ్ల ఏర్పాటుకు నగరపాలకసంస్థ నుంచి అనుమతి పొందాలని కమిషనర్ విజయరామరాజు బుధవారం తెలిపారు. ఉత్సవాలు నిర్వహించుకునే వారు పట్టణ ప్రణాళిక విభాగం నుంచి అనుమతి పత్రాలను తప్పనిసరిగా పొందాలన్నారు. ఇప్పటికే ఆ విభాగం సిబ్బంది తనిఖీలు నిర్వహిస్తున్నారని, అనుమతి లేని పందిళ్ల నిర్వాహకులపై చర్యలు తప్పవన్నారు. రహదారులు పాడుచేసి వేస్తున్న పందిళ్లపై నిఘా ఉంటుందని, ఇప్పటివరకు 150 పైగా అనుమతి పత్రాలను ఇచ్చామన్నారు.

కాకినాడలో వైఎస్సార్ సీపీ నగర నాయకుల ప్రచారం

తాడితోట : కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజమహేంద్రవరం నాయకులు విస్తృత ప్రచారం చేస్తున్నారు. 23వ డివిజన్ అభ్యర్థి మీసాల శ్రీదేవిని బలపరచాలని దివంగత చమకూరి ఆదినారాయణ కుమారుడు సురేష్‌కు మద్దతుగా ప్రచారం చేశారు. మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ సిటీ కోఆర్డినేటర్ రౌతు సూర్య ప్రకాశరావు, మాజీ ఎమ్మెల్సీ, పార్టీ గ్రేటర్ రాజమహేంద్రవరం అధ్యక్షులు కందుల దుర్గేష్, మాజీ ఫ్లోర్ లీడర్ పోలు విజయలక్ష్మి తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

అక్షరశ్రీలో 'ఎకో ఫ్రెండ్లీ గణేష్'

కంబాలచెరువు :

స్థానిక అక్షరశ్రీ స్కూలులో బుధవారం 'ఎకో ఫ్రెండ్లీ గణేష్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మట్టి వినాయక విగ్రహాలను తయారుచేశారు. తామంతా మట్టి ప్రతిమలనే వాడతామని, అందరికీ వాటిపై అవగాహన కల్పిస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. స్కూలు డైరెక్టర్ టి.నాగరత్నం పాల్గొన్నారు.

హోలీఏంజెల్స్ స్కూల్లో..

కంబాలచెరువు వద్దనున్న హోలీఏంజెల్స్ స్కూల్లో వినాయక మట్టి విగ్రహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వీరభద్రపురం, లలితానగర్, సీతంపేట, ఆర్యాపురం, కృష్ణానగర్‌లలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. స్కూలు డైరెక్టర్ సుభాష్, ప్రిన్సిపాల్ పి.మహేశ్‌రెడ్డి, విష్ణుప్రియ పాల్గొన్నారు.



మట్టి విగ్రహాలతో అక్షరశ్రీ విద్యార్థులు

మరిన్ని జోన్ వార్తలు 12లో...

కిర్లంపూడిలో నిరసనల హోరు



కిర్లంపూడిలో నిరసన వ్యక్తం చేస్తున్న ముద్రగడ, ఆయన అనుచరులు



కిర్లంపూడిలో చెప్పలతో లెంపలు వాయించుకుంటూ నిరసన ప్రకటిస్తున్న కాపులు

జగ్గంపేట :

ముద్రగడ ఇంటికి భారీగా తరలివచ్చిన కాపులు

పాదయాత్రకు అనుమతి ఇచ్చేవరకు కిర్లంపూడికి భారీగా కాపులు తరలిరావాలని కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం పిలుపు మేరకు బుధవారం కిర్లంపూడికి కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులస్తులు రాష్ట్రం నలుమూలల నుంచి భారీగా తరలివచ్చారు. తన ఇంటి గేటు వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న ముద్రగడకు వారు సంఘీభావం తెలుపుతూ చంద్రబాబు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రిజర్వేషన్లు కోరుతూ వివిధ రూపాలలో నిరసనలు వ్యక్తం చేశారు. రాజమహేంద్రవరం నుంచి జక్కంపూడి కాపు సేన ఆధ్వర్యంలో ప్లకార్డులతో ర్యాలీగా తరలివచ్చారు. కాపు సంఘ నాయకులు జక్కంపూడి గణేష్, నందెపు శ్రీనివాస్ మాట్లాడుతూ పాదయాత్రను అడ్డుకోవడం దారుణమని, కాపులు సీఎం చంద్రబాబుకు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. యాళ్ల సురేష్, ఇసుకుపల్లి శ్రీనివాస్, కొత్తపేట రాజా, అడపా రాజు, పసుపులేటి చైతన్య పాల్గొన్నారు.

కొత్తపేట నుంచి కాపు జేఏసీ నాయకుడు ఆకుల రామకృష్ణ ఆధ్వర్యంలో కార్లు, లారీలలో భారీగా తరలివచ్చిన కాపులు కిర్లంపూడి మెయిన్‌రోడ్డుపై వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. మహిళలు దవడలపై లెంపలు వేసుకుని, మగవారు చెప్పులతో లెంపలు వాయించుకుంటూ నిరసన వ్యక్తం చేశారు. ప్రత్తిపాడు నియోజకవర్గ పాస్టర్లు ప్రార్థనలు చేశారు. పిఠాపురం, కాకినాడ, పెద్దాపురం, సామర్లకోట తదితర ప్రాంతాల నుంచి భారీగా కాపులు తరలివచ్చారు. చిన్నారులు కోలాటం ఆడుతూ వచ్చి ముద్రగడకు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో కాపు జేఏసీ నాయకులు నల్లా విష్ణు, వాసురెడ్డి ఏసుదాసు, జీవీ రమణ, ఆరేటి ప్రకాష్, తుమ్మలపల్లి రమేష్, కిర్లంపూడి సర్పంచి పెంటకోట నాగబాబు, మూర్తి, రాపేటి పెద్ద, కాళ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పోటీలకు మండపేట విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న విజయభాస్కరరెడ్డి, ఉపాధ్యాయులు

మండపేట: రాష్ట్రస్థాయి సబ్ జూనియర్స్ టెన్నికాయిట్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మండపేటకు చెందిన ఇద్దరు విద్యార్థులు జాతీయస్థాయి క్రీడా పోటీలకు అర్హత సాధించారు. అనంతపురం జిల్లా కదిరిలో ఈ నెల 19 నుంచి 21 వరకు జరిగిన పోటీల్లో స్థానిక ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థులు లేగా త్రిమూర్తులు, రొట్టా రాజులు ప్రతిభ కనబరిచారు. జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు ఎంపికయ్యారని హెచ్‌ఎం పి.షాలెంరాజు, పీడీ ముంగర వెంకటరాజులు తెలిపారు. కేరళలోని తిరువనంతపురంలో సెప్టెంబర్ మొదటి వారంలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారని చెప్పారు. ఈ నెల 26 నుంచి పశ్చిమగోదావరి జిల్లా మార్టేరులో వీరికి శిక్షణ ఇస్తారని వివరించారు. త్రిమూర్తులు, రాజులను మహాత్మా గాంధీ సేవా సమితి వ్యవస్థాపకులు నల్లమిల్లి విజయభాస్కరరెడ్డి అభినందించారు. పోటీల్లో పాల్గొనేందుకు అవసరమైన ఆర్థిక సాయాన్ని వారికి అందజేశారు. ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యేశ్వరరావు, శ్రీనివాసరావు, చిన్నం సత్యనారాయణ, జీపీఎస్ సుబ్బారావు, జి.స్వామి పాల్గొన్నారు.

ఆనందలహరి మాస్టర్ కోచ్‌గా గోవిందరాజులు



గోవిందరాజులు

గొల్లప్రోలు(పిఠాపురం): ఆనందలహరి అభ్యసన ప్లానింగ్ కమిటీ మాస్టర్ కోచ్‌గా చినజగ్గంపేట ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుడు పిల్లి గోవిందరాజులు నియమితులయ్యారు. రాష్ట్ర స్థాయిలో ఆనందలహరి అభ్యసన పాఠశాలల ప్లానింగ్ కమిటీకి జిల్లా నుంచి మాస్టర్ కోచ్‌గా ఆయన్ని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు గోవిందరాజులును డీఈవో అబ్రహం, ఎస్‌ఎస్‌ఏ పీవో శేషగిరి, ఏఎంవో చామంతి నాగేశ్వరరావు, ఎంఈవో సలాది సుధాకర్, పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

2 నుంచి వికాస్ కళాశాలలో జాతీయ ఫార్మసీ సమావేశం

మధురపూడి: సెప్టెంబర్ 2,3 తేదీల్లో వికాస్ ఫార్మసీ కళాశాలలో జాతీయ ఫార్మసీ విద్యార్థుల సమావేశం నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ టి.వి.నారాయణ తెలిపారు. ఐపీఏ అధ్యక్షుడు అనురావు, వివిధ ప్రాంతాల విద్యార్థులు, ప్రొఫెసర్లు సమావేశానికి హాజరవుతారన్నారు.

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడిగా చిలుకూరి



చిలుకూరి శ్రీనివాసరావు

కడియం : జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడిగా కడియం –1 పాఠశాల ఎస్‌జీటీ చిలుకూరి శ్రీనివాసరావు ఎంపికయ్యారు.ఈ మేరకు కేంద్ర మానవ వనరుల మంత్రిత్వ శాఖ నుంచి ఉత్తర్వులు అందాయని బుధవారం ఆయన తెలిపారు. సెప్టెంబర్ 5న జరిగే గురుపూజోత్సవంలో రాష్ట్రపతి, కేంద్ర మంత్రి చేతులమీదుగా ఈ అవార్డు అందుకోనున్నట్టు చెప్పారు. బంగారు పతకం, రూ.50 వేల నగదు, జ్ఞాపిక, ప్రశంసాపత్రం ఆయనకు అందజేయనున్నారు. ప్రాథమిక స్థాయిలో రాష్ట్రం నుంచి ఆరుగురు ఉపాధ్యాయులు ఈ అవార్డుకు ఎంపిక కాగా.. జిల్లా నుంచి తాను ఉన్నానన్నారు. 20 ఏళ్ల కిందట ఉపాధ్యాయ వృత్తిలోకి ప్రవేశించిన ఆయన ప్రతీ పాఠశాలలోనూ తనదైన ముద్ర వేశారు. రాష్ట్ర, జిల్లా స్థాయి రిసోర్స్ పర్సన్‌గా సేవలందించారు.

అంబేడ్కర్ దూరవిద్యలో సెమిస్టర్ విధానం

భానుగుడి(కాకినాడ): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో సెమిస్టర్ విధానం అమలు చేస్తున్నట్టు పీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చప్పిడి కృష్ణ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. సార్వత్రిక వర్సిటీ పీఆర్ ప్రభుత్వ కళాశాల స్టడీ సెంటర్ కో–ఆర్డినేటర్ డాక్టర్ పసుపులేటి హరిరామప్రసాద్ మాట్లాడుతూ ఈ విధానంలో ఆర్ట్స్ విద్యార్థులు ఆప్షనల్‌గా ఉపాధి అవకాశాలు ఉన్న ఒక సైన్స్ సబ్జెక్టును.. సైన్స్ విద్యార్థులు ఒక ఆర్ట్స్ సబ్జెక్టును ఆప్షనల్‌గా ఎంచుకునే అవకాశం ఉంది. డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి రూ.200 అపరాధ రుసుంతో అక్టోబర్ 5వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.

టంగుటూరి జీవితం అందరికీ ఆదర్శం

కలెక్టర్ కార్తికేయ మిశ్రా



ప్రకాశం పంతులు విగ్రహానికి పూలమాల వేస్తున్న కలెక్టర్ మిశ్రా

కాకినాడ సిటీ : స్వాతంత్ర్య సమరంలో అసమాన ధైర్య సాహసాలు, ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనలో నిర్ణయాత్మక పాత్ర పోషించిన ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం అందరికీ ఆదర్శమని కలెక్టర్ కార్తికేయ మిశ్రా అన్నారు. టంగుటూరి 146వ జయంతి సందర్భంగా స్థానిక జెడ్పీ సెంటర్‌లో ఆయన విగ్రహానికి కలెక్టర్, అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. 1928లో సైమన్ కమిషన్ పర్యటన సందర్భంగా వీరోచిత ధైర్యం చూపిన ఆయన ఆంధ్రకేసరిగా ప్రసిద్ధి కెక్కారని గుర్తుచేశారు. ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా చేసిన సేవలకు ప్రశంసలు వచ్చాయన్నారు. ఆయనకు జిల్లాతో మంచి అనుబంధం ఉందన్నారు. యువత ఆంధ్రకేసరి జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని క్రమశిక్షణ, పట్టుదల అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో జేసీ ఎ.మల్లికార్జున, డీఆర్‌వో ఎం.జితేంద్ర, డీటీవో డీడీ భోగేశ్వరరావు, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎం.జ్యోతి, సివిల్ సప్లై డీఎం ఎ.కృష్ణారావు, డీఎస్‌వో వి.రవికిరణ్, ఆర్డీవో ఎల్.రఘుబాబు, అర్బన్ తహసీల్దార్ జి.బాలసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

27న బ్రాహ్మణ వధూవరులపరిచయ వేదిక

అనపర్తి : పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంలో ఈ నెల 27 ఉభయ రాష్ట్ర స్థాయి బ్రాహ్మణ వధూవరుల వివాహ పరిచయ వేదికను నిర్వహించనున్నట్లు శ్రీ వేదగాయత్రి బ్రాహ్మణ వివాహ సమాచార కేంద్ర సేవా సంఘం నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు. నరసాపురం స్టీమర్ రోడ్‌లోని శ్రీ రాజగోపాల స్వామి వారి ఆలయం ప్రాంగణంలో మధ్యాహ్నం 1 గంట నుంచి పరిచయ వేదిక ప్రారంభించనున్నట్లు నిర్వాహకుడు ఎస్వీ సుబ్రహ్మణ్యం తెలిపారు. శ్రీవైష్ణవులు, వైఖానసులు, శివార్చకులు, అన్ని శాఖల బ్రాహ్మణ వధూవరులందరూ ఈ వేదికను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

‘త్వరలో డీఈవో పూల్ టీచర్లకు రిలీవింగ్’

భానుగుడి(కాకినాడ): జిల్లాలో డీఈవో పూల్‌లో ఉన్న 246 మంది ఉపాధ్యాయులకు త్వరలో రిలీవింగ్ ఉంటుందని ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులునాయుడు తెలిపారు. 2014 డీఎస్సీలో జిల్లాలో మైదాన ప్రాంతాల్లో ఖాళీలు లేక వీరంతా ముంపు మండలాల్లో పనిచేస్తున్నారన్నారు. వీరిని మైదాన ప్రాంతానికి తీసుకువచ్చేందుకు విద్యాశాఖ డైరెక్టర్, గిరిజన సహకార ముఖ్య కార్యదర్శికి వినతిపత్రం అందజేసినట్టు కాకినాడలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో బుధవారం జరిగిన పీఆర్‌టీయూ జిల్లా సమావేశంలో చెప్పారు. ఏజెన్సీ మండలాల్లో పని చేయడం వల్ల డీఈవో పూల్‌లో ఉన్న ఉపాధ్యాయులు వేతనాలకు కూడా ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. ఏజెన్సీ మండలాల్లోని పాఠశాలల్లో అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను నియమించి, అక్కడి ఉపాధ్యాయులను వెంటనే మైదాన ప్రాంతాలకు బదిలీ చేయాలని ఉన్నతాధికారులకు వివరించానన్నారు. సమైక్యాంధ్ర సమ్మెలో పనిచేసిన ఉపాధ్యాయులకు 33 రోజుల ఆర్జిత సెలవు, నోషనల్ ఇంక్రిమెంట్లు సాధించి తీరుతామన్నారు. ఆ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పీఎన్‌వీవీ ప్రసాద్, చింతాడ ప్రదీప్‌కుమార్ పాల్గొన్నారు.

‘బహిరంగ మల విసర్జనకు దూరంగా ఉందాం’

కాకినాడ సిటీ: అక్టోబర్ నాటికి జిల్లాను బహిరంగ మలవిసర్జన లేని జిల్లాగా ప్రకటించే విధంగా సంబంధిత అధికారులు కృషి చేయాలని జాయింట్ కలెక్టర్–2 జె.రాధాకృష్ణమూర్తి ఆదేశించారు. కలెక్టరేట్ కోర్టు హాలు నుంచి బుధవారం ఆర్‌డీవోలు, ఎంపీడీవోలు, ప్రత్యేకాధికారులతో ఓడీఎఫ్‌పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. దత్తత అధికారులు, ప్రత్యేకాధికారులు ఎంపీడీవోతో కలిసి ఓడీఎఫ్ పనులపై శ్రద్ధ పెట్టాలని, పనులను సత్వరం పూర్తి చేసి ర్యాంకింగ్‌ను పెంచాలన్నారు. మరుగుదొడ్ల నిర్మాణ పనుల లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. సందేహాల నివృత్తికి జిల్లా పరిషత్‌లో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశామన్నారు. జెడ్పీ సీఈవో కె.పద్మ, డీఆర్‌డీఏ పీడీ ఎస్.మల్లిబాబు పాల్గొన్నారు.

విద్యారంగాన్ని నీరు గారుస్తున్నారు

– విద్యా పరిరక్షణ కమిటీ ఏపీ కన్వీనర్ రమేష్ పట్నాయక్



మాట్లాడుతున్న ఏపీ విద్యా పరిరక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ రమేష్ పట్నాయక్

అమలాపురంరూరల్ : విద్యారంగాన్ని పాలక వర్గాలు నీరు గారుస్తున్నాయని ఏపీ విద్యా పరిరక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ డి.రమేష్ పట్నాయక్ విమర్శించారు. అమలాపురంలోని అంబేడ్కర్ కమ్యూనిటీ హాలులో జరుగుతున్న పీడీఎస్‌యూ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక తరగతుల్లో బుధవారం ‘విద్యారంగ పరిస్థితులు– కర్తవ్యాలు’ అనే అంశంపై ఆయన మాట్లాడారు. పాలకులు ప్రభుత్వ విద్యను పటిష్టం చేయడంలేదన్నారు. 1991లో నూతన ఆర్థిక పారిశ్రామిక తీర్మానాల పేరుతో ప్రభుత్వం ప్రైవేటీకరణను తీవ్రతరం చేసిందని చెప్పారు. 2016లో ప్రధాని మోదీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానంతో విద్యా ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణను మరింతగా కొనసాగిస్తున్నారని ఆరోపించారు. ‘జాతీయ– అంతర్జాతీయ పరిస్థితులు’ అనే అంశంపై ఇఫ్టూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.వెంకటేశ్వర్లు విశ్లేషించారు. మోదీ ప్రభుత్వం నోట్ల రద్దు, జీఎస్టీ పేరుతో సామాన్యులపై దాడులు చేసిందన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు ఎ.రవిచందు, ప్రధాన కార్యదర్శి ఎస్.రామ్మోహన్, ఉపాధ్యక్షుడు రేవు తిరుపతిరావు, బి.శేఖర్, ఇ.భూషణం తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్ టీకాల్లో రాష్ట్రంలో జిల్లా ప్రథమం

దేవీపట్నం (రంపచోడవరం) : తట్టు, రూబెల్లా వ్యాక్సినేషన్ కార్యక్రమంలో జిల్లా రాష్ట్రంలో ప్రథమస్థానంలో ఉందని వైద్య ఆరోగ్య శాఖ జాయింట్ డైరెక్టర్, జిల్లా నోడల్ అధికారి డాక్టర్ రాజేంద్రప్రసాద్ తెలిపారు. జిల్లాలో ఎంఆర్ వ్యాక్సిన్లు ఇప్పటికి 80 శాతం పూర్తయినట్టు చెప్పారు. దేవీపట్నం, ఇందుకూరుపేట పీహెచ్‌సీలను బుధవారం ఆయన పరిశీలించారు. పోతుకొండ, దేవారం గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో అందుతున్న వైద్యసేవలపై ఆరా తీశారు. పోతుకొండ గ్రామంలో చర్మవ్యాధితో బాధపడు తోన్న ఒక కుటుంబాన్ని పరిశీలించారు. జిల్లాలో మూడు రోజులపాటు పర్యటిస్తామని, ఇప్పటికే రాజోలు, తాటిపాక, జగ్గన్నపేట, తొర్రేడు, ధవళేశ్వరంలో పర్యటించినట్టు చెప్పారు. కుటుంబ సంక్షేమ ఆపరేషన్లు, 104, 108, తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ పథకం అమలు తీరును ప్రభుత్వానికి నివేదిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పారామెడికల్ అధికారి కేవీ ప్రసాద రావు, ఇందుకూరుపేట పీహెచ్‌సీ ఎంపీహెచ్ఈఓ రామకృష్ణ, సూపర్‌వైజర్ ప్రసాద్ పాల్గొన్నారు.



పోతుకొండలో రోగితో మాట్లాడుతున్న జేడీ రాజేంద్రప్రసాద్

బ్యాంక్ ఆఫ్ బరోడా

(భారత ప్రభుత్వ రంగ సంస్థ)

రీజనల్ ఆఫీస్ : 10-1-44/10 & 11, పీజె ప్లాజా, VIP రోడ్డు, విశాఖపట్నం

మెగా ఇ-వేలం ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు -2002 (ఇప్పటి నుంచి చట్టంగా పరిగణిస్తారు) పరిధిలో సెక్యూర్డ్ స్థిర / చర ఆస్తులు అమ్మకము.

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు హామీదారులకు తెలియచేయునది ఏమనగా బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి తనఖా పెట్టిన ఈ క్రింది తెలిపిన ఆస్తులను బ్యాంకు యొక్క సంబంధిత అధీకృత అధికారి వారు సదరు చట్టం యొక్క 13(4) విభాగం పరిధిలో స్వాధీనపరచుకున్నారు. బ్యాంకు వారి బకాయిలను వర్తించే వడ్డీ, ఛార్జీలు మరియు ఖర్చులు వగైరా రాబట్టుటకు ఈ దిగువ తెలిపిన నియమాల ప్రకారం సదరు ఆస్తులను ఇ-వేలం ద్వారా విక్రయించెదరు.

ఈ దిగువ వివరించిన ఆస్తులు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ (ఇప్పటి నుండి రూల్స్‌గా పరిగణించబడును) యొక్క రూలు నెం.9 క్రింద "ఎక్కడ ఉన్నవి అక్కడ, ఏమి వుంటే అవి మరియు ఎలాంటి పరిహారం లేని ప్రాతిపదిక" పైన విక్రయించబడతాయి.

వ. నెం.	బ్రాంచి	ఋణగ్రహీత పేరు	ఆస్తి యజమాని పేరు	స్థిరాస్తి వివరములు	ఆస్తి స్వరూపం	U/s 13(2) క్రింద డిమాండ్ నోటీస్ తేది	31-07-2017 నాటికి మొత్తం కాంట్రాక్టువల్ బకాయి	రిజర్వు ధర	ధరావత్తు	ధరావత్తు ధాఖలు చేయు అకౌంట్ నెం. మరియు పేరు	ధరావత్తు చెల్లించు విధానం	IFSC కోడ్	ఇ-వేలం తేది మరియు సమయం	బిడ్డు పెంపు మొత్తం	సంప్రదించవలసిన వ్యక్తి పేరు & ఫోన్ నెం.
1	వెంకటేశ్వర నగర్ బ్రాంచి, రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లా	మెస్సర్స్ రాజ్యలక్ష్మి ఎంటర్‌ప్రైజెస్	శ్రీమతి పి.ఎస్. రాజ్యలక్ష్మి	1) తూర్పు గోదావరి జిల్లా, రాజానగరం సబ్ రిజిస్ట్రీ, రాజానగరం మండలం, కొండగుంటూరు గ్రామం, ఆర్ ఎస్ నెం. 140/1 (ఎ.2.07 సెంట్లు) మరియు ఆర్ ఎస్ నెం. 140/2 (ఎ.0.84 సెంట్లు) లోని ఎ.2.91 సెంట్ల విస్తీర్ణంలోని వ్యవసాయేతర ఇండస్ట్రీయల్ భూమి శ్రీమతి పి.ఎస్.రాజ్యలక్ష్మి గారి పేరున గలదు. **హద్దులు: ఉత్తరం:** ఆర్ ఎస్ నెం. 140/1 మరియు 140/2లోని భూమి, **దక్షిణం:** ఆర్ ఎస్ నెం. 140/1 మరియు 140/2లోని భూమి, **తూర్పు:** ఆర్ ఎస్ నెం. 140/2లోని భూమి, **పడమర:** ఆర్ ఎస్ నెం. 84లోని పుంత.	వ్యవసాయేతర భూమి	03-10-2016	రూ. 2,31,34,998/-	రూ. 1,86,30,000/-	రూ. 18,63,000/-	98390015181219 New Intermediatery Account	NEFT / RTGS	BARB0EXTRAJ 5వ అక్షరము '0'(సున్న)	26-09-2017 మ॥ 01.00 గం॥ల నుండి మ॥ 03.00 గం॥ల వరకు	రూ. 25,000/-	శ్రీ ఎమ్.సి. నాగరాజు ఫోన్ : 0883-2467225 సెల్ : 7995565165
			పిల్లి లక్ష్మీ కుమారి	2) తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి డిస్ట్రిక్ట్ రిజిస్ట్రీ, రాజమండ్రి మునిసిపల్ కార్పొరేషన్, వి.ఎల్.పురం, సర్వే నెం. 384/1ఎ, ప్లాటు నెం. 5 మరియు 6లో గల 213.32 చ॥గ॥ల విస్తీర్ణంలోని నివాస స్థలాలు శ్రీమతి పిల్లి లక్ష్మీ కుమారి (హామీదారు) గారి పేరున గలదు. **ప్లాటు నెం. 5లోని 96.66 చ॥గ॥ల విస్తీర్ణంకు హద్దులు: ఉత్తరం :** ప్లాటు నెం. 4-26.0 అ॥లు, **దక్షిణం:** ప్లాటు నెం. 6-32.0 అ॥లు, **తూర్పు:** రోడ్డు-30.6 అ॥లు, **పడమర:** గారపాటి అచ్యుత రామయ్య గారి భూమి-30.0 అ॥లు. **ప్లాటు నెం. 6లోని 116.66 చ॥గ॥ల విస్తీర్ణంకు హద్దులు: ఉత్తరం :** ప్లాటు నెం. 5-32.0 అ॥లు, **దక్షిణం:** ప్లాటు నెం. 7-32.0 అ॥లు, **తూర్పు:** రోడ్డు-30.6 అ॥లు, **పడమర:** గారపాటి అచ్యుత రామయ్య గారి భూమి-30.0 అ॥లు.	నివాస స్థలం			రూ. 23,04,000/-	రూ. 2,30,400/-					రూ. 10,000/-	
2	అనకాపల్లి	నీలపు నరసింగ రావు	నీలపు నరసింగ రావు	విశాఖపట్నం జిల్లా, యలమంచిలి ఎస్.ఆర్.ఓ., నర్సీపట్నం రెవిన్యూ డివిజన్, అచ్యుతాపురం మండలం, కొండకర్ల గ్రామం, సర్వే నెం. 25, ప్లాట్ నెం. 02లోగల 128.33చ॥గు॥లు లేక 107.30 చ॥మీ॥ల స్థలం అందు 1800 చ॥అ॥ల పరిధిలో నిర్మించిన క్రింద మరియు మొదటి అంతస్తులతో కూడిన నివాస భవనం. **ప్లాటు నెం. 2 యొక్క హద్దులు: ఉత్తరం:** హరిపాలెం సంత స్థలం యొక్క ఆస్తి, **దక్షిణం:** 20 అ॥ల రోడ్డు, **తూర్పు:** ప్లాట్ నెం. 03, **పడమర:** ప్లాట్ నెం. 01.	నివాస భవనం	11-12-2015	రూ. 23,55,859/-	రూ. 18,00,000/-	రూ. 1,80,000/-	39080015181219 New Intermediary Account	NEFT / RTGS	BARB0ANAKAP 5వ అక్షరము '0'(సున్న)	26-09-2017 మ॥ 01.00 గం॥ల నుండి మ॥ 03.00 గం॥ల వరకు	రూ. 10,000/-	పి.శ్రీనివాస్ సెల్ : 9492925566 7995565172

ఇ-వేలం అమ్మకం యొక్క నియమ మరియు నిబంధనలు:

అమ్మకం ఈ క్రింద వివరించిన నియమ మరియు నిబంధనలకు లోబడి ఉంటుంది :

1) వేలం-కమ్-అమ్మకం ఇ-వేలం పద్ధతిలో, అధికారిక పోర్టల్ **https://www.bankeauctions.com** ద్వారా నిర్వహించబడుతుంది. **2)** పైన షెడ్యూలులో తెలిపిన సెక్యూర్డ్ ఆస్తుల వివరాలతో పాటు తగిన జాగ్రత్తలు తీసుకోబడతాయి. ఈ ప్రకటనలోని ఎలాంటి తప్పిదము, పొరపాటు అంశము లేదా ఏదైనా వదిలివేయుటకు సంబంధించి అధీకృత అధికారి వారు జవాబుదారీ కాదు. **3)** ఆసక్తికల బిడ్డర్లు తమ బిడ్డను దాఖలు చేయుటకు ముందుగా ఇ-వేలం అమ్మకం నియమ మరియు నిబంధనల వివరాలను **https://www.bankeauctions.com** పోర్టల్ ద్వారా పూర్తిగా పరిశీలించి మరియు ఇ-వేలం అమ్మకం ప్రక్రియలో పాల్గొనవలసినదిగాను మరియు పైన ప్రతి ఆస్తికి ఎదురుగా సూచించిన సంబంధిత అధీకృత అధికారి వారిని సంప్రదించవలసినదిగాను వేలంలో పాల్గొనగోరు బిడ్డర్లకు సలహానీయుటమైనది. **4) సెక్యూర్డ్ ఆస్తులు రిజర్వుధర కంటే తక్కువకు విక్రయించబడవు.** వేలం రిజర్వుధర కంటే పైన తెలిపిన ఒక పెంపుదల (ఇంక్రిమెంట్)తో ప్రారంభమవుతుంది మరియు బిడ్డర్లు పైన తెలిపిన కనీస పెంపుదల మొత్తముతో తమ ఆఫర్‌ను పెంపొందించుట ద్వారా తమ మధ్య బిడ్ పోటీని పెంచుకోవచ్చును. **5)** ఆసక్తికల బిడ్డర్లు తమబిడ్‌ను **తేది. 25-09-2017**న సా. 5గం॥లు లేదా ఆలోగా దాఖలు చేయవలెను. ఆసక్తికల బిడ్డర్లు బయానాను **NEFT** లేదా **RTGS** ద్వారా, ఏదైననూ సంబంధిత బయాన కలెక్షన్ ఖాతాకు **తేది. 25-09-2017** నాటికి చేరునట్టు పంపాలి. బయాన చెల్లించిన ఆసక్తి కల బిడ్డర్లు ఈ క్రింది వాటిని **తేది. 25-09-2017**న లేదా ఆలోగా అధికారిక పోర్టల్ **https://www.bankeauctions.com** నందు సూచించిన కాలం / ప్రదేశములందు అప్‌లోడ్ చేయవలెను. ఎ) బయాన చెల్లించిన రుజువు. బి) వేలంలో పాల్గొను బిడ్డరు భారతప్రభుత్వం వారిచే జారీ చేయబడిన ఫోటోగ్రాఫ్ కలిగిన గుర్తింపు కార్డు, మరియు నివాసపు చిరునామా రుజువు మరియు పాన్ (**PAN**) కార్డు స్వయం ధృవీకృతమైనది దాఖలు చేయాలి. సంబంధిత అధీకృత అధికారి వారి పరిశీలన నిమిత్తం ఒరిజినల్ డాక్యుమెంట్లను చూపించవలెను. సి) వేలంలో పాల్గొంటున్న బిడ్డర్ యొక్క మొబైల్ నెంబరు మరియు ఇ-మెయిల్ చిరునామా. డి) బయాన వాపసు చేయు నిమిత్తం వేలంలో పాల్గొంటున్న బిడ్డర్ బ్యాంకు ఖాతా వివరములు. **6)** ఆసక్తికల బిడ్డర్లు లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను సర్వీసు ప్రొవైడర్ **https://www.bankeauctions.com** నందు నమోదు చేసుకొనవలెను. లాగిన్ ఐడి & పాస్ వర్డ్ ఏర్పాటు చేసుకోవటంలో, డేటా అప్‌లోడింగ్, బిడ్ దాఖలు చేయుట, ఇ-బిడ్ ప్రక్రియలో శిక్షణ మొదలైన వాటిలో ఏదైన సహాయం కొరకు **మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, గల్ఫ్ పెట్రోకెమ్ బిల్డింగ్, బిల్డింగ్ నెం. 301, మొదటి అంతస్తు, ఉద్యోగ విహార్, ఫేజ్ -2, గుర్గావ్, హార్యానా, హెల్ప్‌లైను నెంబర్లు: 0124-4302020 / 2021/2022/2023/2024/2025/09821690968, 9594597555, హెల్ప్ లైన్ ఇ-మెయిల & ఐ.డి support@bankeauctions.com** మరియు **శ్రీ పి.ధరణీ కృష్ణ (వైజాగ్), సెల్ నెం. 9948182222** వారిని సంప్రదించగలరు. **7)** చెల్లుబాటులోనున్న యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్ కలిగి మరియు బయానాను **NEFT / RTGS** ద్వారా చెల్లింపు చేసిన బిడ్డర్లు మాత్రమే ఆన్‌లైన్ ఇ-వేలంలో పాల్గొనుటకు అనుమతించబడతారు. ఏ ఒక్క లేదా అన్ని బిడ్స్‌ను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు అధీకృత అధికారి వారు హక్కు కలిగి ఉన్నారు. ఇంకను ఎలాంటి కారణములు చూపకుండానే వేలం ప్రక్రియ ముగియక ముందు ఏ సమయంలోనైన వేలం వాయిదా వేయుటకు లేదా రద్దు చేయుటకు లేదా నిలుపుటకు లేదా ఆపివేయుటకు లేదా వేలం నియమాలు మార్పుచేయుటకు కూడా అధీకృత అధికారి వారు హక్కు కలిగి ఉన్నారు. మరియు ఇందుకు సంబంధించి వారిదే తుది నిర్ణయం. **8)** వేలం ముగిసే చివరి 5 నిమిషాలలో ఏదైనా బిడ్ వేసినట్లయితే, ముగింపు సమయం ఆటోమేటిక్‌గా మరోక 5 నిముషాలు పొడిగించబడుతుంది. **9)** బిడ్డింగ్ ప్రకియ ముగిసే నాటికి ఎలాంటి ఇతర బిడ్ అందనిచో, హెచ్చు మొత్తమును కోట్ చేసిన బిడ్డరను గెలుపొందిన బిడ్డరుగా ప్రకటిస్తారు. అతను అమ్మకం ధరలో కనీసం 25% (ఇరవై అయిదు శాతం) మొత్తాన్ని బ్యాంకు యొక్క కలెక్షన్ ఖాతాకు డిపాజిట్ చేయవలెను. బయాన (ధరావత్తు సొమ్ము) బిడ్/అమ్మకం మొత్తం యొక్క 25 % చెల్లింపునకు సర్దుబాటు చేయబడుతుండి. ఒకవేళ అతను సదరు మొత్తము చెల్లించనిచో, అతను అప్పటికే చెల్లించిన మొత్తాలు స్వాధీనం చేసుకోబడతాయి మరియు అధీకృత అధికారి వారు సంబంధిత ఆస్తికి సంబంధించి, చట్టంలోని 13(4) నియమావళి క్రింద అతనికి సంక్రమించే ఒకటి లేదా అంతకు మించిన హక్కులను వినియోగించవచ్చును. **10)** అమ్మకం ధరలో కేవలం 25% చెల్లించినంత మాత్రమున గెలుపొందిన బిడ్డర్‌కు అతని పేర్న అమ్మకం నిర్ధారించబడదు. సెక్యూర్డ్ క్రెడిటర్ వారి నిర్ధారణకు లోబడి అమ్మకం ఉంటుంది. **11)** పైన వరుస నెం. 10 లోని నియమాల ప్రకారం మొత్తము చెల్లించిన అనంతరం, మిగిలిన మొత్తమును అధీకృత అధికారి వారిచే అమ్మకం నిర్ధారించిన 15 (పదిహేను) రోజులలోగా మిగిలిన మొత్తం చెల్లించాలి. ఒకవేళ సఫలీకృత బిడ్డరు అమ్మకం ధరలో మిగిలిన మొత్తము చెల్లించడంలో విఫలమైనచో, అతను అప్పటికే చెల్లించిన మొత్తాలు జప్తు చేయబడతాయి. **12)** ఒక వేళ బ్యాంకు వారికి చెల్లించవలసిన బకాయిలు అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు సంభవించిన వ్యయములు ఋణగ్రహీతలు/హామీదారులు తరఫున పూర్తిగా చెల్లించిన / పాక్షికంగా అమ్మకంనకు నిర్దేశించిన లేదా ఆలోగా చెల్లించినచో బ్యాంకు ఆమోదించిన ఎడల, ఈ నోటీసు ప్రచురణకు ముందుగా ఏ సమయములోనైనా, అమ్మకంనకు ఉంచిన సదరు ఆస్తులు రద్దు చేయబడతాయి. **13)** అన్ని చట్టపరమైన / చెల్లించవలసిన ఛార్జీలు / ఇతర బకాయిలు రిజిస్ట్రేషన్ ఛార్జీలు, స్టాంపు డ్యూటీ, పన్నులు వగైరా కొనుగోలుదారే భరించవలెను. **14)** క్రయ(అమ్మకం) సర్టిఫికేట్ బిడ్ దాఖలు పరచిన వారి పేరున మాత్రమే జారీచేయబడుతుంది. **15)** బ్యాంకు తనకు తెలిసిన ఎంకెంబ్రెన్సెస్ (అప్పులు / తనఖాలు) తెలియచేస్తుంది. ఇ-వేలం వేయబడిన ఆస్తులకు సంబంధించి ఏ విధమైన అభియోగాలు, హక్కు, ఎంకెంబ్రెన్సెస్ లేదా ఏవైనా ఇతర బకాయిలు, ప్రభుత్వంనకు లేదా ఎవరికైననూ చెల్లించవలసివుంటే అధీకృత అధికారి లేదా బ్యాంకు బాధ్యత వహించదు. కావున ఆసక్తికల బిడ్డర్లు తాము కొనుగోలు చేయనున్న ఆస్తికి సంబంధించి ఏవైననూ ఇతరత్రా రుణాలు, చట్టపరమైన ఆస్తి పన్ను, విద్యుత్ బిల్లుల బకాయిలు ఉన్నవేమో వారే స్వయంగా విచారించుకోవలసినదిగా బిడ్డర్సనకు సలహానీయుటమైనది. **16)** సక్రమమైన ఇంటర్ నెట్ అనుసంధానత, విద్యుత్ అంతరాయం లేకుండా వగైరా ఏర్పాట్లు బిడ్డరు ఏర్పాటు చేసుకోవలెను. ఇంటర్‌నెట్ వైఫల్యత, విద్యుత్ అంతరాయం లేదా ఇతరత్రా సాంకేతిక కారణములు ఇ-వేలంపై ప్రభావం చూపితే వాటికి బ్యాంకు ఎలాంటి భాధ్యత వహించదు. **17)** పైన తెలిపిన ఆస్తులను తనిఖీ చేయదలచిన విశ్వసనీయ బిడ్డర్స్ సంబంధిత బ్రాంచి మేనేజర్ లేదా అధీకృత అధికారి లేదా గుర్తింపు పొందిన ఎవరైనా ఇతర అధికారి వారి ముందస్తు అనుమతి పొంది ఏ పనిదినములోనైన **తేది. 24-09-2017లోపు ఉ. 10.00 గం॥ల నుండి సా. 4.00గం॥ల** మధ్యన తనిఖీ చేసుకోవచ్చును. **18)** ఏ ఒక లేదా అంతకు మించిన ఆస్తులకు అర్హమని పరిగణిస్తే బ్యాంకు బిడ్ వేయవచ్చును. **19)** ఎట్టి కారణం చూపకుండా ఏ ఒక్కటి లేదా అన్ని బిడ్స్‌ను అంగీకరించుట/తిరస్కరించుట మరియు అమ్మకం రద్దు చేయు అధికారం బ్యాంక్ కలిగి ఉన్నది. **20)** అమ్మకం నిర్ధారణ తరువాత లేక అమ్మకపు సర్టిఫికేట్ జారీచేసిన తరువాత ఏదేని కోర్టు / ట్రిబ్యునల్ నుండి ఏదేని స్టే వచ్చినట్లయితే సఫలీకృత బిడ్డరు జమచేసిన మొత్తముపై ఎటువంటి వడ్డీ లేక ఛార్జీలను బ్యాంకు చెల్లించదు.

బిడ్డర్స్ తమ ఆసక్తిపై చివరి నిముషాలు మరియు క్షణాలు (సెకండ్ల)లో బిడ్డింగ్ చేయుట నివారించుకోవాలి. విక్రయదారుని తరఫున ఏ విధమైన వైఫల్యత / ఆగిపోవటం (విద్యుత్ ఆగిపోవటం, ఇంటర్నెట్ వైఫల్యత వగైరా)లకు బ్యాంకు లేదా సర్వీసు ప్రొవైడర్ భాధ్యత వహించరు. అటువంటి పరిస్థితులు ఏర్పడకుండా అవసరమైన విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడకుండా ముందస్తు ఏర్పాట్లు వగైరా వంటివి ఏర్పాటు చేసుకొని వేలంలో విజయవంతంగా పాల్గోవలసినదిగా బిడ్డర్సను కోరుచున్నాము. నూతన అల్గోరిథమ్ (**algorithm**) **SHA2** పై రూపొందిన ఇ- ప్రొక్యూర్‌మెంట్ దరఖాస్తు కొరకు కంట్రోలర్ ఆఫ్ సర్టిఫైయింగ్ అథారిటీస్ (**CCA**), సెక్యూర్డ్ సాకెట్ లేయర్ (**SSL**) సర్టిఫికేట్ వారిచే జారీచేయబడిన నూతన మార్గదర్శక సూత్రములు పాటించవలెను. ఇంకను డిజిటల్ సర్టిఫికేట్ **SHA2** అల్గోరిథమ్ కంప్లియంట్ కలిగిన ఈ వేదికలకు వర్తిస్తాయి. ఇందుకొరకు పాల్గొనువారు తమ సంబంధిత **PC** / ల్యాప్‌టాప్ నందు విండోస్ **XP** (**SP3**) / విండోస్ విస్టా / విండోస్-7 ఇన్‌స్టాల్ (స్థాపించుకోవాలి) చేసుకోవలెను. విండోస్ **XP** సర్వీసు ప్యాక్-3 విషయంలో, మీరు ఏదైన ఇబ్బంది పొందినట్లయితే **SSL** ప్యాచ్ ఇన్‌స్టాల్ చేసుకోవలెను. ఇది మా ఇ-వేలం పోర్టల్ యొక్క డౌన్‌లోడ్ సెక్షన్‌లో లభిస్తుంది.

తేది : 24-08-2017, ప్రదేశం : విశాఖపట్నం — **అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా**

‘పురా’ చరిత్రకు ఆనవాళ్లు

• నాటి నాణ్యత నేడేదీ?
• వలసపాలనలో కాకినాడలో అద్భుత నిర్మాణాలు
• వందేళ్లు దాటినా వాడుకలో ఉన్న బ్రిటిష్... డచ్ నిర్మాణాలు

జ్ఞాపకం

నిర్మించిన ఏడాది కాలంలోనే బీటలు వారి.. పెచ్చులూడుతున్న ప్రభుత్వ కట్టడాలను మనం చూస్తూనే ఉన్నాం. ఇక పదేళ్లు పూర్తి కాకుండానే కూలిపోతున్న భవనాలు అన్నీ ఇన్నీకావు. అటువంటిది ఒకటో.. రెండో కాదు.. వంద ఏళ్లకు పైబడి చెక్కుచెదరని భవనాలు ఇప్పటికీ మన కళ్ల ముందు కనిపిస్తున్నాయి. నాటి కాలం మనుషుల నిజాయితీ, నిబద్ధత, నిబంధనలకు అనుగుణంగా స్వార్థం లేకుండా చేసిన పనులకు నిలువెత్తు సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి కాకినాడ కార్పొరేషన్ పరిధిలోని పలు భవనాల నిర్మాణాలు. అవేవీ చిన్నా చితకా నిర్మాణాలు కావు. జిల్లా పరిపాలనంతా కేంద్రీకృతమై ఉన్న కలెక్టర్ కార్యాలయం ప్రధానమైంది కాగా, జిల్లా పోలీసు సూపరింటెండెంట్, కాకినాడ కార్పొరేషన్, కాకినాడ నగర వాటర్‌వర్క్స కార్యాలయంతోపాటు తహసీల్దార్ కార్యాలయాలు, పలు చర్చిలు బ్రిటిష్, డచ్ పాలనా కాలంలో నిర్మించినవి కావడం విశేషం.

– కాకినాడ


కాకినాడ కార్పొరేషన్

కాకినాడ కలెక్టరేట్ 1903లో నిర్మాణం పూర్తయ్యింది. వందేళ్లు దాటినా దీని నిర్మాణం చెక్కుచెదర లేదు. అప్పుడప్పుడూ చిన్న మరమ్మతులు చేసినా భవనం ఇప్పటికీ అధునాతనంగానే ఉంది. ఈ ప్రాంగణంలో కలెక్టర్ కార్యాలయంతో పాటు పౌర సరఫరాల డీఎం కార్యాలయం, ఆర్అండ్‌బీ అతిథిగృహం, చీఫ్ ప్లానింగ్ అధికారి కార్యాలయం, సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్ ఆఫ్ ఇండియా, జిల్లా నీటియాజమాన్య సంస్థ, బీసీ వెల్ఫేర్, నేషనల్ ఇన్‌ఫర్మేషన్ సెంటర్, నెడ్ క్యాప్ చైల్డ్ లైన్ ఉన్నాయి. దీని మొత్తం విస్తీర్ణం 25 వేల చదరపు అడుగులు.

నాటి కార్యాలయాలే...

కాకినాడ ఎస్పీ కార్యాలయాన్ని 1920లలో సీఎల్ టింపిణీ ఆధ్వర్యంలో నిర్మాణం జరిగింది. ముందుభాగంలో ఎస్పీ కార్యాలయం, దాని వెనుక ఆయుధ గోడౌన్ కట్టారు. కాకినాడ వాటర్ వర్క్స కార్యాలయాన్ని బ్రిటిష్ కాలంలో వాటర్ వర్క్స కార్యాలయ కోసం నిర్మించారు. దీనిని విక్టోరియా వాటర్ వర్క్స కార్యాలయంగా పిలుస్తారు. కాకినాడ కార్పొరేషన్ కార్యాలయాన్ని 1866లో నిర్మించారు. కాకినాడ తహసీల్దార్ కార్యాలయం సైతం బ్రిటిష్ కాలంలో నిర్మించిందే. దక్షిణ భారత విద్యాలయాల్లో ఒకటిగా గుర్తింపు తెచ్చుకున్న పిఠాపురం రాజాస్ కాలేజీ (పీఆర్‌జీసీ)ని 1884 పిఠాపురం రాజవంశీయులు నిర్మించారు. ఇప్పటికీ ఆ భవనం చెక్కుచెదరకుండా ఉంది. 1882లో మిడిల్ స్కూల్‌గా, 1866 హైస్కూల్‌గా 1926లో కాలేజీగా మారిన అలనాటి భవనాలు ఇప్పటికీ దృఢంగానే ఉన్నాయి.

పురాతన డచ్ భవనం

కాకినాడ జగన్నాథపురం పురాతన చర్చలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచింది. అప్పట్లో బ్రిటిష్, అంతకుముందు డచ్, ఫ్రెంచ్ వాళ్లు ఇక్కడే నివాసముండేవారు. బ్రిటిష్ కాలంలో 1882లో బ్రిటిషర్స్ పిల్లల చదువు కోసం జాన్ మెక్లారిన్ క్రైస్తవ దైవ విద్యకోసం పాఠశాలలను నిర్మించారు. అతనిపేరు మీద మెక్లారిన్ పాఠశాల చాలా కాలం పాటు నడిచింది. తరువాత కోకనాడ దైవ విద్యాలయం పేరుతో పాఠశాల నడిచింది. కన్వెన్షన్ ఆఫ్ బాప్తిస్తు చారిటీస్ ఆఫ్ నార్తరన్ సర్కార్ (సీబీసీఎన్‌సీ) దీనిని నిర్వహించేది. ఇప్పుడిక్కడ పాస్టర్ ట్రైనింగ్ సెంటరు నడుస్తోంది. 135 ఏళ్లు కావస్తున్నా ఇప్పటికీ ఇది దృఢంగా ఉంది. మరో వందేళ్లు ఈ భవనం ఉంటుందని నిర్మాణ నిపుణులు చెబుతున్నారంటే ఇది ఎంత దృఢంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ ప్రాంగణంలోనే డచ్ భవనం నిర్మాణం జరిగి 200 ఏళ్లు దాటుతుండడం విశేషం. ఇక్కడ డచ్ అధికారుల కార్యాలయాలతోపాటు గోడౌన్ ఉండేది. సమీపంలోనే బ్రిటిష్ కాలం నాటి చర్చి ఉంది. దీనిని డీ ఫ్రేజర్ 1906లో నిర్మించారు. కేవలం ఏడాది కాలంలో దీని నిర్మాణం పూర్తి కావడం విశేషం.

రేవు పట్టణాల్లో ప్రగతి ముద్ర

విదేశీయుల పాలనలో సముద్రతీరాన్ని ఆనుకుని ఉన్న పట్టణాలు చాలా కీలకంగా ఉండేవి. సముద్రం ద్వారా వర్తక వాణిజ్యం జరగడంతో తీరప్రాంతాల నగరాలు ఆ కాలంలో శరవేగంగా అభివృద్ధి చెందాయి. చెన్నై (మదరాసు), విశాఖపట్నం, కోల్‌కత్తా (కలకత్తా) తరహాలో విదేశీయుల పాలనలో కాకినాడ నగర అభివృద్ధి జరిగింది. పరిపాలనా సౌలభ్యం, తమ పిల్లల చదువులు, తమ ఇష్టదైవాల ప్రార్థనల కోసం బ్రిటీష్ అధికారులు పలు నిర్మాణాలు చేశారు.

నాటి మనుషులు కష్టజీవులు

అప్పటి మనుషులకు కల్మషం లేదు. కష్టపడితేకాని డబ్బులు తీసుకునేవారు కాదు. ఆత్మాభిమానం ఎక్కువ. నిర్మాణ విషయంలో అధికారు లే కాదు..తాపీమేస్త్రులు, కూలీలు రాజీపడేవారు కాదు. పైగా సున్నం, ఇసుకతో నిర్మాణాలు చేయడం వల్ల వందేళ్లయినా భవనాలు చెక్కుచెదరలేదు. డచ్ భవనం నిర్మించి 200 ఏళ్లు కావస్తోంది. మరో 100 ఏళ్లు ఉన్నా ఆశ్చర్యం లేదు.


– రాజబాబు, ప్రిన్సిపాల్, పాస్టర్ ట్రైనింగ్ సెంటర్, జగన్నాథపురం


ఎస్పీ కార్యాలయం


అలనాటి బ్రిటిష్ కట్టడం నేటి జిల్లాలో కీలక కలెక్టరేట్ కార్యాలయం


పీఆర్ కాలేజీ


111 ఏళ్ల క్రితం నిర్మించిన చర్చి


200 ఏళ్ల కాలం నాటి డచ్‌భవనం


కాకినాడ వాటర్ వర్క్స్ కార్యాలయం


తహసీల్దార్ కార్యాలయం

పచ్చ
కక్ష

సాక్షి ప్రతినిధి, కాకినాడ

మొన్న జ్యోతుల
హించిన ఎన్నికల ప్రచా
సభ్యులు విజయసా
హంగా కలిసి మాట్లాడ
మరుసటి రోజున శ్రీ
పంపి దుకాణాల ఎదు
రాడ్లను, సామగ్రిని
అంతరాయం కలిగిస్తున
తామని వ్యాపారులను
ఓట్లేయరన్న అభ
తాజాగా కాకినాడ వా
రాజుపేటలో ఏళ్ల తరబ
వేసుకుని జీవనాధారం
రైతులపై అధికార పా
చూపించారు. కార్పొరే
రంగంలోకి దించి య
కాలువ గట్టుపై ఉన్న
దుకు తెగబడ్డారు.
ప్రతిఘటించడమే క
దిగారు. దీంతో ఉద్రిక్త
కార్పొరేషన్ ఎని
టీడీపీ కక్ష సాధింపు రా
య్యాయి. ఓటమి భయ
లోనవుతున్నారు. రక
చెప్పి ఎన్నికల వేళ వేధి
న్నారు. తమకు అనుకూ
ఒకే ఒక కారణంతో
ప్రదర్శిస్తున్నారు. పే
వ్యాపారులు
తదితర
వర్గా


ప్రచారంపై నిఘా

అడు

కాకినాడ : ఎన్నికల
కున్న కొద్దీ పార్టీ ప్ర
తీవ్రత పెరిగిపోతోం
జరుగుతున్న ఎన్ని
ప్రచారం ఆరంభం న
లాలివ్వడం.. అంచన
చేయడం జరుగుతోం

నేతల

- ఓటేయరనుకున్న వారిపై అధికారుల ద్వారా జులుం
- నాగరాజుపేటలో పశువుల పాకలు తొలగించే యత్నం
- ప్రతిఘటించిన బాధిత మహిళలు, నచ్చిన వారికి ఓటేస్తామని స్పష్టీకరణ

క్ష రాజకీయం

:

ల మార్కెట్‌లో నిర్వ ారంలో రాజ్యసభ యిరెడ్డితో ఉత్సా ారన్న అక్కసుతో ఆ టౌన్ పోలీసులను మట ఉన్న ఇనుప కేశారు. ట్రాఫిక్‌కు ్నారని, కేసులు పెడ బెదిరించారు.

ద్రతా భావంతో.. ్ఫ రోడ్డులోని నాగ డి పశువుల పాకలు పొందుతున్న పాడి ర్టీ నేతలు జులుం షన్ అధికారులను ముద్ద ప్రాతిపదికన పాకలు తొలగించేం స్థానికులు గట్టిగా ాక ఆందోళనకు త చోటు చేసుకుంది. ్నికల నేపథ్యంలో జకీయాలు మొదల ంతో అసహనానికి రకాల కారణాలు ంపులకు గురి చేస్తు లంగా ఓటేయరన్న అధికార దర్పాన్ని ందలు, లపై దౌర్జన్యకాండకు దిగుతున్నారు.



కార్పొరేషన్ అధికారుల దుశ్చర్యను వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నాయకురాలు లక్ష్మీపార్వతికి వివరిస్తున్న నాగరాజుపేట మహిళలు

నాగరాజుపేటలో జరిగిందేంటంటే..

స్థానిక 30వ డివిజన్‌లోని వార్ఫ్‌రోడ్డులో గల నాగరాజుపేటలోని ఏటి కాలువగట్టుపై పశువుల పాకలు వేసుకుని కొన్నేళ్లుగా సుమారు 200 కుటుంబాలు జీవనోపాధిని పొందుతున్నాయి. అయితే, వీరంతా వైఎస్సార్‌సీపీకి అనుకూలంగా ఉండడంతో అధికార పార్టీ నేతలకు కంటగింపైంది. స్థానికంగా ఉన్న శ్రీలక్ష్మీ గణపతి ఆలయం స్టేజి నిర్మాణానికి రూ.5 లక్షల విరాళాలిస్తానని, అందుకు ప్రతీకగా ఎన్నికల్లో టీడీపీ ఓట్లేసి గెలిపించాలని ఆ పార్టీ నేతలు కోరారు. అయితే స్థానికులు అంగీకరించలేదు. విరాళానికి, ఓట్లకు సంబంధం లేదని, దానికి తాము వ్యతిరేకమని కరాఖండిగా చెప్పేశారు.

ఎప్పుడో ఏదో జరిగితే ఎన్నికల వేళే గుర్తొచ్చిందా?

దీంతో కన్నెర్రజేసిన టీడీపీ నేతలు పాడిరైతులపై అధికారులను ఎగదోశారు. వారి ఆజ్ఞతో హుటాహుటిన రంగంలోకి దిగిన అధికారులు కాలువపై ఉన్న పశువుల పాకలను తొలగించేందుకు సిద్ధమయ్యారు. ఈ పాకల కారణంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నారని, తక్షణమే తొలగించాలని ఆదేశించారు. దీనికి స్థానిక మహిళలు ససేమిరా అని అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి చర్యలను ప్రతిఘటించడమే కాక వారి తీరుపై దుమ్మెత్తిపోశారు. ఎప్పుడో ప్రమాదం జరిగిందని చెప్పి ఎన్నికల వేళ తొలగించడమేంటని నిలదీశారు. ఎవరెన్ని చేసినా పాకలు తొలగించే ప్రసక్తి లేదని, తమకు నచ్చిన పార్టీకి ఓటేస్తామని, టీడీపీ నేతల కుయుక్తులను సమష్టిగా తిప్పికొడతామని స్పష్టంగా చెప్పారు. దీంతో అధికారులు మారుమాట ఆడకుండా వెనుదిరిగారు. తర్వాత ప్రచారానికి వచ్చిన వైఎస్సార్ సీపీ నేతలకు నాగరాజుపేటవాసులు జరిగిన సంగతిని వివరించారు. వారికి తాము అండగా ఉంటామని నాయకులు భరోసా ఇచ్చారు.

కాగా రెండు రోజుల క్రితం జ్యోతుల మార్కెట్‌లో కూడా ఇదే తరహాలో జరిగింది. ఎన్నికల ప్రచారం నిర్వహించిన వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డితో మాట్లాడారన్న అక్కసుతో పోలీసులను పురమాయించి ఆ మరుసటి రోజున వ్యాపారుల దుకాణాల ముందున్న ఇనుప రాడ్లను పీకేశారు. ట్రాఫిక్‌కు ఆటంకం కలిగిస్తున్నందుకు కేసులు పెడతామని బెదిరింపులకు కూడా దిగారు.



అడుగడుగునా నిఘా

- రెండు బృందాలు ఏర్పాటు
- లెక్కలు తేల్చేది ఒకరు..
- ప్రచార సరళి పరిశీలించేది మరొకరు
- ప్రచారం వెంట వీడియో.. ఫొటోగ్రాఫర్లు

ప్రచారం జోరందు ...చార సరళిపై నిఘా ...ది. ప్రతిష్టాత్మకంగా ...్నికలు కావడంతో ...ుంచి పార్టీలు తాయి ...ాకు మించి ఖర్చులు ...ంది. దీనిపై ఎన్నికల కమిషన్ రెండు బృందాలను ఏర్పాటు చేసింది. ఒకటి ప్రచార సరళి పరిశీలించే ఫ్లయింగ్ స్క్వాడ్ కాగా, రెండోది ఎన్నికల ప్రచారానికి అవుతున్న ఖర్చును పరిశీలించే బృందం.

కాకినాడ కార్పొరేషన్‌లో మొత్తం 50 డివిజన్లు ఉండగా, 48 డివిజన్లకు మాత్రమే ఎన్నికలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ డివిజన్లను ఎనిమిది జోన్లుగా చేయగా, వాటికి నాలుగు చొప్పున నిఘా బృందాలను ఏర్పాటు చేశారు.

ప్రచార సరళి, లెక్కలు తేల్చే ఈ బృందం ఒక్కొక్క దానికి డీఈఈ, ఎంపీడీవో అధికారిని ఇన్‌ఛార్జిలుగా నియమించారు. బృందంలో సభ్యులు ఆయా పార్టీలు డివిజన్లలో చేస్తున్న ప్రచారాన్ని వీడియోలు తీయడం, ఫొటోలు తీయడం చేస్తున్నారు. వీటి ఆధారంగా ప్రచార సరళి, అవుతున్న ఖర్చును అంచనా వేస్తున్నారు. ఎక్కడైనా ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా నగదు, మద్యం, ఇతర బహుమతులు అందజేస్తున్నారా? ఎవరైనా ఘర్షణలకు, కొట్లాటలకు దిగుతున్నారా? అనే దానిపై నిఘా పెట్టారు. పోలింగ్ ముగిసే వరకు ఈ నిఘా ఉండనుంది. పోలింగ్ రోజున మరిన్ని వీడియోలు, ఫొటోగ్రాఫర్లను వినియోగించున్నారు. బూత్‌ల వద్ద సీసీ కెమెరాలు, వీడియో కెమెరాలతో నిఘా పెట్టనున్నారు. అత్యంత సమస్యాత్మక ప్రాంతాల్లో బూత్‌ల వద్ద నిఘాతోపాటు భద్రతను మంత పెంచనున్నారు. వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని పర్యవేక్షించనున్నారు.

నిఘాకు దొరక్కుండా...

ఇంత నిఘా ఉన్నా అధికార టీడీపీ నేతల ప్రచారం నిబంధనలు తోసిరాజన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. కిరాయికి తీసుకువస్తున్న కూలీలు, కార్మికులకు రాత్రి వేళల్లో బహిరంగంగా నగదు, మద్యం పంపిణీ చేస్తున్నా నిఘాకు దొరక్కపోవడం ఇక్కడ విశేషం.

కేసులు, ప్రలోభాలతో విజయాన్ని ఆపలేరు

- మేయర్‌పీఠం వైఎస్సార్‌సీపీదే
- పార్టీ నేతలు కన్నబాబు, ద్వారంపూడి, సునీల్, శశిధర్



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్‌ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు. చిత్రంలో కాకినాడ పార్లమెంట్ కో–ఆర్డినేటర్ చలమలశెట్టి సునీల్, సిటీ కో–ఆర్డినేటర్లు ముత్తా శశిధర్, చంద్రశేఖర్‌రెడ్డి

కాకినాడ : తప్పుడు కేసులు, బెదిరింపులు, ప్రలోభాలతో కార్పొరేషన్ ఎన్నికల్లో తమ పార్టీ విజయాన్ని అధికార తెలుగుదేశం పార్టీ ఆపలేదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు పేర్కొన్నారు. ఎన్ని కుతంత్రాలు పన్నినా కాకినాడ మేయర్ పీఠాన్ని వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంటుందన్నారు. పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు మెప్మా సిబ్బందిని వినియోగిస్తున్నారని ఆరోపించారు. వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సానుభూతిపరులను పోలీస్‌స్టేషన్లకు పిలిపించి బెదిరింపులకు పాల్పడుతున్నారని, ఇటువంటి పద్ధతి మానుకోవాలని కన్నబాబు హెచ్చరించారు. కాకినాడ పార్లమెంట్ కో–ఆర్డినేటర్ చలమలశెట్టి సునీల్ మాట్లాడుతూ రుణమాఫీ, నిరుద్యోగ భృతి, ఉద్యోగ అవకాశాలు సహా ఏ ఒక్క హామీని అమలు చేయని తెలుగుదేశం ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర అసంతృప్తిగా ఉన్నారన్నారు. మాజీ ఎమ్మెల్యే, కాకినాడ సిటీ కో–ఆర్డినేటర్ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ మహానేత వైఎస్ అమలు చేసిన పథకాలు, చంద్రబాబు వైఫల్యాలే తమ విజయానికి బాటలు వేస్తాయన్నారు.కాకినాడ సిటీ కో–ఆర్డినేటర్ ముత్తా శశిధర్ మాట్లాడుతూ ఎన్నికలు జరిపే ధైర్యం లేక ముఖం చాటేసిన టీడీపీ న్యాయస్థానం జోక్యంతో కార్పొరేషన్ ఎన్నికలకు సిద్ధమైందన్నారు.

స్వతంత్రులూ వైదొలగండి

కార్పొరేషన్ ఎన్నికల్లో టిక్కెట్ దక్కక స్వతంత్ర అభ్యర్థులుగా రంగంలోకి దిగిన పార్టీ సానుభూతిపరులు పార్టీ అభ్యర్థులకు మద్దతు పలకాలని జిల్లా అధ్యక్షుడు కన్నబాబు, పార్లమెంట్ కో–ఆర్డినేటర్ చలమలశెట్టి సునీల్, సిటీ కో–ఆర్డినేటర్లు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, ముత్తా శశిధర్ కోరారు. టిక్కెట్ ఆశించిన అభ్యర్థులు పార్టీ క్రమశిక్షణకు బద్ధులై తక్షణమే పోటీ నుంచి వైదొలగాలని విజ్ఞప్తి చేశారు. అనేక కోణాల్లో ఆలోచించి, సర్వేలు చేసి, పార్టీ ఎంపిక చేసిన అభ్యర్థులకు సహకరించాలని వీరు విజ్ఞప్తి చేశారు.

టీడీపీ వెంటే జనం

జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కళావెంకటరావు

భానుగుడి(కాకినాడ): వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్‌మోహనరెడ్డివి హత్యారాజకీయాలని, వాటికి నంద్యాల ప్రజలు ప్రజాక్షేత్రంలో బుద్ధి చెబుతారని బుధవారం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కళా వెంకట్రావు విలేకరుల సమావేశంలో అన్నారు. కాకినాడ స్మార్ట్‌సిటీ, వందల కోట్లలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు టీడీపీ వెంట నడుస్తున్నారన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి పాల్గొన్నారు.

అభివృద్ధికి పట్టం కట్టాలి...

కాకినాడ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టాలని టీడీపీ ఎంపీ రామ్మోహన్‌నాయుడు జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే అంబికా కృష్ణ మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసే యోచనలో ప్రభుత్వం ఉందన్నారు. సమావేశంలో ఎంపీ అవంతిశ్రీనివాస్, జిల్లా టీడీపీ అధ్యక్షుడు నామ నరాంబాబు పాల్గొన్నారు.

అభ్యర్థుల వ్యయం అంశంపై స్పష్టత

కాకినాడ సిటీ : కార్పొరేషన్ ఎన్నికల ప్రక్రియలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు నిర్వహించే ప్రచారాలకు జరిపే ఖర్చులపై స్పష్టతనిస్తూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ వివరణాత్మక సూచనలు జారీ చేసిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కార్తికేయ మిశ్రా తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాజకీయ పార్టీలు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాల్లో సాధారణ ప్రచారం కోసం పార్టీ నాయకుల ఫొటోలు, సందేశాలతో ముద్రించిన, రికార్డు చేసిన ప్రచార సామాగ్రి కోసం జరిపే వ్యయాన్ని పార్టీ ఎన్నికల వ్యయం ఖాతాకు జమ చేస్తారన్నారు. ప్రచార సామాగ్రిలో అభ్యర్థి ఫొటో లేనిపక్షంలో తనకు ఓటు వేయాలని ఓటర్లకు చేసిన విజ్ఞప్తి ఎక్కడైనా పొందుపరిస్తే ఆ ప్రచార సామాగ్రి ఖర్చు అభ్యర్థి ఖాతాకు జమ అవుతుందన్నారు. పోస్టర్లు, బ్యానర్లు, జెండాలు, స్టిక్కర్లు తదితర ప్రచార సామాగ్రిలో పార్టీ నాయకుల ఫొటోలు, విజ్ఞప్తులు మాత్రమే ఉంటే వాటికయ్యే ఖర్చు అభ్యర్థి ఖాతాకు జమకాదని తెలిపారు. వాటిలో ఎక్కడైనా అభ్యర్థి ఫొటో, విజ్ఞప్తి ప్రస్తావిస్తే అభ్యర్థి ఖాతాకు జమ చేస్తారన్నారు.

అధికారుల పనితీరుపై కలెక్టర్ ఆగ్రహం

- తీరు మారకుంటే చర్యలు తప్పవని హెచ్చరిక
- మరో 10 వేల మందికి 'ఉపాధి' కల్పించాలి
- నాలుగు విలీన మండలాల అధికారులతో సమీక్ష

నెల్లిపాక (రంపచోడవరం) : అభివృద్ధి పనుల్లో పురోగతి లోపించిందని, అన్ని శాఖలూ లక్ష్యానికి చేరువలో లేవని, తీరు మార్చుకోకుంటే చర్యలు తప్పవని కలెక్టర్ కార్తికేయ మిశ్రా అధికారులను హెచ్చరించారు. నాలుగు విలీన మండలాల అధికారులతో సమీక్షా సమావేశాన్ని ఎటపాక ఆర్డీఓ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఉపాధి హామీ, ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకాలు, పురుషోత్తపట్నం భూవివాదం, ట్రైకార్ రుణాలకు లబ్ధిదారుల ఎంపిక తదితర అంశాలపై సమీక్ష నిర్వహించిన అనంతరం కలెక్టర్ అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.సెప్టెంబర్ 15 నాటికి నిర్దేశిత లక్ష్యాలను పూర్తిచేయకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. సేద్యపు నీటిగుంతల తవ్వకం పనుల తీరు బాగాలేదంటూ చింతూరు ఎంపీడీఓ వెంకటరత్నంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎటపాక మండలంలో ట్రైకార్ రుణాలు ఎంతమందికి ఇచ్చారని ఎంపీడీఓ రఘు రామారావును ప్రశ్నించారు. అసలు ట్రైకార్ రుణాలపై అవగాహన ఉందా? లేదా ?'అంటూ అసహనం వ్యక్తం చేశారు. ట్రైకార్ రుణాల బాధ్యతలను ఏపీఓకు అప్పగించాలని జేసీని ఆదేశించారు. నాలుగు మండలాల్లో 27 అంగన్‌వాడీ భవనాలు అసంపూర్తిగా ఉన్నాయని, వాటిని సెప్టెంబర్ 10వ తేదీ నాటికి పూర్తిచేయాలని ఆదేశించారు.

గృహనిర్మాణాల్లో జాప్యమెందుకు?

ఎన్టీఆర్ గృహాల నిర్మాణంలో జాప్యం ఎందుకు జరుగుతోందని కలెక్టర్ ప్రశ్నించారు.సెప్టెంబర్ 15 నాటికి 200 గృహా లు బీఎల్ లెవల్‌లో ఉండాలని ఆదేశించారు. ఎటపాక ఐసీడీఎస్ సిబ్బంది కూనవరం అంగన్‌వాడీ ప్రాజెక్ట్‌లో కలిసి ఉన్నందున, వారందరినీ ఎటపాక ఐసీ డీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోకి తేవాలని చింతూరు ఐటీడీఏ పీఓ చినబాబు సమావేశంలో కలెక్టర్‌ను కోరారు. జేసీ మల్లికార్జున, చింతూరు ఐటీడీఏ పీఓ గుగ్గిలి చినబాబు, ఎటపాక ఆర్డీవో ఎల్లారమ్మ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో భారీగా చేరికలు

బీజేపీ నుంచి పెద్ద ఎత్తున మహిళలు చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన కాకినాడ భానుగుడి ఆటో యూనియన్, గొడారిగుంట రజక సంఘ అధ్యక్షుడు శీలపోతురాజు తదితరులు



బీజేపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిన కందుల కనకదుర్గమ్మ, ఆమె మద్దతుదారులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న విజయసాయిరెడ్డి తదితరులు

కాకినాడ : కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల విజయం కోసం ప్రతి ఒక్కరూ కష్టించి పనిచేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.విజయసాయి రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో 48,49 డివిజన్లకు చెందిన పలువురు పెద్ద ఎత్తున వైఎస్సార్ సీపీలో చేరారు. భారతీయ జనతా పార్టీ మహిళా విభాగంలో క్రియాశీలకంగా పనిచేస్తున్నకందుల కనకదుర్గమ్మ, ఆమె భర్త రవి సుమారు 150 మంది మహిళలతో పార్టీలో చేరేందుకు ముదుకు వచ్చారు. వీరికి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.విజయసాయిరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రజక సంఘ అధ్యక్షుడు, రజక సంఘ, భానుగుడి ఆటో యూనియన్ అధ్యక్షుడు శీల పోతురాజు కూడా పలువురు మద్దతుదారులతో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ రానున్న ఐదు రోజుల్లో పార్టీ విజయమే లక్ష్యంగా శక్తివంచన లేకుండా కృషి చేయాలని పార్టీలో చేరిన వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు, కాకినాడ పార్లమెంట్ కో–ఆర్డినేటర్ చలమలశెట్టి సునీల్, సిటీ కో–ఆర్డినేటర్‌లు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, ముత్తా శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

చక్కదనం కాదు.. సొంత లెక్కే ముఖ్యం..

▶ మూడో పేజీ తరువాయి

కంపెనీకి పనులు అప్పగించాలని అధికారులపై ఒత్తిళ్లు తెచ్చారు. బిడ్ దాఖలు చేసిన కంపెనీల్లో ఒక దానిని ఎంపిక చేయడంతో చక్రం తిప్పారు. దీంతో రెండో సంస్థ కోర్టును ఆశ్రయించగా కోర్టు ఉత్తర్వులతో పనులు నిలిచిపోయాయి.

రూ.1212 కోట్ల పనులకు పీఎంసీ అంచనాలు

స్మార్ట్‌సిటీకి సంబంధించి పీఎంసీ రూ.1212 కోట్లతో వివిధ పనులకు అంచనాలను రూపొందించి, 2016లో జాతీయస్థాయిలో బిడ్‌లను ఆహ్వానించింది. ఆర్‌వీ అసోసియేట్స్, వాడియా కంపెనీలు బిడ్‌లో పాల్గొన్నాయి. స్థానిక ఎమ్మెల్యే, మంత్రుల ఆశీస్సులు ఉన్న ఆర్‌వీ అసోసియేట్స్‌కు టెండర్ దక్కేలా చక్రం తిప్పారు. దీంతో వాడియా కంపెనీ అర్హత లేని ఆర్‌వీ సంస్థకు పనుల అప్పగించారని కోర్టును ఆశ్రయించచగా స్టే ఇవ్వడంతో పనులకు బ్రేక్ పడింది. దీనిపై పీఎంసీ కోర్టును ఆశ్రయించగా మొదటి బిడ్‌ను రద్దు చేసి, మళ్లీ టెండర్లు పిలవాలని ఆదేశించింది.

2 శాతం నిధులు కూడా వెచ్చించలేదు..

ఏటా రూ.393 కోట్లు నిధులు వచ్చే స్మార్ట్‌సిటీలో ఏడాదిన్నరలో జరిగిన పనులు నామమాత్రం. 2016 నుంచి 2017 జూలై వరకు చేసిన పనుల విలువ రూ.5.23 కోట్లు. మంజూరైన మొత్తంలో 2 శాతంతో కూడా పనులు పూర్తి చేయలేదు. ఇలా జరగడానికి ప్రధాన కారణం అధికార పార్టీకి చెందిన నేతల జోక్యమని స్థానికులు బహిరంగంగానే విమర్శలు గుప్పిస్తున్నారు.



వార్ఫ్ రోడ్డు మధ్యలో పెద్ద గొయ్యి పడడంతో ప్రమాద హెచ్చరికగా ఆ గోతిలో ఉంచిన కర్ర

ఇదీ ప్రస్తుత పరిస్థితి...

పీఎంసీ తయారు చేసిన పనుల అంచనాలు	రూ.1212 కోట్లు.
పనులు పూర్తి చేసిన మొత్తం	రూ.5.23 కోట్లు
పనులు జరుగుతున్నవి	: రూ.102.89 కోట్లు
పరిపాలన అనుమతుల జారీ	: రూ.63.75 కోట్లు
టెండర్ల పరిశీలనలో ఉన్నవి	: రూ.103 కోట్లు
రెండవసారి టెండర్లు పిలిచినవి	: రూ.357.81 కోట్లు
టెండర్లు పిలవాల్సిన పనులు	: రూ.397.03 కోట్లు
డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్)	: రూ.176 కోట్లు

స్మార్ట్‌సిటీ పనుల్లో రాజకీయ జోక్యం

కాకినాడను అభివృద్ధి చేసేందుకు కేంద్రం స్మార్ట్‌సిటీకి ఎంపిక చేసింది. నిధులు కోట్లలో వచ్చిన పనులు జరగలేదు. అభివృద్ధి పనుల్లో రాజకీయ జోక్యం ఉండకూడదు. ఇలా జరిగితే 2020కు పనులు పూర్తి చేయలేరు.

– వేంకటేశ్వరరావు, విశ్రాంత ఉద్యోగి, కాకినాడ

వర్షం పడితే మునకే

మురుగునీటి పారుదల వ్యవస్థ బాగోలేదు. వర్షం పడితే రహదారులు మురుగునీటితో నిండిపోతున్నాయి. సరైన డ్రైనేజీలు లేవు. అవుట్‌లెట్ లేక నీరు నిలిచిపోతుంది. స్మార్ట్‌సిటీలో ఇలా ఉంటుందని అనుకోలేదు.

– సత్యనారాయణ, ప్రైవేటు ఉద్యోగి, కాకినాడ

అవకాశమివ్వండి..అద్భుతం చేస్తాం

- వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి
- పలు డివిజన్‌లలో విస్తృత ప్రచారం



కాకినాడ దుమ్ములపేటలో మత్స్యకారులనుద్దేశించి మాట్లాడుతున్న విజయసాయిరెడ్డి, చిత్రంలో మోపిదేవి తదితరులు

కాకినాడ సిటీ/రూరల్/కల్చరల్ : నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు వైఎస్సార్ సీపీకి ఒక్క అవకాశం ఇవ్వాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు వి.విజయసాయిరెడ్డి కోరారు. బుధవారం ఉదయం ఆయన దుమ్ముల పేట, రాజీవ్ గృహకల్ప సముదాయాల్లో విస్తృత ప్రచారం నిర్వహించి 10, 11 డివిజన్‌ల అభ్యర్థులు దాసరి సూర్యనారాయణమ్మ, మెర్ల వరలక్ష్మిలను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. 6వ డివిజన్ పరిధిలోని మరిడమ్మ వీధిలో పార్టీ అభ్యర్థి అమలదాసు చిరంజీవి మద్దతుగా.. 7వ డివిజన్ పరిధిలోని రేచర్లపేటలో పార్టీ అభ్యర్థి నరుకుర్తి భ్రమరాంబకు మద్దతుగా, మూడో డివిజన్ గొడారిగుంటలో పార్టీ అభ్యర్థి గుర్రాల వెంకటేష్ (స్టీఫెన్)కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. మాజీ మంత్రులు ముత్తా గోపాలకృష్ణ, మోపిదేవి వెంకటరమణ, పార్లమెంట్ నియోజకవర్గ పార్టీ కో–ఆర్డినేటర్ చలమలశెట్టి సునీల్, మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, సిటీ కో ఆర్డినేటర్ ముత్తా శశిధర్, సినీనటుడు విజయచందర్‌లతో కలిసి విజయసాయిరెడ్డి ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంచారు.

ప్రతి సమస్యనూ పరిష్కరిస్తాం..

ఎటు చూసినా అస్తవ్యస్తమైన మురుగు కాలువలు కనిపిస్తున్నాయని, దోమలు, పందులు పెరిగి, వ్యాధులు ప్రబలే పరిస్థితులు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యనూ పరిష్కరించగలమని హామీ ఇచ్చారు. పోర్టులో ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలని సంబంధిత కేంద్ర మంత్రికి ఇప్పటికే విన్నవించామని, పార్లమెంట్‌లో కూడా ఈ అంశాన్ని లేవనెత్తి ఉద్యోగావకాశాలు మెరుగుపర్చేలా కృషి చేస్తానన్నారు. ముత్తా గోపాలకృష్ణ, మోపిదేవి వెంకటరమణలు మాట్లాడుతూ గతంలో జరిగిన అభివృద్ధే తప్ప ఈ మూడున్నరేళ్లలో ఏ అభివృద్ధి జరగలేదన్నారు. చలమలశెట్టి సునీల్ మాట్లాడుతూ ఎన్నో హామీలిచ్చి మోసగించిన టీడీపీ ప్రభుత్వానికి ఓటుద్వారా తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి రావూరి వెంకటేశ్వరరావు, గోపాలపురం నియోజకవర్గ కన్వీనర్ తలారి వెంకటరావు, ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.నాగార్జున, పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొల్లి నిర్మలాకుమారి, రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి బూషి వినీత, రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి ఆరుమంచి రమేష్, పార్టీ నాయకులు జక్కంపూడి కిరణ్, విజయ్‌చందర్, కుమార్‌పాల్గొన్నారు.



7వ డివిజన్ అభ్యర్థి నురికుర్తి భ్రమరాంబ ప్రచారంలో పాల్గొన్న ఎంపీ విజయసాయిరెడ్డి, మాజీ మంత్రి ముత్తా గోపాలకృష్ణ తదితరులు

ఓటమి భీతితో కుట్రలబాట

▶ మూడో పేజీ తరువాయి

తెరతీస్తున్నారు. నేరుగా ప్రజల్లోకి వెళ్ళి.. వైఎస్సార్ సీపీకి ఓట్లు వేస్తే ఇళ్ళు రావని, పింఛన్లు రద్దు చేస్తామని బెదిరించినా ఫలితం లేకపోవడంతో నేరుగా ఆ పార్టీ నేతలనే లక్ష్యంగా చేసుకుంటున్నారు. వారిపై బురదజల్లడం, తప్పుడు కేసులు పెట్టి ప్రజల్లో చులకన చేసేందుకు కుట్ర పన్నుతున్నారు. ఇందుకు పోలీసువ్యవస్థను వాడుకుంటున్న తీరును చూసి జనం ముక్కున వేలేసుకుంటున్నారు.

జనాన్ని ప్రభావితం చేయాలన్న దుర్బుద్ధితోనే..

వైఎస్సార్ సీపీ అభ్యర్థుల విజయం కోసం చురుగ్గా పని చేస్తున్న కొందరు యువకులను టీడీపీ నేతలు లక్ష్యంగా చేసుకున్నారు.వారిని ఏదో ఒక కేసులో ఇరికించేందుకు కుట్ర పన్నారు. దీని ద్వారా ఆ డివిజన్లతో పాటు ఆ ప్రభావం నగరమంతా పడుతుందని, ఎన్నికల్ని అనుకూలంగా మల్చుకోవచ్చన్న దుర్బుద్ధితో పావులు కదిపారు. వారి ప్రోద్బలంతోనే పోలీసులు.. క్రికెట్ బెట్టింగ్ చేస్తున్నారంటూ ఆ యువకుల్ని అదుపులోకి తీసుకున్నారు. వీరంతా మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ సిటీ కోఆర్డినేటర్ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి అనుచరులని వారి అనుకూల మీడియాలకు లీకులిచ్చారు.

ద్వారంపూడే లక్ష్యంగా..

కాకినాడ రాజకీయాల్లో చురుకైన పాత్ర వహిస్తున్నప్పటి నుంచీ గత పాతికేళ్ళుగా ఇక్కడి మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో టీడీపీకి అడ్రస్ లేకుండా చేసిన ద్వారంపూడిని టీడీపీ నేతలు లక్ష్యంగా చేసుకున్నారు. బెట్టింగ్ కేసులో అదుపులోకి తీసుకున్న యువకులు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలని, ద్వారంపూడి అనుచరులన్న ప్రచారం వెనకున్నది కుటిల రాజకీయమేనని విశ్లేషకులంటున్నారు. టీడీపీ ఆవిర్భవించాక.. ఒకే ఒక్కసారి 1987లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో జ్యోతుల సీతారామమూర్తి చైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఆ తరువాత 1995, 2000లో జరిగిన ఎన్నికల్లో టీడీపీకి పరాభవం తప్పలేదు. 2005లో నగరపాలక సంస్థ తొలి ఎన్నికల్లో 50 డివిజన్లకు టీడీపీ కేవలం 15 స్థానాలకే పరి మితమైంది. ఇలా పాతికేళ్ళుగా ఎదురీదుతున్న టీడీపీ ప్రస్తుత ఎన్నికల్లో కూడా గత చరిత్ర పునరావృతమయ్యే పరిస్థితితోనే ఈ కుతంత్రాలకు పాల్పడుతుందని రాజకీయ పరిశీలకులంటున్నారు.

షుగర్ గ్రేజ్‌లో అధిక పోషకాలు



షుగర్ గ్రేజ్ జొన్న రకం గడ్డి

- పశుగ్రాసం కొరత అధిగమించవచ్చు
- పాల దిగుబడి పెరుగుతుంది

రామచంద్రపురం రూరల్ :

సంకరజాతి జొన్న రకానికి చెందిన 'షుగర్ గ్రేజ్' గడ్డిలో పశువులకు అవసరమైన ఎన్నో పోషకాలు ఉన్నాయని రామచంద్రపురం పశువైద్యాధికారిణి డాక్టర్ అడబాల నాగశ్రావణి తెలిపారు. నీటి వసతి ఉన్న రైతులు కొంత విస్తీర్ణంలో సాగు చేసి గడ్డి కొరతను అధిగమించవచ్చంటున్నారు.

పాల దిగుబడి పెరుగుతుంది

సంకరజాతి జొన్న విత్తనాలు విత్తుకుంటే చెరకు మాదిరిగా తియ్యగా రుచికరమైన పశుగ్రాసం లభిస్తుంది. ఈ గడ్డి మేపడం వల్ల అత్యధిక పాల దిగుబడితో పాటు పాలలో వెన్న శాతం ఎక్కువగా ఉంటుంది. ఒక కిలో విత్తనం ఖరీదు రూ. 337. గతంలో పశుశాఖ తరపున 75 శాతం సబ్సిడీ పోను రైతుకు కిలో రూ. 84.25కు పంపిణీ చేశారు. ఎకరాకు 40 టన్నుల వరకు గడ్డి లభిస్తుంది. విత్తుకున్న 45 నుంచి 50 రోజులకు మొదటి కోతకు వస్తుంది. కోత తరువాత ఎరువులు, నీటి తడులు ఇస్తే రెండు, మూడో విడతల్లో కూడా గడ్డి లభిస్తుంది.

నేలలు, విత్తడం

ఆమ్ల, క్షార లక్షణాలు కలిగిన నేలలు మినహా తక్కిన అన్ని రకాల నేలల్లో సాగు చేయవచ్చు. తేలిక నేలల్లో 5 నుంచి 7 రోజులు, బరువు నేలల్లో 7 నుంచి 10 రోజుల కొకసారి నీటి తడి ఇస్తే సరిపోతుంది. షుగర్ గ్రేజ్ వేరు వ్యవస్థ బాగా అభివృద్ధి చెంది ఆరోగ్యకరమైన పిలకలు వచ్చే పశుగ్రాస పంటకు ఎకరాకు 5 కిలోలు విత్తనం అవసరం. విత్తనాన్ని రెండు నుంచి మూడు సెంటీమీటర్లు లోతులో విత్తి మట్టి కప్పాలి. చాలు నుంచి చాలుకు 30 సెంటీమీటర్లు దూరం, మొక్కకు మొక్కకు మధ్య 25 సెంటీమీటర్లు ఉండేలా విత్తుకోవాలి. సాళ్ల పద్ధతిలో విత్తుకుంటే నీటి తడులు, కోతకు, ఎరువులు వేయడానికి అనువుగా ఉంటుంది. ఫిబ్రవరి నుంచి ఏప్రిల్ వరకు, అలాగే మే నుంచి ఆగస్టు నెలల మధ్య విత్తుకోవాలి.

ఎరువులు, సస్య రక్షణ

భూసార పరీక్ష ఆధారంగా ఎరువులు వేయాలి. హెక్టారుకు 10 నుంచి 15 టన్నుల పశువుల ఎరువు వాడితే మంచి దిగుబడి వస్తుంది. సాధారణంగా 60 కిలోల నత్రజని, భాస్వరం 40 కిలోలు హెక్టార్‌కు వేసుకోవాలి.

కలుపు నివారణ



అధిక దిగుబడికి కలుపు నివారణ ముఖ్యం. ఎకరాకు ఒక కిలో అట్రాజన్ కలుపు మందు పిచికారీ చేసుకోవాలి. కాండం, మొవ్వ తొలుచు పురుగు నివారణకు పొరడాన్ 4–జి గుళికలు ఎకరాకు 8 కిలోలు మొదటి దపా నీటి తడిలో వేయాలి. 40 నుంచి 50 రోజుల లోపు మొదటి కోత కోయాలి. అనంతరం ఎరువులు, నీటి తడులు ఇవ్వడం ద్వారా రెండో కోత తీసుకోవచ్చు. సైలేజ్ గడ్డి(పాతర గడ్డి)గా తయారు చేసుకోవాలంటే 75 నుంచి 80 రోజుల మధ్య కోయాలి.

డాక్టర్ అడబాల నాగశ్రావణి,
పశు వైద్యాధికారిణి, రామచంద్రపురం

అవినీతిలో ప్రథమం..

అభివృద్ధిలో అధమం..

- అసమర్థ టీడీపీకి ఎన్నికల్లో బుద్ధి చెప్పండి
- వైఎస్సార్ సీపీ సీజీసీ సభ్యురాలు జక్కంపూడి



మాట్లాడుతున్న జక్కంపూడి విజయలక్ష్మి

కాకినాడ : రాష్ట్రాన్ని అవినీతిలో అగ్రస్థానంలో, అభివృద్ధిలో అధమస్థానంలో నిలిపిన టీడీపీకి కార్పొరేషన్ ఎన్నికల్లో ఓటర్లు తగిన బుద్ధి చెప్పాలని వైఎస్సార్‌సీపీ సీజీసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి విజ్ఞప్తి చేశారు. స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత మూడున్నరేళ్ళలో కాకినాడ అభివృద్ధికి ఏం చేశారని నిలదీశారు. స్మార్ట్‌సిటీకి ఎంపికవడంతో వచ్చిన రూ.393 కోట్ల నిధులను వినియోగించడంలో పాలకులు ఘోరంగా విఫలమయ్యారన్నారు. కనీసం డంపింగ్‌యార్డును కూడా సమకూర్చలేని ప్రజాప్రతినిధులు ఏ ముఖం పెట్టుకుని కార్పొరేషన్ ఎన్నికల్లో గెలిపించమని అడుగుతున్నారని నిలదీశారు. కాకినాడ ప్రజల మంచినీటి అవసరాలను తీర్చేందుకు రూ.180 కోట్లతో ప్రతిపాదించిన ఏపీఎండీపీ పథకాన్ని కూడా సద్వినియోగం చేసుకోలేకపోయిన అసమర్థులని ఆక్షేపించారు. అన్నీ ఉన్నా ఆవ ట్యాంక్ భూసేకరణలో ఎమ్మెల్యేలు ఘోరంగా విఫలం కావడంతో పథకం అందుబాటులో ఉన్నా ప్రయోజనం లేకపోయిందన్నారు. టీడీపీ హయాంలో ఏ ఒక్క సామాజికవర్గం సంతృప్తికరంగా లేదన్నారు. కాపు కులస్తులను ఎన్నో ఇబ్బందులకు గురి చేస్తున్న ఈ ప్రభుత్వానికి కార్పొరేషన్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి వైఎస్సార్ సీపీని గెలిపించాలని కోరారు. సమావేశంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి అత్తిలి సీతారామస్వామి, మండపేట కో ఆర్డినేటర్ వేగుళ్ళ లీలాకృష్ణ, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు అనంత ఉదయభాస్కర్, జెడ్పీ మాజీ చైర్మన్ చెల్లు బోయిన వేణు పాల్గొన్నారు.

రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు చర్యలు

– రాష్ట్ర మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ ఇస్రార్ అహ్మద్



ఆల్కాట్‌తోట(రాజమహేంద్రవరం సిటీ) : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎలక్ట్రానిక్ నేషనల్ అగ్రికల్చర్ మార్కెటింగ్ పథకంలో రాష్ట్రంలో 22 మార్కెట్ యార్డులకు స్థానం కల్పించినట్లు రాష్ట్ర మార్కెటింగ్‌శాఖ డైరెక్టర్ ఇస్రార్ అహ్మద్ వెల్లడించారు. సుబాబుల్ కలపకు గిట్టుబాటు ధర కల్పించేలా రాజమహేంద్రవరంలోని పేపరు మిల్లు యాజమాన్యంతో చర్చించేందుకు వచ్చిన ఆయన రాజమహేంద్రవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈనాం పథకంలో దళారుల ప్రమేయం లేకుండా రైతులే నేరుగా తమ పంటలను విక్రయించుకోవచ్చని, ఆన్‌లైన్ ద్వారా సొమ్ములు చెల్లించేలా చర్యలు తీసుకుంటామన్నారు. కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలో సుమారు మూడు లక్షల ఎకరాల్లో సుబాబుల్ కలప సాగు చేస్తున్నారని, ఇంటర్నేషనల్ పేపరు మిల్లు రోజుకు రెండు వేల టన్నులు కొనుగోలు చేస్తుందన్నారు. నందిగామ, జగ్గయ్యపేట, కంచికర్ల మార్కెట్ కమిటీల ద్వారా ఈ కలపను కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతులకు టన్నుకు ప్రస్తుతం రూ.3300 చెల్లిస్తున్నారన్నారు. ధరను మరింత పెంచేలా యాజమాన్యాన్ని ఒప్పించేందుకు ప్రతినిధుల బృందంతో వచ్చినట్లు తెలిపారు. విజిలెన్స్ జేడీ రాజశేఖర్, విశాఖ, విజయవాడ జేడీలు శ్రీనివాసరావు, రామాంజనేయులు, డిప్యూటీ డైరెక్టర్లు దాస్, సుధాకర్, అసిస్టెంట్ డైరెక్టర్ కిశోర్‌కుమార్, రాజమహేంద్రవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి ఎన్ఆర్‌జి.చౌదరి, రైతుబజార్ల సీఈవో రామచంద్రరావు పాల్గొన్నారు.

పనుల జాప్యంపై కలెక్టర్ ఆగ్రహం

- నిర్దేశిత వ్యవధిలో పనులు పూర్తి చేయాలి
- రంపచోడవరంలో జిల్లా స్థాయి సమీక్ష సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కార్తికేయమిశ్రా

రంపచోడవరం : గిరిజన సంక్షేమ శాఖ ఇంజినీరింగ్ అధికారులు నిర్దేశిత వ్యవధిలో పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కార్తికేయమిశ్రా అధికారులను ఆదేశించారు. ఇంజినీరింగ్ పనుల జాప్యాన్ని రికార్డుల ఆధారంగా గుర్తించి అసంతృప్తిని వ్యక్తం చేశారు. రంపచోడవరం ఐటీడీఏ సమావేశపు హాల్‌లో బుధవారం వివిధ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అభివృద్ధి కార్యక్రమాల అమలులో వెనుకబడిన అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిర్మాణ పనులు పెండింగ్‌లో లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. వ్యవసాయ పాలిటెక్నిక్, గ్రీన్‌ఫీల్డు స్టేడియం నిర్మాణ పనుల త్వరతిగతిన జరిగేలా చూడాలన్నారు. మొత్తం 315 పనులు మంజూరయ్యాయని, టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని ఆదేశించారు. నిర్మాణ పనులు ప్రగతిపై సమీక్ష నిర్వహించాలని పీవో ఏఎస్ దినేష్‌కుమార్‌ను ఆదేశించారు. ఏజెన్సీ 11 మండలాల్లో 62 వేల మందికి ఉపాధి పనికల్పించాలని ఆదేశించారు. ఏపీడీ పనితీరు మెరుగుపర్చుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ భవన నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఉద్యానవన శాఖ ద్వారా నాటిన మొక్కలను ఆన్‌లైన్‌లో డేటా ఎంట్రీ చేయాలని ఆదేశించారు. ఎన్టీఆర్ గృహనిర్మాణాల ప్రగతి అసంతృప్తిని వ్యక్తం చేశారు. జియో ట్యాగింగ్‌ను పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు.

బంజరు భూముల్లో మొక్కలు నాటించాలి

మద్యం షాపు నిర్వహకులు నిబంధనలు పక్కాగా పాటించేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ బుధవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. అక్రమ ఇసుక రవాణాపై నిఘా ఉంచాలని, ఎక్కువ ధరకు ఇసుకు అమ్మితే టోల్ ఫ్రీ నెం.1100కు ఫిర్యాదు చేయాలని సూచించారు. కోస్తా తీరం వెంబడి ఖాళీగా ఉన్న బంజరు భూముల్లో మొక్కలు నాటి సంరక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. విలీన మండలాల్లో ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నట్లు సమాచారం వచ్చిందని, నిరోధానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ కార్తికేయమిశ్రా తెలిపారు. జాతీయ రహదారిపై రాజమహేంద్రవరం వద్ద నాలుగు ఫ్లై ఓవర్లు పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. వీటిని మంజూరు చేస్తూ అనుమతులు ఇవ్వాలని కోరారు. సమావేశంలో జేసీలు ఎ.మల్లికార్జున, జె.రాధాకృష్ణమూర్తి, ఐటీడీఏ పీవో దినేష్‌కుమార్, ఏఎస్పీ అడ్నాన్‌నయింఆస్మీ, హౌసింగ్ పీడీ ప్రసాద్, డ్వామా పీడీ రాజకుమారి, డీఆర్‌డీఏ పీడీ మల్లిబాబు, ఆర్డీవో ఎల్లారమ్మ, రామ్మోహనరావు, ఆర్‌అండ్‌బీ ఎస్ఈ జెఎస్ఎన్ మూర్తి, డీఎంహెచ్ఓ చంద్రయ్య, సీఈఓ కె పద్మ, ఆర్‌డబ్ల్యూఎస్ రాజేశ్వరరావు పాల్గొన్నారు.

13 అడుగుల ఎత్తు ఎదిగిన బెండ మొక్క



పి.గన్నవరం : సాధారణంగా బెండ మొక్కలు నాలుగు లేదా ఐదు అడుగుల ఎత్తు వరకూ ఎదుగుతాయి. ఇందుకు భిన్నంగా తూర్పు గోదావరి జిల్లా పి.గన్నవరంలో ఒక మొక్క ఏకంగా 13 అడుగుల ఎత్తుకు ఎదిగి అందరినీ ఆకర్షిస్తోంది. స్థానిక అంబేడ్కర్ కాలనీలో నివసిస్తున్న నాగాబత్తుల ఏడుకొండలు రెండు నెలల క్రితం ఇంటి పెరట్లో బెండ విత్తనాలను నాటారు. ఈ మొక్కల్లో ఒకటి అసాధారణంగా 13 అడుగుల ఎత్తుకు ఎదిగింది. దీనికి ఇప్పటికే 30 బెండ కాయలు కాశాయి. ఏ విధమైన ఎరువులు వేయకుండా ఈ మొక్కను పెంచినట్టు ఏడుకొండలు తెలిపారు. ఇది 20 అడుగుల ఎత్తు వరకూ ఎదిగే అవకాశం ఉందన్నారు. పెరటి మొక్కల పోషణను తన భార్య శకుంతల, కుమారులు రాహుల్ వర్మ, ప్రవీణ్ విశ్వనాథరాజు చూసుకుంటారని చెప్పారు. వారి పెరడు గతంలోనూ పలు విశేషాలకు వేదికైంది.గతంలో 11 అడుగుల పొడవైన పొట్లకాయలు, రెండు కిలోల బరువైన బీర కాయలు కాశాయి. ఒక టమాటా మొక్క 11 అడుగుల ఎత్తు పెరిగింది.

నిలిచిన జల విద్యుత్తు కేంద్ర మట్టిపనులు

దేవీపట్నం (రంపచోడవరం) : దేవీపట్నం మండలం అంగుళూరు పోశమ్మ గండి మధ్యలో కొండపై పోలవరం ప్రాజెక్టు జలవిద్యుత్తు కేంద్రం భూమి చదును పనులు నిలిచిపోయాయి. ఈ పనులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు సంస్థకు చెందిన సిబ్బందికి మూడు నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో పనులు నిలిపివేశారు. జలవిద్యుత్తు కేంద్రం మట్టిపనులు గత మే నెలకు పూర్తికావాల్సి ఉండగా ఇప్పటివరకూ పూర్తికాలేదు. వేగవంతంగా పనులు పూర్తిచేయాలని ప్రభుత్వం ఆదేశించినా పనులు జరగడంలేదు. దీనికి తోడు సిబ్బంది జీతాల కారణంగా పనులు పూర్తిగా నిలిచిపోవడంతో అయోమయ పరిస్థితి నెలకొంది. రెండు మాసాల క్రితం డ్యాం డిజైన్ ఎక్స్‌ఫర్ట్స్ కమిటీ బృందం ఈ ప్రాంతాన్ని సందర్శించి పనులు వేగవంతంగా చేయాలని అధికారులను ఆదేశించింది. ఈ విషయమై ఇరిగేషన్ ఈఈ కుమార్‌ను వివరణ కోరగా కాంట్రాక్ట్ సంస్థ అధికారులతో మాట్లాడి పనులు పునరుద్ధరణకు చర్యలు చేపడతామన్నారు.

ఏడీబీ రోడ్డు విస్తరణకు భూ సేకరణ

కోటగుమ్మం (రాజమహేంద్రవరం సిటీ) : సామర్లకోట నుంచి రాజానగరం వరకూ ఏడీబీ రోడ్డు విస్తరణ కోసం భూ సేకరణ చేయనున్నట్టు రాజమహేంద్రవరం రెవెన్యూ డివిజన్ ఇన్‌చార్జి సబ్ కలెక్టర్ వి.విజయ రామరాజు అన్నారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో రాజానగరం మండలంలో భూసేకరణ నిమిత్తం చట్ట ప్రకారం అవార్డు ప్రకటించేందుకు సంబంధిత భూముల యజమానులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాజానగరం మండలంలోని కానవరం గ్రామ శివారు రామస్వామి పేట సర్వే నెంబర్లు 705/1ఎ, 708/2, రాజానగరం గ్రామంలో సర్వే నెంబర్లు 200/1, 201/1ఎ, 122/1బి స్థలాలు అవార్డు ఎంక్వైరీ నిర్వహించినట్టు వివరించారు. 2013 భూ సేకరణ చట్టం అనుసరించి ఏడీబీ రోడ్డు నాలుగు లైన్ల అభివృద్ధికి స్థల సేకరణ చేయడం జరుగుతుందన్నారు.

ట్రిపుల్ తలాక్ తీర్పు చరిత్రాత్మకం

దేవీచౌక్ : ట్రిపుల్ తలాక్ విషయంలో సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు చరిత్రాత్మకమైనదని సిటీ ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ అన్నారు. బుధవారం దానవాయిపేటలోని కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన ముస్లిం మహిళలతో కేక్ కట్ చేయించారు. పురుషుల ఆధిపత్యంకోసమే ట్రిపుల్ తలాక్ ఆచరణలోకి వచ్చిందని, సుప్రీం తీర్పుతో ప్రజాస్వామ్యం మరింత బలోపేతమవుతుందన్నారు. ముస్లిం మహిళలకు ఈ తీర్పు మేలు చేస్తుందన్నారు. సమావేశంలో బీజేపీ నాయకులు క్షత్రియ బాలసుబ్రహ్మణ్యం సింగ్, నాళం పద్మశ్రీ, అయ్యల గోపి తదితరులు పాల్గొన్నారు.

తుది నిర్ణయం తీసుకోలేదు

దేవీచౌక్ : హితకారిణి సమాజం ఆధ్వర్యంలోని కందుకూరి వీరేశలింగం విద్యాసంస్థల్లో పనిచేస్తున్న అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది సమస్యలపై బుధవారం హితకారిణి కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎటువంటి తుదినిర్ణయం తీసుకోలేదని దేవాదాయశాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు తెలిపారు. ఆనం రోటరీహాలులో జరిగిన ఒక సాహితీకార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన ఆయన 'సాక్షి'తో మాట్లాడారు.

సమీక్షాసమావేశం

బుధవారం హితకారిణి సమాజం కార్యాలయంలో జరిగిన సమావేశంలో దేవాదాయ శాఖ అధికారులు, విద్యాసంస్థల అధ్యాపకులు పాల్గొన్నారు. విద్యాసంస్థల్లో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలపై జరిగిన ఈ సమావేశంలో సిటీ ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ, ఆదిరెడ్డి అప్పారావు తదితరులు మంత్రిదృష్టికి బోధన, బోధనేతర సిబ్బంది సమస్యలను తీసుకువచ్చారు.

కాంగ్రెస్ బలోపేతానికి వైఎస్సార్ విశేష కృషి



యూత్ కాంగ్రెస్ నేతలను సత్కరిస్తున్న దృశ్యం

కంబాలచెరువు(రాజమహేంద్రవరం సిటీ) : దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డితో సహా అందరూ ఒకప్పటి యువజన కాంగ్రెస్ నేతలేనని ఆలిండియా యూత్ కాంగ్రెస్ కార్యదర్శులు, మహా రాష్ట్రకు చెందిన అబ్రహం మణిరాజ్, వోట్ల వరప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక ప్రియాంక గార్డెన్‌లో బుధవారం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బోడా వెంకట్ ఆధ్వర్యంలో 'రాజీవ్ యువసమీకరణాలు' కార్యక్రమం జరిగింది. దీనికి హాజరైన వారు మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ బలంగా తయారవడానికి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆనాడు అలుపెరగని పోరాటం చేశారన్నారు. వెంకట్ మాట్లాడుతూ కష్టకాలంలో యువజన కాంగ్రెస్ కోసం పనిచేస్తున్న వారందరికీ మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. కాంగ్రెస్ నాయకులు ఎన్వీ శ్రీనివాస్, బెజవాడ రంగ, రాయుడు సతీష్, అంకం గోపి, ముళ్ల మాధవ్, పార్వతి, సిహెచ్.రాజు, బండారు సుధాకర్ పాల్గొన్నారు.

సాక్షి.. సినిమా



స్వామి : వివేకం
శ్యామల :నేనే రాజు నేనే మంత్రి
ఊర్వశి : వివేకం
సూర్య : గౌతమ్ నందా
సూర్యమినీ : ఆన్‌బెల్‌క్రియేషన్
అశోక : నేనే రాజు నేనే మంత్రి
నాగదేవి : దువ్వాడ జగన్నాథం
కుమారి : ఫిదా
అనుశ్రీ సినిమాస్ : లై
గీతాఅప్సర:జయ జానకి నాయక
శ్రీశివజ్యోతి :జయ జానకి నాయక
రాజా : వివేకం
రంభ : ఆనందబ్రహ్మో
మేనక : ఆన్‌బెల్‌క్రియేషన్

ధవళేశ్వరం

మురళీకృష్ణ :నేనే రాజు నేనే మంత్రి

నామవరం

వీఎస్ మహల్ : ఫిదా

కడియం

విజయ : జయ జానకి నాయక
వెంకటసూర్య: వివేకం

గణేష్ ఉత్సవాలకు నిబంధనలు ఇవే..



తాడితోట : వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించే కమిటీ సభ్యులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిబంధలను అర్బన్ ఎస్పీ బి.రాజకుమారి తెలిపారు. సంబంధిత అధికారుల అనుమతి లేకుండా పందిళ్లు ఏర్పాటు చేయరాదన్నారు. ఒకే రోజు వినాయక చవితి, బక్రీద్ పండుగలు వచ్చిన సందర్భంగా మతసామరస్యంతో పండుగలు నిర్వహించుకోవాలన్నారు.

- మైక్‌ను ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకూ మాత్రమే ఉపయోగించాలి.
- ఉత్సవ నిర్వహణకు సంబంధించిన ఆర్గనైజర్లు, సభ్యుల పేర్లను, సెల్‌ఫోన్ నంబర్లను పోలీసులకు అందజేయాలి.
- చవితి పందిళ్ల వద్ద 24 గంటలూ ఎవ్వరో ఒకరు ఉండేలా ఉత్సవ నిర్వాహకులు ఏర్పాటు చేసుకోవాలి.
- విగ్రహ పందిళ్ల చుట్టపక్కల వాహనాలను పార్కింగ్ చేయకూడదు.
- పూజా సామగ్రిని ముందుగా తనిఖీ చేసి, అనంతరం ఉపయోగించాలి. దీపారాధన చేసిన అనంతరం దీపం ఉన్నంత వరకూ దానిపై చిమ్మి ఉంచాలి. అగ్నిప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.
- పందిళ్ల పరిసర ప్రాంతాల్లో తిరిగే అనుమానిత, కొత్త వ్యక్తుల గురించి, అక్కడ వదిలి వేసిన వస్తువుల గురించి పోలీసులకు సమాచారం అందించాలి.
- పోలీసు అధికారి తనిఖీ చేసినప్పుడు తప్పనిసరిగా అనుమతి కాపీ చూపించాలి.
- అగ్ని ప్రమాదం నిరోధక పదార్థాలతో పందిళ్లు వేసుకోవాలి. తాటాకులతో వేయరాదు. పందిళ్లు 20 మీటర్ల కన్నా ఎక్కువ పొడవు ఉంచరాదు. ఒకవేళ ఎక్కువ ఉంటే మధ్యలో 6 మీటర్లు ఖాళీగా ఉంచి అక్కడ నుంచి మరో పందిరి వేయాలి.
- విద్యుత్ బల్బులు, ట్యూబ్‌లైట్లను స్తంభాలకు మాత్రమే బిగించాలి.
- మంటలను ఆర్పేందుకు అగ్నిమాపక పరికాలను ఏర్పాటు చేయాలి. 2 వేల లీటర్లు నీటిని పరిసరాలలో ఏర్పాటు చేసుకోవాలి.
- ఆసుపత్రులు, విద్యాసంస్థలు, న్యాయస్థానాలు, మత సంబంధిత ప్రాంతాలకు 100 మీటర్లలోపు లౌడ్ స్పీకర్లు ఉపయోగించరాదు.
- అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు 100, 1090, 1091,లతో పాటు ఎస్పీ 94407 96502కు సమాచారం అందించాలి.

హోంమంత్రి రాజప్ప రాజీనామా చేయాలి

కోటగుమ్మం :

అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలు పరిష్కరిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేకపోయిన రాష్ట్ర హోంశాఖ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప తక్షణం రాజీనామా చేయాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్ల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ముప్పాళ్ల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. అగ్రిగోల్డ్ బాధితుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన చైతన్య యాత్ర బుధవారం సాయంత్రం రాజమహేంద్రవరం చేరుకుంది. మున్సిపల్ స్టేడియం వెనుక ఉన్న సీపీఐ కార్యాలయం వద్ద నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. అగ్రిగోల్డ్ వ్యవహారంలో కీలక నిందితుడైన అవ్వా సీతారామారావును ఇప్పటికీ అరెస్టు చేయలేకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు రావుల వెంకయ్య మాట్లాడుతూ దోషులను అరెస్టు చేసి డిపాజిట్లు వెనక్కి ఇప్పించకుండా ప్రభుత్వం మీనమేషాలు లెక్కించడం అన్యాయమన్నారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బి.విశ్వనాథరెడ్డి, ప్రధాన కార్యదర్శి వి.తిరుపతిరావు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు మీసాల సత్యనారాయణ, సీపీఐ నగర కార్యదర్శి నల్లా రామారావు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న ముప్పాళ్ల నాగేశ్వరరావు

నూతన సర్వీసు రిజిస్టర్లను అందజేయాలి

కంబాలచెరువు : నగరపాలకసంస్థలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు నూతన సర్వీసు రిజిస్టర్లు అందజేయాలని ఐక్యఉపాధ్యాయ నగరశాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ ఆర్డీ సకలారెడ్డి, నగర పాలకసంస్థ కమిషనర్ విజయరామరాజుకు వినతిపత్రం అందించినట్టు యూటీఎఫ్ నగర అధ్యక్షుడు బి.ఆంజనేయులు బుధవారం తెలిపారు. ఇటీవల కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన అగ్నిప్రమాదంలో ఉపాధ్యాయుల సేవా పుస్తకాలు కాలిపోయాయని, వాటిస్థానంలో కొత్తవి ఇవ్వాలన్నారు. ఒకటిన్నర ఏడాదినుంచి మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లు పెండింగ్‌లో ఉందని, ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయులకు 6,12 సంవత్సర పేస్కేళ్లను వెంటనే ఇప్పించాలన్నారు. కార్యక్రమంలో మహ్మద్ అలీబేగం, సీహెచ్.గంగాధరరావు, మల్లిపూడి శివాజీ, మొండ్రేటి శివాజీ, నరేష్ పాల్గొన్నారు.

అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తుల అరెస్ట్

రాజమహేంద్రవరం క్రైం : అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. రాజమహేంద్రవరం అర్బన్ ఎస్పీ బి.రాజకుమారికి వచ్చిన సమాచారం మేరకు స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ బి.రామకృష్ణ ఆధ్వర్యంలో ఏజీఎస్ ఎస్సై శివాజీ, సిబ్బంది దాడులు నిర్వహించారు. రాజమహేంద్రవరం రూరల్ కొండగుంటూరు గ్రామంలో అక్రమంగా మద్యాన్ని మోటారుసైకిల్‌పై అమ్ముతున్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 32 బ్రాందీ సీసాలు, మోటారుసైకిల్‌ను స్వాధీనం చేసుకుని, నిందితులను రాజానగరం పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

హైటెక్ వ్యభిచార ముఠా అరెస్ట్

రాజమహేంద్రవరం క్రైం : హైటెక్ వ్యభిచారం నిర్వహిస్తున్న ముఠా సభ్యులను పోలీసులు అరెస్ట్ చేశారు. స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ బి.రామకృష్ణ, ఏజీఎస్ పార్టీ ఎస్సై రాంబాబు తమ సిబ్బందితో కలిసి రాజమహేంద్రవరం రూరల్ మండలం రాజవోలు గ్రామంలోని గాయత్రీ నగర్‌నున్నం ఉమాదేవి ఇంటిపై దాడి చేశారు. ఇద్దరు విటులు, మహిళలను అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.20,320 స్వాధీనం చేసుకున్నారు. వారిని ధవళేశ్వరం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

మట్టి ప్రతిమలతోనే పర్యావరణ రక్షణ

కోటగుమ్మం : పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక ప్రతిమలనే ఉపయోగించాలని రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు. రాజమహేంద్రవరం నగరం, చుట్టు పక్కల ప్రాంతాల్లో 15 వేల మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న స్వాతి ప్రమోటర్స్ సంస్థ కార్యక్రమంలో ఎమ్మెల్యే గోరంట్ల పాల్గొన్నారు. స్థానిక లలితానగర్‌లో బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. కార్పొరేటర్ విజయభారతి, సీవీ సత్యనారాయణ పాల్గొన్నారు.

బ్రాహ్మణులకు టీడీపీతో ఒరిగిందేమీ లేదు

రాజమహేంద్రవరం కల్చరల్ : బ్రాహ్మణజాతికి తెలుగుదేశం పార్టీ ఒరగపెట్టింది ఏమీలేదని సీనియర్ సిటిజన్, బ్రాహ్మణ సంఘం ప్రతినిధి శ్రీపాద వెంకటసుబ్బారావు అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత బ్రాహ్మణులకు గుర్తింపు తెచ్చింది తెలుగుదేశం పార్టీ మాత్రమేని బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ వేమూరి ఆనంద్‌సూర్య చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. ఆనంద్ సూర్య ఒక సంస్థకు చైర్మన్‌గా వ్యవహరించాలని, పార్టీ కార్యకర్తగా కాదని ఆయన అన్నారు. సమర్థుడైన అధికారి ఐవైఆర్ కృష్ణారావును అవమానకరరీతిలో తొలగించడం, ఇస్తానన్న నిధులను విడుదల చేయకపోవడం, అర్చకులను వేధించడం మాత్రమే టీడీపీ హయాంలో బ్రాహ్మణులకు జరుగుతున్న సత్కారాలని ఆయన ఆయన విమర్శించారు.

ప్లాస్టిక్ వస్తువులు విక్రయిస్తే చర్యలు

కంబాలచెరువు : వాణిజ్య, వ్యాపార సంస్థల్లో ప్లాస్టిక్‌తో తయారుచేసిన వస్తువులను (ప్లాస్టిక్ గ్లాసులు, పెళ్లిళ్ల భోజనాల్లో వాడే ప్లాస్టిక్ వస్తువులు) విక్రయిస్తే చర్యలు తప్పవని నగరపాలకసంస్థ కమిషనర్ విజయరామరాజు బుధవారం తెలిపారు. నగరంలో ప్లాస్టిక్ వస్తువులను అమ్మడాన్ని పూర్తిగా నిషేధించామన్నారు. తొలి తప్పుగా అపరాధ రుసుము, తర్వాత కూడా విక్రయాలు జరిపితే వ్యాపార లైసెన్సు రద్దు చేస్తామన్నారు.

సాక్షి
తూర్పుగోదావరి | గురువారం | ఆగస్టు | 24 | 2017
Portal Updates:
www.sakshieducation.com
→ GATE/GPAT/AP PGECET Admissions 2017-18 at APSCHE
→ NABARD: Officer in Grade A & B Online Exam (Main) Call Letter
→ 139 Trade & Technician Apprentices at ISRO Propulsion Complex
విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

ప్లాటినం నిరోధక థర్మామీటర్ విలువ?



ఎం. సైదులు
సబ్జెక్టు నిపుణులు

జనరల్ స్టడీస్
ఫిజికల్ సైన్స్
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. థర్మామీటర్‌ను కనుగొన్న శాస్త్రవేత్త?
1) సెల్సియస్ 2) ఫారన్‌హీట్
3) కెల్విన్ 4) గెలీలియో

2. ఉష్ణోగ్రతకు S.I. ప్రమాణం ఏది?
1) కెల్విన్ 2) సెల్సియస్
3) ఫారన్‌హీట్ 4) జౌల్

3. సెల్సియస్ స్కేల్‌లో 0°C సరిసమాన విలువ కెల్విన్ స్కేల్‌లో?
1) 273k 2) 273.15k
3) 275.15k 4) 270k

4. సెల్సియస్ స్కేల్, ఫారన్‌హీట్ స్కేల్‌లు ఏ ఉష్ణోగ్రత వద్ద సమానంగా ఉంటాయి?
1) 4° 2) –4° 3) 40° 4) –40°

5. ద్రవ థర్మామీటర్‌ల కంటే వాయు థర్మామీటర్‌లు సున్నితత్వాన్ని కలిగి ఉంటాయి. కారణం?
1) వాయువులు స్వల్ప విశిష్టోష్ణం కలిగి ఉంటాయి
2) వాయువులు అధిక విశిష్టోష్ణం కలిగి ఉంటాయి
3) వాయువులు అధిక వ్యాకోచ గుణకం కలిగి ఉంటాయి
4) వాయువులు తేలికగా ఉంటాయి

6. సెల్సియస్ స్కేల్ ఉష్ణోగ్రతలో వ్యత్యాసం 25°C అయితే, ఫారన్‌హీట్ స్కేల్‌లో ఉష్ణోగ్రత వ్యత్యాసం ఎంత?
1) 25°F 2) 45°F
3) 60°F 4) 70°F

7. సెల్సియస్ స్కేల్ ఉష్ణోగ్రత విలువ 25°C అయితే ఫారన్‌హీట్ స్కేల్‌లో సూచించే ఉష్ణోగ్రత ఎంత?
1) 25°F 2) 45°F
3) 67°F 4) 77°F

8. సెల్సియస్ స్కేల్‌లో పరమ శూన్య ఉష్ణోగ్రత విలువ ఎంత?
1) –200°C 2) –273.15°C
3) –373.15°C 4) –32°C

9. ఒక థర్మామీటర్‌లో నీటి ఘనీభవన, బాష్పీభవన స్థానాలు వరుసగా 20°C, 150°C. సెల్సియస్ స్కేల్‌లో 60°C ఇస్తే థర్మామీటర్‌లో సమానమైన విలువ ఎంత?
1) 110° 2) 88°
3) 78° 4) 60°

10. ప్లాటినం నిరోధక థర్మామీటర్ విలువ?
1) –200°C నుంచి 1600°C
2) –200°C నుంచి 1200°C
3) –200°C నుంచి 800°C
4) –0°C నుంచి 1200°C

11. 400°C క్రమంలో ఉష్ణోగ్రతలు కొలవడానికి ఉపయోగించే థర్మామీటర్ ఏది?
1) పాదరస థర్మామీటర్
2) ఆల్కహాల్ థర్మామీటర్
3) రేడియేషన్ థర్మామీటర్
4) థర్మోకపుల్ (ఉష్ణయుగ్మ) థర్మామీటర్

12. పాదరస థర్మామీటర్‌ను ఉపయోగించి కొలవగలిగే ఉష్ణోగ్రత విలువ?
1) 260°C 2) 100°C
3) 360°C 4) 500°C

13. ఒక వస్తువు ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం –50°C అయితే, కెల్విన్ స్కేల్‌లో ఉష్ణోగ్రత లోని వ్యత్యాసం?
1) 50K 2) 60K
3) 70K 4) 323K

14. ఉష్ణ వికిరణ తీవ్రతను కొలవడానికి ఉపయుక్తకరమైన పరికరం?
1) స్థిర ఘనపరిమాణ వాయు థర్మామీటర్
2) ద్రవ థర్మామీటర్
3) థర్మోపైల్ 4) పైవేవీకావు

15. సూర్యుడి ఉష్ణోగ్రతను కొలవడానికి ఉపయోగపడే పరికరం?
1) ప్లాటినం థర్మామీటర్
2) పైరోమీటర్
3) వాయు థర్మామీటర్
4) ఆవిరి పీడన థర్మామీటర్

16. కింది వాటిలో సరైన వాక్యాలు ఏవి?
ఎ) సెల్సియస్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 100
బి) ఫారన్‌హీట్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 180
సి) కెల్విన్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 100
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

17. మానవుని శరీర ఉష్ణోగ్రత?
1) 37°F, 98.4°K, 310°C
2) 37°F, 98.4°C, 98.4°K
3) 37°C, 98.4°K, 310°F
4) 37°C, 98.4°F, 310°K

18. ఉష్ణశక్తికి S.I. ప్రమాణం ఏది?
1) కెలోరీ 2) జౌల్
3) కిలోకెలరీ 4) కెల్విన్

19. ప్రమాణ ద్రవ్యరాశి ఉన్న ఒక పదార్థం ఉష్ణోగ్రతను 1°Cకు పెంచడానికి కావలసిన ఉష్ణశక్తిని ఏమంటారు?
1) విశిష్టోష్ణం
2) మొత్తం శక్తి 3) గుప్తోష్ణం
4) ద్రవీభవన గుప్తోష్ణం

20. సెల్సియస్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలో వ్యత్యాసం 10°C అయితే, ఫారన్‌హీట్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం?
1) 18°F 2) 21°F
3) 10°F 4) 15°F

21. కింది వాటిలో సరైంది ఏది?
1) $\alpha : \beta : \gamma = 1 : 3 : 2$
2) $\alpha : \beta : \gamma = 3 : 2 : 1$
3) $\alpha : \beta : \gamma = 2 : 3 : 1$
4) $\alpha : \beta : \gamma = 1 : 2 : 3$

22. ఒక వృత్తాకార రాగి బిళ్ల మధ్య భాగంలో రంధ్రం చేశారు. ఈ రాగి బిళ్లను వేడి చేస్తే రంధ్రం వ్యాసం ఏమవుతుంది?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు ఉండదు
4) పైవేవీకాదు

23. కింది వాటిలో అత్యధిక విశిష్టోష్ణం ఉన్న పదార్థం ఏది?
1) ఇనుము 2) నీరు
3) రాగి 4) పాదరసం

24. గుప్తోష్ణం ప్రమాణం ఏది?
1) cal–gr 2) cal/°c
3) cal/gr 4) పైవేవీకావు

25. కెలోరి మీటర్‌ను సాధారణంగా దేనితో తయారు చేస్తారు?
1) రాగి 2) ఇత్తడి
3) అల్యూమీనియం 4) జింక్

26. 1 Cal = ?
1) 4186 J 2) 418.6 J
3) 41.86 J 4) 4.186 J

27. 1 Joule = ?
1) 0.28 Cal 2) 0.32Cal
3) 0.24 Cal 4) 4.2 Cal

28. అత్యధిక ఉష్ణోగ్రతలు కొలవడానికి ఉపయోగించే సాధనం?
1) పైరోమీటర్ 2) థర్మామీటర్
3) బోలోమీటర్ 4) కెలోరీమీటర్

29. కింది వాటిలో ఏ ద్రవ పదార్థాన్ని 4°C నుంచి 0°Cకు చల్లార్చినప్పుడు సంకోచానికి బదులుగా వ్యాకోచిస్తుంది?
1) ఆల్కహాల్ 2) నీరు
3) పాదరసం 4) నూనె

30. నీటిని 0°C నుంచి 10°C వరకు వేడి చేస్తే, దాని ఘనపరిమాణం?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మొదట పెరిగి తర్వాత తగ్గుతుంది
4) మొదట తగ్గి తర్వాత పెరుగుతుంది

31. ఒక వాయువు సమోష్ణోగ్రతా ప్రక్రియలో స్థిరంగా ఉన్న భౌతిక అంశం ఏది?
1) పీడనం 2) ఉష్ణోగ్రత
3) సాంద్రత 4) 1, 3

32. మంచు ద్రవీభవన స్థానం..?
1) పీడనానికి అనులోమానుపాతంలో ఉంటుంది
2) పీడనానికి విలోమానుపాతంలో ఉంటుంది
3) ఎలాంటి మార్పు ఉండదు
4) పైవేవీ కాదు

33. ప్రెషర్ కుక్కర్‌లో ఆహార పదార్థాలు తొందరగా ఉడుకుతాయి. కారణం?
1) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం పెరగడం వల్ల నీటి మరిగే స్థానం కూడా పెరుగుతుంది
2) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం పెరగడం వల్ల నీటి మరిగే స్థానం తగ్గుతుంది
3) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం తగ్గడం వల్ల నీరు మరిగే స్థానం పెరుగుతుంది
4) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం తగ్గడం వల్ల నీటి మరిగే స్థానం తగ్గుతుంది

34. ఎత్తైన ప్రదేశాల వద్ద ఆహార పదార్థాలు ఉడికించడం కష్టతరం. కారణం?
1) గాలిలో ఆక్సిజన్ తక్కువగా ఉండటం
2) అధిక ఉష్ణశక్తిని అందించడం వల్ల ఉష్ణోగ్రతలు తగ్గిపోవడం
3) వాతావరణంలో పీడనం తగ్గడం వల్ల మరిగే స్థానం కూడా తగ్గిపోవడం
4) అధిక తేమ కలిగి ఉండటం

35. కింది వాటిలో ఆహార పదార్థాలు ఉడకడానికి అధిక సమయం పట్టే ప్రదేశం?
1) సముద్రమట్టం వద్ద
2) సిమ్లా వద్ద 3) ఎవరెస్ట్ శిఖరం వద్ద
4) ప్రెషర్ కుక్కర్‌లో

36. పరిపూర్ణ కృష్ణ వస్తువు శోషణ సామర్థ్యం విలువ?
1) 1 2) 0
3) అనంతం 4) –1

37. ఒక వస్తువు ఉష్ణోగ్రత 85°C నుంచి 80°C వరకు తగ్గడానికి పట్టే కాలం 5 నిమిషాలు. ఆ వస్తువు 80°C నుంచి 75°Cకు తగ్గడానికి పట్టేకాలం సుమారుగా?
1) 5 నిమిషాల కంటే తక్కువ
2) 5 నిమిషాల కంటే ఎక్కువ
3) 5 నిమిషాలు 4) పైవేవీకావు

38. 30°C వద్ద వాతావరణంలో ఒక వస్తువు 60°C నుంచి 50°C కు చల్లారడానికి 10 నిమిషాలు పట్టింది. 10 నిమిషాల తర్వాత 50°C వద్ద అదే వస్తువు ఉష్ణోగ్రత సుమారుగా?
1) 40°C కంటే తక్కువ
2) 40°C కంటే ఎక్కువ
3) 40°C 4) చెప్పలేం

39. ఉన్ని వస్త్రాలు శరీరానికి వెచ్చదనాన్ని ఇస్తాయి. కారణం?
1) ఉన్ని.. శరీరంలో ఉష్ణోగ్రతను పెంచుతుంది
2) ఉన్ని అథమ ఉష్ణవాహకం, కాబట్టి శరీరం నుంచి ఉష్ణాన్ని ప్రసారం చేయనీయదు
3) పరిసరాల నుంచి వచ్చే వికిరణ శక్తిని ఉన్ని శోషించుకుంటుంది
4) పరిసరాల నుంచి వచ్చే వికిరణ శక్తిని వ్యతిరేకిస్తుంది

40. కింది వాటిలో ఉష్ణశోషణం లేదా ఉష్ణ ఉద్గారం జరగని ప్రక్రియ?
1) సమ ఘనపరిమాణ
2) సమపీడన 3) సమోష్ణోగ్రత
4) స్థిరోష్ణక

41. కణాల కదలిక వల్ల జరిగే ఉష్ణప్రసారాన్ని ఏమంటారు?
1) ఉష్ణ వహనం 2) ఉష్ణ సంవహనం
3) ఉష్ణ వికిరణం 4) తరంగ చలనం

42. భూమి వేడెక్కడం అనేది ఏ ప్రక్రియకు సంబంధించింది?
1) ఉష్ణ వహనం 2) ఉష్ణ సంవహనం
3) ఉష్ణ వికిరణం 4) పైవన్నీ

43. థర్మాస్ ఫ్లాస్క్‌ను కనుగొన్న శాస్త్రవేత్త?
1) ఆర్కిమెడీస్ 2) ఆల్బర్ట్ ఐన్‌స్టీన్
3) న్యూటన్ 4) జేమ్స్ డీవార్

44. థర్మాస్ ఫ్లాస్క్‌ను బాగా కుదిపితే దానిలో ఉన్న ద్రవం ఉష్ణోగ్రత ఏమవుతుంది?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు చెందదు
4) ద్రవ స్వభావంపై ఆధారపడి ఉంటుంది

45. వాహనాల్లోని రేడియేటర్‌లో నీటిని శీతలకారిణిగా ఉపయోగిస్తారు. ఎందుకు?
1) స్వల్ప సాంద్రత కలిగి ఉంటుంది
2) అధిక బాష్పీభవన స్థానం కలిగి ఉంటుంది
3) అధిక విశిష్టోష్ణం కలిగి ఉంటుంది
4) సులభంగా లభ్యమవుతుంది

46. ఒక తెల్లని, నునుపు తలం లక్షణం ఏది?
1) ఉత్తమ శోషణం, అథమ పరావర్తనం
2) అథమ శోషణం, అథమ పరావర్తనం
3) ఉత్తమ శోషణం, ఉత్తమ పరావర్తనం
4) అథమ శోషణం, ఉత్తమ పరావర్తనం

47. నీటిని 10°C నుంచి 0°C వరకు చల్లార్చితే, దాని ఘనపరిమాణంలో కలిగే మార్పు?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మొదట పెరిగి, తర్వాత తగ్గుతుంది
4) మొదట తగ్గి, తర్వాత పెరుగుతుంది

48. ఒక పదార్థం ఘనస్థితి నుంచి నేరుగా వాయు స్థితికి మారే ప్రక్రియను ఏమంటారు?
1) ఘనీభవనం 2) నిక్షేపణం
3) ఉత్పతనం 4) ద్రవీభవనం

49. కింది వాటిలో అత్యుత్తమ ఉష్ణవాహకం ఏది?
1) పాదరసం 2) వెండి
3) బెంజీన్ 4) ఇనుము

50. కింది వాటిలో అత్యుత్తమ ఉష్ణ బంధకం ఏది?
1) వెండి 2) చెక్క
3) మానవుని శరీరం 4) వజ్రం

51. శీతాకాలంలో చేతి పంపు గొట్టాల ద్వారా వచ్చే నీరు వెచ్చగా అనిపిస్తుంది. కారణం?
1) మన శరీరం చల్లగా ఉండటం
2) వాతావరణంలో ఉన్న ఉష్ణశక్తిని నీరు గ్రహించడం వల్ల
3) భూమి లోపల ఉష్ణోగ్రతలు బయటి వాతావరణంలో ఎంటే ఎక్కువగా ఉండటం
4) పైవన్నీ

52. రాత్రివేళలో ఎడారి ప్రదేశాలు భూ ఉపరితలంపై కంటే చల్లగా ఉంటాయి. కారణం?
1) ఇసుక, భూ ఉపరితలం కంటే వేగంగా ఉష్ణ ఉద్గారం చేస్తుంది
2) ఇసుక, భూ ఉపరితలం కంటే వేగంగా ఉష్ణశోషణం చేసుకుంటుంది
3) ఇసుక ఎల్లప్పుడూ చల్లగానే ఉంటుంది
4) 1, 2

53. ఉష్ణోగ్రత పెరిగితే కాంతి వేగం..?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు చెందదు 4) చెప్పలేం

54. కింది వాటిలో ఉత్తమ ఉష్ణవాహకం ఏది?
1) ఆల్కహాల్ 2) పాదరసం
3) ఈథర్ 4) నీరు

సమాధానాలు

1) 4	2) 1	3) 2	4) 4	5) 1
6) 2	7) 4	8) 2	9) 3	10) 2
11) 4	12) 3	13) 1	14) 3	15) 2
16) 4	17) 4	18) 2	19) 1	20) 1
21) 4	22) 1	23) 2	24) 3	25) 1
26) 4	27) 3	28) 1	29) 2	30) 4
31) 2	32) 2	33) 1	34) 3	35) 3
36) 1	37) 2	38) 2	39) 2	40) 4
41) 2	42) 4	43) 4	44) 1	45) 3
46) 4	47) 4	48) 3	49) 2	50) 4
51) 3	52) 1	53) 3	54) 2	

What is the profession of W?



K.M. Jaya Rao
Subject Expert, Hyderabad.

IBPS RRB Special Reasoning

Model Questions

Directions (Q.No.1-6): Read the following information carefully and answer the questions that follow.

There are eight friends P, Q, R, S, T, U, V and W who live in the same locality in a metropolitan city. Each person pursues a different profession - Author, Lawyer, Doctor, Engineer, Choreographer, Auditor, Professor & Teacher - but not necessarily in the same order. Each person is adept at playing different musical instruments - Flute, Guitar, Harmonium, Saxophone, Sitar, Tabla, Trumpet and Violin - butnot necessarily in the same order.

i) P, who plays tabla, is neither a Choreographer nor a professor, whereas Q is a Lawyer and plays violin. Engineer plays flute. R plays neither guitar nor flute. S does not play harmonium.

ii) Author plays saxophone. The lady who plays guitar is a renowned doctor.

iii) One who plays harmonium is a teacher whereas T and U play trumpet and saxophone respectively. Neither S nor V is an Engineer nor they play Sitar.

iv) R is neither a Choreographer nor an Auditor.

1. Who among the following is a Teacher?
1) Data inadequate
2) V 3) W 4) R
5) None of these

2. What is the profession of W?
1) Data inadequate
2) Teacher 3) Engineer
4) Professor 5) None of these

3. One who plays tabla is:
1) Auditor 2) Lawyer
3) Choreographer
4) Teacher 5) None of these

4. Which of the following pairs represents the person associated with harmonium and flute respectively?
1) W and V 2) V and W
3) P and R 4) Data inadequate
5) None of these

5. Which of the following is correctly matched?

Person	Instrument	Profession
1) R	Guitar	Professor
2) S	Sitar	Doctor
3) T	Trumpet	Author
4) U	Saxophone	Choreographer
5) None of these		

6. Who among the following is Professor?
1) T 2) V 3) W
4) R 5) None of these

Directions (Q.No.7-12): Read the following information fully and answer the questions given below.

Ten friends R, S, T, U, V, M, N, O, P and Q are sitting in two opposite rows, facing each other. Each row has five persons.

- S, who is immediate left of U, is opposite to Q.
- T and N are diagonally opposite to each other.
- V, facing south, is opposite to O who is just next right of M.
- N is immediate right of Q.
- M is at one end of the line.
- P is exactly between N and M in a row.

7. Who is sitting immediate right of O?
1) Q 2) N 3) M
4) P 5) Data inadequate

8. If R shifts to the place of V, V shifts to the place of N, and N shifts to the place of R, then who will be the third to the left of the person opposite to O?
1) Q 2) P 3) V
4) U 5) N

9. Which of the following pair is diagonally opposite to each other?
1) VQ 2) SO 3) RN
4) RM 5) SQ

10. Who is third to the right of S?
1) U 2) T 3) V
4) O 5) M

11. In the original arrangement who is sitting just opposite to N?
1) S 2) R 3) T
4) U 5) V

12. In which of the following combinations is the second person sitting second to the left of the first person?
1) SR 2) NP 3) TV
4) OP 5) RV

Direction (Q.No.13-15): Study the following information to answer the given questions.

In a family of six persons, there are two couples.

The Lawyer is the head of the family and has only two sons - Mukesh and Rakesh - both teachers. Mrs. Reena and her mother-in-law both are Lawyers

Mukesh Wife is a Doctor and they have a son, Ajay.

13. Which of the following is definitely a couple?
1) Lawyer - Teacher
2) Doctor - Lawyer
3) Teacher - Teacher
4) Can't be determined
5) None of these

14. What is the profession of Rakesh's wife?
1) Teacher 2) Doctor 3) Lawyer
4) Can't be determined
5) None of these

15. How many male members are there in the family?
1) Two 2) Three 3) Four
4) Can't be determined
5) None of these

Directions (Q.No.16-20): In each of the questions below, a group of letters is followed by four combinations of digit symbol coded letters, (16), (17), (18), (19) and (20). You have to find out which of the combinations correctly represents the group of letters based on the following digit symbol code and combinations that follow, based on the given conditions.

Letters	P	M	R	E	T	A	H	I	N	J	U	B	K	O
Digits/ Symbols	2	9	%	1	#	8	6	@	3	©	7	4	$	5

Conditions:

i) If the first letter is a consonant and the last letter is a vowel, both are to be coded as Δ

ii) If the first letter is a vowel and the last letter is a consonant both are to be coded as δ

iii) If the first letter as well as last letter is a vowel, then their codes are to be interchanged.

iv) If the first letter as well as the last letter, and the second letter as well as the last but one letter are consonants then the codes for the first letter and the last letter are to be interchanged.

16. EPHABL
1) δ82648 2) δ24688
3) δ26488 4) δ28648
5) δ26848

17. JMEUON
1) 39175© 2) ©17953
3) ©97153 4) ©91753
5) None of these

18. BTJAPK
1) 4#©82$ 2) $#©284
3) $#©824 4) $2©8#4
5) None of these

19. ARKHBU
1) 7 % 6 $ 4 8 2) 7 % $ 6 4 8
3) 8 % $ 6 4 7 4) 7 $ % 6 4 8
5) None of these

20. MTRABU
1) Δ#%84Δ 2) Δ#%48Δ
3) 9#%84Δ 4) Δ#%847
5) None of these

Directions (Q.No.21-22): Each of the questions are below consists of a question and two statements numbered I and II given below it. You have to decide whether the data provided in the statements are sufficient to answer the question. Read both the statements and Give answer:

1) If the data in statement I alone is sufficient to answer the question, while the data in statement II alone is not sufficient to answer the question
2) If the data in statement II alone is sufficient to answer the question, while the data in statement I alone is not sufficient to answer the question.
3) If the data either in statement I alone or in statement II alone is sufficient to answer the question.
4) If the data in both the statements I and II together are not sufficient to answer the question
5) If the data in both the statements I and II together are necessary to answer the question.

21. On which day was Yasir born? (His date of birth is February 29)
I. He was born between year 2005 and 2011
II. He will complete 4 years on February 29, 2012

22. Out of 64 students 38 play both chess and cricket. How many students play only chess?
I. Out of 64 students, 22 students play any game. 4 students play only cricket.
II. Out of 64 students, 20 are girls and 10 of them don't play any game.

Directions (Q.No. 23-25): Read the following information/ statement carefully and answer the questions.

23. Which of the following expressions follows if the given expression '$A < C \geq B = D \leq E$' is definitely true?
1) $A \leq D$ 2) $E = C$ 3) $D > C$
4) $E < B$ 5) None

24. In which of the following expressions will the expression '$L > P$' be definitely false?
1) $L > M \geq N = P$
2) $P = N \geq L > M$
3) $P \leq M \leq N < L$
4) $L > M = N \geq P$
5) All are false

25. Which of the following symbols should be placed in the blank spaces respectively (in the same orderfrom left to right) in order to complete the given expression in such a manner that '$V > Z$' definitelyholds true?
V _ W _ X _ Z
1) <, ≤, = 2) >, ≥, <
3) =, <, ≤ 4) >, ≥, >
5) None of these

Key with Explanations

(1-6):

P	Auditor	Tabla
Q	Lawyer	Violin
R	Professor	Sitar
S	Doctor	Guitar
T	Choreographer	Trumpet
U	Author	Saxophone
V	Teacher	Harmonium
W	Engineer	Flute


1) 2 2) 3 3) 1
4) 2 5) 5 6) 4

(7-12):

T V U S R
↑ ↑ ↑ ↑ ↑
M O P Q N

7) 4 8) 5 9) 4
10) 2 11) 2 12) 2

(13-15):



13) 1 14) 3 15) 2 16) 5
17) 4 18) 3 19) 2 20) 1

(21-22):

21) 3; Yasir was born in the leap year. The leap year between 2005 and 2011 is 2008. Hence, Yasir was born in the year 2008. Hence, I follows.
As Yasir completes 4 years on February 29, 2102, it can be clearly understood that he was born in 2008. Hence, II follows. Hence, either I or II follows.


22) 1; Only I follows.


23) 5; None of the expression follows.

24) 2; $P = N \geq L > M$. Hence, $P > L$ is definitely true and $L > P$ is definitely false.

25) 4; $V > W \geq X > Z$. Hence, $V > Z$

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





కింద ఇచ్చిన బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



నాన్నా చెప్పవా?

నీడలో ఉన్న వస్తువుకి నీడ ఎలా పడుతుంది?



ఏదైనా ఒక వస్తువుపైపడే కాంతి ఆ వస్తువుకు ఉండే భౌతిక స్వభావాన్ని అనుసరించి దాని ద్వారా చొచ్చుకొని పోవడం, వివిధ దిశల్లోకి పరావర్తనం చెందడం, లేదా ఆ వస్తువుచే శోషింప బడడం పీల్చివేయబడడం) జరుగుతుంది. ఆయా వస్తువుల స్వభావాన్ని బట్టి ఈ మూండిట్లో ఏదో ఒకటి జరగవచ్చు, లేదా ఈ మూడు ప్రక్రియలు వివిధ నిష్పత్తులలో చోటుచేసుకోవచ్చు. ఒక వస్తువు ద్వారా కాంతి ప్రయాణించలేనప్పుడు ఆ వస్తువు తాలూకు నీడ... ఆ వస్తువుపై కాంతి పడిన దిశకు రెండోవైపున పడుతుంది. అయితే సూర్యుడు లాంటి ఒక పెద్దశక్తివనరు నుంచి కాంతి వస్తున్నప్పుడు ఆ కాంతి తావరణంలోనూ, పరిసరాలలోని వివిధ భౌగోళిక స్వరూపాల వల్ల, కృత్రిమ కట్టడాలవల్ల అన్ని దిశలకూ చెదురుతుంది. ఇలా పరిసరాలలోని శిలలు, చెట్టు చేమలు తదితరాల వల్ల చెదిరిన కాంతి 'నీడలో ఉన్న వస్తువు'పై పడినప్పుడు, ఆ వస్తువు కూడా మొదటి వస్తువులాగా కాంతిని తన గుండాపోనివ్వనిది అయినప్పుడు... అప్పటికే నీడలోఉన్న వస్తువుకి కూడా మరో నీడ ఏర్పడుతుంది. అయితే మొదటి వస్తువునీడలాగా ఈ నీడ సాంద్రంగా ఉండక, ఉండీ లేనట్లుగా కనిపిస్తుంది. ఉదాహరణకు మేఘం తాలూకునీడలో ఉండే ఓ పెద్ద బండరాయి పైన,దూరంగా ఉన్న మరో శిలపైన పడిన సూర్యకాంతి పరావర్తనం చెంది పడడం వల్ల, ఆ బండరాయి నీడలో ఉన్నప్పటికీ దానికి మరోనీడ ఏర్పడుతుంది.

మీకు తెలుసా?

పాలపుంత మొదలు నుంచి చివరకు కాంతివేగంతో ప్రయాణించినా లక్ష యేళ్లు పడుతుంది




అమెరికాలో సెలవుల్లో విశ్రాంతి తీసుకోవడాన్ని నామోషీగా భావిస్తారు



స్మార్ట్‌ఫోన్ ఉన్నవాళ్లు ఫేస్‌బుక్‌ను రోజులో సగటున 14సార్లు చూస్తారని సర్వేల్లో తేలింది




రంగులు వేయండి



దారి కనుక్కోండి

కింద ఉన్న కూరగాయ తన స్నేహితుల గుంపు నుంచి తప్పిపోయింది. పాపం! అది తన స్నేహితుల దగ్గరకు వెళ్లడానికి సహాయం చేస్తారా?



తూర్పుగోదావరి | గురువారం | ఆగస్టు | 24 | 2017
సాక్షి

చవితి మహోత్సవాలకు సర్వం సిద్ధం

అయినవిల్లి విఘ్నేశ్వరాలయం ముస్తాబు



ముస్తాబైన అయినవిల్లి సిద్ధివినాయక ఆలయం

అయినవిల్లి : ప్రసిద్ధ అయినవిల్లి విఘ్నేశ్వరాలయం చవితి మహోత్సవాలకు సర్వం సిద్ధమైంది. వినాయక ఉత్సవాల్లో భాగంగా స్వామిని దర్శించుకోవడానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తారు. ఇందుకు తగ్గట్టుగా ఆలయంలో ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రాంగణంలో చలువ పందిళ్లు, విద్యుత్ దీపాలంకరణ, ఆలయ గోపురాలను రంగులతో ముస్తాబు చేశారు. భక్తులు స్వామి వారిని దర్శించుకునేందుకు వీలుగా బారికేడ్లు ఏర్పాట్లు చేశారు. అయినవిల్లి ఎస్‌ఐ షేక్ భాషా ఆధ్వర్యంలో భద్రత చర్యలు చేపట్టారు.

పండ్లరసాలతో స్వామికి అభిషేకం

చవితి సందర్భంగా బత్తాయి, దానిమ్మ, యాపిల్, ద్రాక్ష, మామిడి పండ్ల రసాలతో స్వామిని అభిషేకించనున్నారు. అనంతరం లక్షగరిక పూజ, వివిధ పుష్పాలతో స్వామిని ప్రత్యేకంగా అలంకరిస్తారు. సాయంత్రం హారతి, తదితర కార్యక్రమాలు ఉంటాయని ఆలయ ప్రధానార్చకుడు అయినవిల్లి సూర్యనారాయణమూర్తి తెలిపారు. తొమ్మిది రోజులు వివిధ రూపాల్లో స్వామి దర్శనమిస్తారని చెప్పారు. రాత్రి ఎనిమిది గంటల వరకు స్వామి దర్శనానికి భక్తులను అనుమతిస్తారు. చవితి రోజున లక్ష మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నారు. ఆలయం వెలుపల మండపంతో మట్టి గణపతిని ప్రతిష్ఠించి తొమ్మిది రోజుల పాటు పూజలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.

అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం

స్వామిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. చవితి సందర్భంగా స్వామికి విశేష పూజలు, అభిషేకాలు నిర్వహిస్తాం. సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశాం.

– మాచిరాజు లక్ష్మీనారాయణ, ఈవో, విఘ్నేశ్వరస్వామి దేవస్థానం, అయినవిల్లి



ఆలయ ప్రాంగణంలో విద్యుత్ దీపాలంకరణ

రామాయణం మనందరి కథే



సుందరకాండ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సమన్వయ సరస్వతి సామవేదం షణ్ముఖ శర్మ, మంత్రి మాణిక్యాలరావు, తదితరులు

- భాగవత విరించి డాక్టర్ టి.వి.నారాయణరావు
- ఘనంగా సుందరకాండ గ్రంథావిష్కరణ

రాజమహేంద్రవరం కల్చరల్: రామాయణం మన అందరి జీవితాలకు సంబంధించిన కథ అని, అందుకే మనకు అంత ఇష్టమని భాగవత విరించి డాక్టర్ టి.వి.నారాయణరావు అన్నారు. ఆనం రోటరీ హాలులో బుధవారం పాత్రికేయుడు దీక్షితుల సుబ్రహ్మణ్యం రాసిన సీతారామ కథాసుధ పుస్తకాన్ని సమన్వయ సరస్వతి సామవేదం షణ్ముఖ శర్మ ఆవిష్కరించారు. గ్రంథ సమీక్షకుడు టి.వి.నారాయణరావు మాట్లాడారు. '24 వేల శ్లోకాల రామాయణమంతా చదవలేకపోతే, కనీసం సుందరకాండ చదవమని పెద్దలు చెప్పారు. 68 సర్గలు ఉన్న సుందరకాండ అంతా చదవలేకపోతే, కనీసం ఒక సర్గ, అదీ చదవలేకపోతే, ఒక శ్లోకం, అదీ కష్టమైతే, ఒక అక్షరం చదవమన్నారు.' అని అన్నారు. క్లిష్టమైన పరిస్థితుల్లో ఎలా మాట్లాడాలి, ఎలా ప్రవర్తించాలి తెలుసుకోవాలంటే సుందరకాండను కచ్చితంగా చదవాలన్నారు. సీతమ్మను చూశాను అని చెప్పకుండా.. చూశాను సీతమ్మను అని హనుమ అన్న మాటలు ఎంతో ఉత్కంఠతతో ఉన్న వానరుల ప్రాణాలను కాపాడాయని ఆయన తెలిపారు. రామాయణం ఉన్నంత కాలం భూమి మీద గిరులు, నదులు ఉంటాయన్నారు. ప్రముఖ న్యాయవాది గొల్లపూడి శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ మాట్లాడిన ఈ కార్యక్రమంలో సభకు పట్టపగలు వెంకటరావు అధ్యక్షత వహించారు. ముందుగా ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు ప్రారంభించారు. దుబాయి తెలుగు సంఘం అధ్యక్షుడు జాఫర్ ఆలీ, ట్రిప్స్ డైరెక్టర్ బాలాత్రిపురసుందరి, విశ్రాంత న్యాయాధికారి వి.విశ్వనాథం, కుడుపూడి పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

ఫిల్మ్‌నగర్ లడ్డూ సిద్ధం

నేడు హైదరాబాద్‌కు తరలింపు



సిద్ధమైన లడ్డూతో మల్లిబాబు, సురుచి సిబ్బంది

తాపేశ్వరం(మండపేట): హైదరాబాద్‌లోని ఫిల్మ్‌నగర్‌లో ప్రతిష్ఠించనున్న గణనాథుడికి తాపేశ్వరంలోని సురుచి ఫుడ్స్ సంస్థ 500 కిలోల లడ్డూను సిద్ధం చేసింది. గణపతి మాలధారణ చేసిన 11 మంది సురుచి సిబ్బంది నియమనిష్ఠలతో బుధవారం మధ్యాహ్నం రెండుకు లడ్డూ తయారీని ప్రారంభించి నాలుగు గంటలకు పూర్తిచేశారు. ఫిల్మ్‌నగర్ గణనాథుడికి ఈ 500 కిలోల లడ్డూను కానుకగా అందజేస్తున్నట్టు సురుచి ఫుడ్స్ అధినేత పోలిశెట్టి మల్లిబాబు గతంలో ప్రకటించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా గణపతి మాలధారణ చేసిన సిబ్బంది లడ్డూ తయారీ పూర్తిచేశారు. లడ్డూ తయారీ కోసం 180 కిలోల పంచదార, 140 కిలోల నెయ్యి, 155 కిలోల శనగపప్పు, 25 కిలోల డ్రైఫ్రూట్స్, 2.5 కిలోల యాలకులు, పావు కిలో పచ్చ కర్పూరం వినియోగించినట్టు మల్లిబాబు తెలిపారు. గురువారం లడ్డూకు తుది మెరుగులు దిద్దిన అనంతరం ప్రత్యేక వాహనంలో హైదరాబాద్‌కు తరలిస్తామన్నారు.

వినాయకుడు జన ప్రియుడు

సమన్వయ సరస్వతి సామవేదం షణ్ముఖ శర్మ



రాజమహేంద్రవరం కల్చరల్ : వినాయకుడు జన ప్రియుడని సమన్వయ సరస్వతి సామవేదం షణ్ముఖశర్మ అన్నారు. సామవేదం నిర్మించిన శ్రీ వల్లభగణపతి ఆలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి. ఈ ఉత్సవాల్లో పాల్గొనడానికి వచ్చిన ఆయన 'సాక్షి'తో మాట్లాడారు. 'వినాయకుడు ఓంకార స్వరూపుడు. ప్రతికూలతలను తొలగించేవాడు. అన్ని ప్రాంతాల వారు ఆయన్ని పూజిస్తారు. గణపతికి సంబంధించిన విస్తారమైన ఉపాసన సంప్రదాయం మనకు ఉంది. జ్ఞానానికి, బలానికి, ఐశ్వర్యానికి ప్రతీక ఆ దేవుడు' అని వివరించారు. ఉత్సవాల్లో భాగంగా కొంతమూరులోని వల్లభగణపతి ఆలయంలో ఈ నెల 25 నుంచి 31వ తేదీ వరకు ప్రతి రోజు సాయంత్రం 6.30 గంటలకు గణపతి సహస్రనామ స్తోత్రభాష్యంపై తన ప్రవచనాలు ఉంటాయని తెలిపారు. 27వ తేదీ ఉదయం 8 గంటలకు సహస్ర కమలాలతో అర్చన, 29 ఉదయం 8 గంటలకు స్వామికి లక్ష దూర్వార్చన, ఒకటో తేదీ సాయంత్రం 6.30 గంటలకు శాంతి కల్యాణ మహోత్సవం జరుగుతాయన్నారు. ప్రతి రోజు విశేష అర్చనలు ఉంటాయని చెప్పారు.

'పురా' చరిత్రకు ఆనవాళ్లు

- నాటి నాణ్యత నేడేదీ?
- వలసపాలనలో కాకినాడలో అద్భుత నిర్మాణాలు
- వందేళ్లు దాటినా వాడుకలో ఉన్న బ్రిటిష్... డచ్ నిర్మాణాలు

జ్ఞాపకం

నిర్మించిన ఏడాది కాలంలోనే బీటలు వారి.. పెచ్చులూడుతున్న ప్రభుత్వ కట్టడాలను మనం చూస్తూనే ఉన్నాం. ఇక పదేళ్లు పూర్తి కాకుండానే కూలిపోతున్న భవనాలు అన్నీ ఇన్నీకావు. అటువంటిది ఒకటో.. రెండో కాదు.. వంద ఏళ్లకు పైబడి చెక్కుచెదరని భవనాలు ఇప్పటికీ మన కళ్ల ముందు కనిపిస్తున్నాయి. నాటి కాలం మనుషుల నిజాయితీ, నిబద్ధత, నిబంధనలకు అనుగుణంగా స్వార్థం లేకుండా చేసిన పనులకు నిలువెత్తు సాక్షాలుగా నిలుస్తున్నాయి కాకినాడ కార్పొరేషన్ పరిధిలోని పలు భవనాల నిర్మాణాలు. అవేవీ చిన్నా చితకా నిర్మాణాలు కావు. జిల్లా పరిపాలనంతా కేంద్రీకృతమై ఉన్న కలెక్టర్ కార్యాలయం ప్రధానమైంది కాగా, జిల్లా పోలీసు సూపరింటెండెంట్, కాకినాడ కార్పొరేషన్, కాకినాడ నగర వాటర్‌వర్క్స్ కార్యాలయంతోపాటు తహసీల్దార్ కార్యాలయాలు, పలు చర్చిలు బ్రిటిష్, డచ్ పాలనా కాలంలో నిర్మించినవి కావడం విశేషం.
– కాకినాడ


కాకినాడ కార్పొరేషన్

రేవు పట్టణాల్లో ప్రగతి ముద్ర

విదేశీయుల పాలనలో సముద్రతీరాన్ని ఆనుకుని ఉన్న పట్టణాలు చాలా కీలకంగా ఉండేవి. సముద్రం ద్వారా వర్తక వాణిజ్యం జరగడంతో తీరప్రాంతాల నగరాలు ఆ కాలంలో శరవేగంగా అభివృద్ధి చెందాయి. చెన్నై (మదరాసు), విశాఖపట్నం, కోల్‌కత్తా (కలకత్తా) తరహాలో విదేశీయుల పాలనలో కాకినాడ నగర అభివృద్ధి జరిగింది. పరిపాలనా సౌలభ్యం, తమ పిల్లల చదువులు, తమ ఇష్టదైవాల ప్రార్థనల కోసం బ్రిటీష్ అధికారులు పలు నిర్మాణాలు చేశారు.

కాకినాడ కలెక్టరేట్ 1903లో నిర్మాణం పూర్తయ్యింది. వందేళ్లు దాటినా దీని నిర్మాణం చెక్కుచెదర లేదు. అప్పుడప్పుడూ చిన్న మరమ్మతులు చేసినా భవనం ఇప్పటికీ అధునాతనంగానే ఉంది. ఈ ప్రాంగణంలో కలెక్టర్ కార్యాలయంతో పాటు పౌర సరఫరాల డీఎం కార్యాలయం, ఆర్అండ్‌బీ అతిథిగృహం, చీఫ్ ప్లానింగ్ అధికారి కార్యాలయం, సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్ ఆఫ్ ఇండియా, జిల్లా నీటియాజమాన్య సంస్థ, బీసీ వెల్ఫేర్, నేషనల్ ఇన్ఫర్మేషన్ సెంటర్, నెడ్ క్యాప్ చైల్డ్ లైన్ ఉన్నాయి. దీని మొత్తం విస్తీర్ణం 25 వేల చదరపు అడుగులు.

నాటి కార్యాలయాలే...

కాకినాడ ఎస్పీ కార్యాలయాన్ని 1920లలో సీఎల్ టింపిణీ ఆధ్వర్యంలో నిర్మాణం జరిగింది. ముందుభాగంలో ఎస్పీ కార్యాలయం, దాని వెనుక ఆయుధ గోడౌన్ కట్టారు. కాకినాడ వాటర్ వర్క్స్ కార్యాలయాన్ని బ్రిటిష్ కాలంలో వాటర్ వర్క్స్ కార్యాలయ కోసం నిర్మించారు. దీనిని విక్టోరియా వాటర్ వర్క్స్ కార్యాలయంగా పిలుస్తారు. కాకినాడ కార్పొరేషన్ కార్యాలయాన్ని 1866లో నిర్మించారు. కాకినాడ తహసీల్దార్ కార్యాలయం సైతం బ్రిటిష్ కాలంలో నిర్మించిందే. దక్షిణ భారత విద్యాలయాల్లో ఒకటిగా గుర్తింపు తెచ్చుకున్న పిఠాపురం రాజాస్ కాలేజీ (పీఆర్‌జీసీ)ని 1884 పిఠాపురం రాజవంశీయులు నిర్మించారు. ఇప్పటికీ ఆ భవనం చెక్కుచెదరకుండా ఉంది. 1882లో మిడిల్ స్కూల్‌గా, 1866 హైస్కూల్‌గా 1926లో కాలేజీగా మారిన అలనాటి భవనాలు ఇప్పటికీ దృఢంగానే ఉన్నాయి.

పురాతన డచ్ భవనం

కాకినాడ జగన్నాథపురం పురాతన చర్చిలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచింది. అప్పట్లో బ్రిటిష్, అంతకుముందు డచ్, ఫ్రెంచ్ వాళ్లు ఇక్కడే నివాసముండేవారు. బ్రిటిష్ కాలంలో 1882లో బ్రిటిషర్స్ పిల్లల చదువు కోసం జాన్ మెక్లారిన్ క్రైస్తవ దైవ విద్యకోసం పాఠశాలలను నిర్మించారు. అతనిపేరు మీద మెక్లారిన్ పాఠశాల చాలా కాలం పాటు నడిచింది. తరువాత కోకనాడ దైవ విద్యాలయం పేరుతో పాఠశాల నడిచింది. కన్వెన్షన్ ఆఫ్ బాప్టిస్టు చారిటీస్ ఆఫ్ నార్తరన్ సర్కార్ (సీబీసీఎన్‌సీ) దీనిని నిర్వహించేది. ఇప్పుడిక్కడ పాస్టర్ ట్రైనింగ్ సెంటరు నడుస్తోంది. 135 ఏళ్లు కావస్తున్నా ఇప్పటికీ ఇది దృఢంగా ఉంది. మరో వందేళ్లు ఈ భవనం ఉంటుందని నిర్మాణ నిపుణులు చెబుతున్నారంటే ఇది ఎంత దృఢంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ ప్రాంగణంలోనే డచ్ భవనం నిర్మాణం జరిగి 200 ఏళ్లు దాటుతుండడం విశేషం. ఇక్కడ డచ్ అధికారుల కార్యాలయాలతోపాటు గోడౌన్ ఉండేది. సమీపంలోనే బ్రిటిష్ కాలం నాటి చర్చి ఉంది. దీనిని డీ ఫ్రీజర్ 1906లో నిర్మించారు. కేవలం ఏడాది కాలంలో దీని నిర్మాణం పూర్తి కావడం విశేషం.

నాటి మనుషులు కష్టజీవులు

అప్పటి మనుషులకు కల్మషం లేదు. కష్టపడితేకాని డబ్బులు తీసుకునేవారు కాదు. ఆత్మాభిమానం ఎక్కువ. నిర్మాణ విషయంలో అధికారు లే కాదు..తాపీమేస్త్రులు, కూలీలు రాజీపడేవారు కాదు. పైగా సున్నం, ఇసుకతో నిర్మాణాలు చేయడం వల్ల వందేళ్లయినా భవనాలు చెక్కుచెదరలేదు. డచ్ భవనం నిర్మించి 200 ఏళ్లు కావస్తోంది. మరో 100 ఏళ్లు ఉన్నా ఆశ్చర్యం లేదు.
– రాజబాబు, ప్రిన్సిపాల్, పాస్టర్ ట్రైనింగ్ సెంటర్, జగన్నాథపురం


ఎస్పీ కార్యాలయం


అలనాటి బ్రిటిష్ కట్టడం నేటి జిల్లాలో కీలక కలెక్టరేట్ కార్యాలయం


పీఆర్ కాలేజ్


111 ఏళ్ల క్రితం నిర్మించిన చర్చి


200 ఏళ్ల కాలం నాటి డచ్‌భవనం


కాకినాడ వాటర్ వర్క్స్ కార్యాలయం


తహసీల్దార్ కార్యాలయం

పచ్చనేతల కక్ష రాజకీయం

- ఓటేయరనుకున్న వారిపై అధికారుల ద్వారా జులుం
- నాగరాజుపేటలో పశువుల పాకలు తొలగించే యత్నం
- ప్రతిఘటించిన బాధిత మహిళలు, నచ్చిన వారికి ఓటేస్తామని స్పష్టీకరణ

సాక్షి ప్రతినిధి, కాకినాడ :

మొన్న జ్యోతుల మార్కెట్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డితో ఉత్సాహంగా కలిసి మాట్లాడారన్న అక్కసుతో ఆ మరుసటి రోజున త్రీటౌన్ పోలీసులను పంపి దుకాణాల ఎదుట ఉన్న ఇనుప రాడ్లను, సామగ్రిని పీకేశారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్నారని, కేసులు పెడతామని వ్యాపారులను బెదిరించారు.

ఓట్లేయరన్న అభద్రతా భావంతో.. తాజాగా కాకినాడ వార్ఫ్ రోడ్డులోని నాగరాజుపేటలో ఏళ్ల తరబడి పశువుల పాకలు వేసుకుని జీవనాధారం పొందుతున్న పాడి రైతులపై అధికార పార్టీ నేతలు జులుం చూపించారు. కార్పొరేషన్ అధికారులను రంగంలోకి దించి యుద్ధ ప్రాతిపదికన కాలువ గట్టుపై ఉన్న పాకలు తొలగించేందుకు తెగబడ్డారు. స్థానికులు గట్టిగా ప్రతిఘటించడమే కాక ఆందోళనకు దిగారు. దీంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది.

కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో టీడీపీ కక్ష సాధింపు రాజకీయాలు మొదలయ్యాయి. ఓటమి భయంతో అసహనానికి లోనవుతున్నారు. రకరకాల కారణాలు చెప్పి ఎన్నికల వేళ వేధింపులకు గురి చేస్తున్నారు. తమకు అనుకూలంగా ఓటేయరన్న ఒకే ఒక కారణంతో అధికార దర్పాన్ని ప్రదర్శిస్తున్నారు. పేదలు, వ్యాపారులు తదితర వర్గాలపై దౌర్జన్యకాండకు దిగుతున్నారు.


కార్పొరేషన్ అధికారుల దుశ్చర్యను వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నాయకురాలు లక్ష్మీపార్వతికి వివరిస్తున్న నాగరాజుపేట మహిళలు

నాగరాజుపేటలో జరిగిందేంటంటే..

స్థానిక 30వ డివిజన్‌లోని వార్ఫ్‌రోడ్డులో గల నాగరాజుపేటలోని ఏటి కాలువగట్టుపై పశువుల పాకలు వేసుకుని కొన్నేళ్లుగా సుమారు 200 కుటుంబాలు జీవనోపాధిని పొందుతున్నాయి. అయితే, వీరంతా వైఎస్సార్‌సీపీకి అనుకూలంగా ఉండడంతో అధికార పార్టీ నేతలకు కంటగింపైంది. స్థానికంగా ఉన్న శ్రీలక్ష్మీ గణపతి ఆలయం స్టేజి నిర్మాణానికి రూ.5 లక్షల విరాళాలిస్తానని, అందుకు ప్రతీకగా ఎన్నికల్లో టీడీపీ ఓట్లేసి గెలిపించాలని ఆ పార్టీ నేతలు కోరారు. అయితే స్థానికులు అంగీకరించలేదు. విరాళానికి, ఓట్లకు సంబంధం లేదని, దానికి తాము వ్యతిరేకమని కరాఖండిగా చెప్పేశారు.

ఎప్పుడో ఏదో జరిగితే ఎన్నికల వేళే గుర్తొచ్చిందా?

దీంతో కన్నెర్రజేసిన టీడీపీ నేతలు పాడిరైతులపై అధికారులను ఎగదోశారు. వారి ఆజ్ఞతో హుటాహుటిన రంగంలోకి దిగిన అధికారులు కాలువపై ఉన్న పశువుల పాకలను తొలగించేందుకు సిద్ధమయ్యారు. ఈ పాకల కారణంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నారని, తక్షణమే తొలగించాలని ఆదేశించారు. దీనికి స్థానిక మహిళలు ససేమిరా అని అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి చర్యలను ప్రతిఘటించడమే కాక వారి తీరుపై దుమ్మెత్తిపోశారు. ఎప్పుడో ప్రమాదం జరిగిందని చెప్పి ఎన్నికల వేళ తొలగించడమేంటని నిలదీశారు. ఎవరెన్ని చేసినా పాకలు తొలగించే ప్రసక్తి లేదని, తమకు నచ్చిన పార్టీకి ఓటేస్తామని, టీడీపీ నేతల కుయుక్తులను సమష్టిగా తిప్పికొడతామని స్పష్టంగా చెప్పారు. దీంతో అధికారులు మారుమాట ఆడకుండా వెనుదిరిగారు. తర్వాత ప్రచారానికి వచ్చిన వైఎస్సార్ సీపీ నేతలకు నాగరాజుపేటవాసులు జరిగిన సంగతిని వివరించారు. వారికి తాము అండగా ఉంటామని నాయకులు భరోసా ఇచ్చారు.

కాగా రెండు రోజుల క్రితం జ్యోతుల మార్కెట్‌లో కూడా ఇదే తరహాలో జరిగింది. ఎన్నికల ప్రచారం నిర్వహించిన వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డితో మాట్లాడారన్న అక్కసుతో పోలీసులను పురమాయించి ఆ మరుసటి రోజున వ్యాపారుల దుకాణాల ముందున్న ఇనుప రాడ్లను పీకేశారు. ట్రాఫిక్‌కు ఆటంకం కలిగిస్తున్నందుకు కేసులు పెడతామని బెదిరింపులకు కూడా దిగారు.

అడుగడుగునా నిఘా

- రెండు బృందాలు ఏర్పాటు
- లెక్కలు తేల్చేది ఒకరు..
- ప్రచార సరళి పరిశీలించేది మరొకరు
- ప్రచారం వెంట వీడియో.. ఫొటోగ్రాఫర్లు


ప్రచారంపై నిఘా

కాకినాడ : ఎన్నికల ప్రచారం జోరందుకున్న కొద్దీ పార్టీ ప్రచార సరళిపై నిఘా తీవ్రత పెరిగిపోతోంది. ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఎన్నికలు కావడంతో ప్రచారం ఆరంభం నుంచి పార్టీలు తాయిలాలివ్వడం.. అంచనాకు మించి ఖర్చులు చేయడం జరుగుతోంది. దీనిపై ఎన్నికల కమిషన్ రెండు బృందాలను ఏర్పాటు చేసింది. ఒకటి ప్రచార సరళి పరిశీలించే ఫ్లయింగ్ స్క్వాడ్ కాగా, రెండోది ఎన్నికల ప్రచారానికి అవుతున్న ఖర్చును పరిశీలించే బృందం.

కాకినాడ కార్పొరేషన్‌లో మొత్తం 50 డివిజన్లు ఉండగా, 48 డివిజన్లకు మాత్రమే ఎన్నికలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ డివిజన్లను ఎనిమిది జోన్లుగా చేయగా, వాటికి నాలుగు చొప్పున నిఘా బృందాలను ఏర్పాటు చేశారు.

ప్రచార సరళి, లెక్కలు తేల్చే ఈ బృందం ఒక్కొక్క దానికి డీఈఈ, ఎంపీడీవో అధికారిని ఇన్‌ఛార్జిలుగా నియమించారు. బృందంలో సభ్యులు ఆయా పార్టీలు డివిజన్లలో చేస్తున్న ప్రచారాన్ని వీడియోలు తీయడం, ఫొటోలు తీయడం చేస్తున్నారు. వీటి ఆధారంగా ప్రచార సరళి, అవుతున్న ఖర్చును అంచనా వేస్తున్నారు. ఎక్కడైనా ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా నగదు, మద్యం, ఇతర బహుమతులు అందజేస్తున్నారా? ఎవరైనా ఘర్షణలకు, కొట్లాటలకు దిగుతున్నారా? అనే దానిపై నిఘా పెట్టారు. పోలింగ్ ముగిసే వరకు ఈ నిఘా ఉండనుంది. పోలింగ్ రోజున మరిన్ని వీడియోలు, ఫొటోగ్రాఫర్లను వినియోగించనున్నారు. బూత్‌ల వద్ద సీసీ కెమెరాలు, వీడియో కెమెరాలతో నిఘా పెట్టనున్నారు. అత్యంత సమస్యాత్మక ప్రాంతాల్లో బూత్‌ల వద్ద నిఘాతోపాటు భద్రతను మంత పెంచనున్నారు. వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని పర్యవేక్షించనున్నారు.

నిఘాకు దొరక్కుండా...

ఇంత నిఘా ఉన్నా అధికార టీడీపీ నేతల ప్రచారం నిబంధనలు తోసిరాజన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. కిరాయికి తీసుకువస్తున్న కూలీలు, కార్మికులకు రాత్రి వేళల్లో బహిరంగంగా నగదు, మద్యం పంపిణీ చేస్తున్నా నిఘాకు దొరక్కపోవడం ఇక్కడ విశేషం.

కేసులు, ప్రలోభాలతో విజయాన్ని ఆపలేరు

- మేయర్‌పీఠం వైఎస్సార్‌సీపీదే
- పార్టీ నేతలు కన్నబాబు, ద్వారంపూడి, సునీల్, శశిధర్


సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్‌ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు. చిత్రంలో కాకినాడ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ చలమలశెట్టి సునీల్, సిటీ కో-ఆర్డినేటర్లు ముత్తా శశిధర్, చంద్రశేఖర్‌రెడ్డి

కాకినాడ : తప్పుడు కేసులు, బెదిరింపులు, ప్రలోభాలతో కార్పొరేషన్ ఎన్నికల్లో తమ పార్టీ విజయాన్ని అధికార తెలుగుదేశం పార్టీ ఆపలేదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు పేర్కొన్నారు. ఎన్ని కుతంత్రాలు పన్నినా కాకినాడ మేయర్ పీఠాన్ని వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంటుందన్నారు. పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు మెప్మా సిబ్బందిని వినియోగిస్తున్నారని ఆరోపించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సానుభూతిపరులను పోలీస్‌స్టేషన్లకు పిలిపించి బెదిరింపులకు పాల్పడుతున్నారని, ఇటువంటి పద్ధతి మానుకోవాలని కన్నబాబు హెచ్చరించారు. కాకినాడ పార్లమెంట్ కో–ఆర్డినేటర్ చలమలశెట్టి సునీల్ మాట్లాడుతూ రుణమాఫీ, నిరుద్యోగ భృతి, ఉద్యోగ అవకాశాలు సహా ఏ ఒక్క హామీని అమలు చేయని తెలుగుదేశం ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర అసంతృప్తిగా ఉన్నారన్నారు. మాజీ ఎమ్మెల్యే, కాకినాడ సిటీ కో–ఆర్డినేటర్ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ మహానేత వైఎస్ అమలు చేసిన పథకాలు, చంద్రబాబు వైఫల్యాలే తమ విజయానికి బాటలు వేస్తాయన్నారు.కాకినాడ సిటీ కో–ఆర్డినేటర్ ముత్తా శశిధర్ మాట్లాడుతూ ఎన్నికలు జరిపే ధైర్యం లేక ముఖం చాటేసిన టీడీపీ న్యాయస్థానం జోక్యంతో కార్పొరేషన్ ఎన్నికలకు సిద్ధమైందన్నారు.

స్వతంత్రులూ వైదొలగండి

కార్పొరేషన్ ఎన్నికల్లో టిక్కెట్ దక్కక స్వతంత్ర అభ్యర్థులుగా రంగంలోకి దిగిన పార్టీ సానుభూతిపరులు పార్టీ అభ్యర్థులకు మద్దతు పలకాలని జిల్లా అధ్యక్షుడు కన్నబాబు, పార్లమెంట్ కో–ఆర్డినేటర్ చలమలశెట్టి సునీల్, సిటీ కో–ఆర్డినేటర్లు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, ముత్తా శశిధర్ కోరారు. టిక్కెట్ ఆశించిన అభ్యర్థులు పార్టీ క్రమశిక్షణకు బద్ధులై తక్షణమే పోటీ నుంచి వైదొలగాలని విజ్ఞప్తి చేశారు. అనేక కోణాల్లో ఆలోచించి, సర్వేలు చేసి, పార్టీ ఎంపిక చేసిన అభ్యర్థులకు సహకరించాలని వీరు విజ్ఞప్తి చేశారు.

టీడీపీ వెంటే జనం

జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కళావెంకటరావు

భానుగుడి(కాకినాడ): వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్‌మోహనరెడ్డివి హత్యారాజకీయాలని, వాటికి నంద్యాల ప్రజలు ప్రజాక్షేత్రంలో బుద్ధి చెబుతారని బుధవారం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కళా వెంకట్రావు విలేకరుల సమావేశంలో అన్నారు. కాకినాడ స్మార్ట్‌సిటీ, వందల కోట్లలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు టీడీపీ వెంట నడుస్తున్నారన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి పాల్గొన్నారు.

అభివృద్ధికి పట్టం కట్టాలి...

కాకినాడ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టాలని టీడీపీ ఎంపీ రామ్మోహన్‌నాయుడు జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే అంబికా కృష్ణ మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసే యోచనలో ప్రభుత్వం ఉందన్నారు. సమావేశంలో ఎంపీ అవంతిశ్రీనివాస్, జిల్లా టీడీపీ అధ్యక్షుడు నామ నరాంబాబు పాల్గొన్నారు.

అభ్యర్థుల వ్యయం అంశంపై స్పష్టత

కాకినాడ సిటీ : కార్పొరేషన్ ఎన్నికల ప్రక్రియలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు నిర్వహించే ప్రచారాలకు జరిపే ఖర్చులపై స్పష్టతనిస్తూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ వివరణాత్మక సూచనలు జారీ చేసిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కార్తికేయ మిశ్రా తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాజకీయ పార్టీలు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాల్లో సాధారణ ప్రచారం కోసం పార్టీ నాయకుల ఫొటోలు, సందేశాలతో ముద్రించిన, రికార్డు చేసిన ప్రచార సామాగ్రి కోసం జరిపే వ్యయాన్ని పార్టీ ఎన్నికల వ్యయం ఖాతాకు జమ చేస్తారన్నారు. ప్రచార సామాగ్రిలో అభ్యర్థి ఫొటో లేనిపక్షంలో తనకు ఓటు వేయాలని ఓటర్లకు చేసిన విజ్ఞప్తి ఎక్కడైనా పొందుపరిస్తే ఆ ప్రచార సామాగ్రి ఖర్చు అభ్యర్థి ఖాతాకు జమ అవుతుందన్నారు. పోస్టర్లు, బ్యానర్లు, జెండాలు, స్టిక్కర్లు తదితర ప్రచార సామాగ్రిలో పార్టీ నాయకుల ఫొటోలు, విజ్ఞప్తులు మాత్రమే ఉంటే వాటికయ్యే ఖర్చు అభ్యర్థి ఖాతాకు జమకాదని తెలిపారు. వాటిలో ఎక్కడైనా అభ్యర్థి ఫొటో, విజ్ఞప్తి ప్రస్తావిస్తే అభ్యర్థి ఖాతాకు జమ చేస్తారన్నారు.